ఆదివారం
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 322 పేజీలు: 8+4 వెల: 6.50



## 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

### అణు విద్యుదుత్పత్తిలో ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామాన్ని అనుమతించే సస్టెయిన బుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. శాంతి బిల్లుకు ఇటీవల రాష్ట్ర పతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌరఅణురంగాన్నినియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా >>2

## రాష్ట్రపతి ముర్ము శీతాకాల విడిది పూర్తి

### ఢిల్లీకి పయనం

2లో

## రేపు 'బ్లూబర్డ్' ఉపగ్రహ ప్రయోగం

### ఇస్రో చరిత్రలోనే భారీ ప్రాజెక్టు: ఛైర్మన్ నారాయణన్

2లో

## రాష్ట్ర అభివృద్ధి కోసం

# ఎన్ని ఎత్తులైనా వేస్తా

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాప్రతినిధులు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసినపుడు భారతదేశానికి సంబంధించిన ప్రతి సమస్య మన సమస్యే అని జనసేన అధ్యక్షుడు.డీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఏ పార్టీకి అయినా సమున్నతమైన భావజాలం, సిద్ధాంతం ఉండాలి. సరైన ఆలోచన విధానం ఉండాలి. జనసేన పార్టీ ఐడియాలజీ, సిద్ధాంతాలు బలమైనవి. పదిమందికి ఉపయో



గపడేవి. నేను బతికే భావజాలమే పార్టీకి అన్వ యించాను. రెండు మూడు కులాలతో కూర్చొని పార్టీని నడపలేం. అన్ని కులాలు కలిస్తేనే సమా జం. నేను ఏనాడు కులం కోసం పార్టీని పెట్ట లేదు. నన్ను కులానికి పరిమితం చేసి మాట్లాడితే బాధగా ఉంటుంది. జనసేన పార్టీ తరఫున నామి నేటెడ్ పదవులు పొందిన వారితో పార్టీ అధ్య క్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ " పద విబాధ్యత కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి జనసేన ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన నేతలు హాజర య్యారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన 3,400 మందికి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే

### రాజ్యాంగ పరిధిలోనే ఏ పనులైనా చేయాలి

### నన్ను ఓ కులానికి పరిమితం చేయొద్దు

### పోలవరానికి అమరజీవి పేరు బాగుంటుంది: డిసిఎం పవన్

వారిని గుర్తించి గౌరవించాం. ఎన్నికల్లో ఓడి పోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిల బడ్డారు. మరో 60 మంది జనసేన నేతలకు పద వులు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపాం. అనేక సామాజికవర్గాలకు కార్పొరేషన్లు ఏర్పా టు చేశాం. రెల్లి సామాజికవర్గానికీ >>2

## రాజధాని అమరావతిలో..

# సాంస్కృతిక కేంద్రం

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు త్వరితగతిన భూమిని గుర్తించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ అంశాలను అథారిటీ ఆమో దించింది. అలాగే రాజధాని నిర్మాణానికి సంబం ధించిన విషయాలపై సీఆర్డీఏ, ఏడీసీ అధికా రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజ ధాని ప్రాంతంలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబం ధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం అమరావతిలో ఇప్పటికే ఓ వేదికను నిర్మించి ఉంటే బాగుండేది. దీని కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించండి. ఏర్పాటు చేయబోయే కల్చరల్ సెంటర్‌కు ఏ పేరు పెడితే బాగుంటుందో ఆలోచించండి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదా యాలకు అద్దం పట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మా ణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించే ప్లాట్లకు లే అవుట్ల వద్ద పూర్తి స్థాయి మౌలిక సదు పాయాలు కల్పించాలి. రాజధాని రైతుల సమస్యలపై జాప్యం లేకుండా పరిష్కరించాలి. రాజధాని పరిధిలో ఉన్న అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. అటవీ సంపద, నదీ పరివాహకం, కొండలు వంటివి అమరావతికి ప్రకృతి శోభను తీసుకొస్తాయి. వివిధ రకాల పూల మొక్కలను రాజధాని ప్రాంతంలో నాటి



పర్యాటకులను ప్రకృతి ప్రేమికులను ఆకర్షించాలి. అదే విధంగా పార్కులను ఏర్పాటు చేయాలి. అమరావతికి వచ్చే వారికి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో హోటళ్లు ఉండేలా చూడాలి. ఈ మేరకు వాటి నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమా వేశంలో మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా సీఆర్డీఏ, ఏడీసీ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు: అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రాంగణంలో 2 ఎకరాల్లో రూ.103.96 కోట్లతో

### రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్మాణం

### నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్

### సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో సిఎం చంద్రబాబు

రీసెర్చ్ సెంటర్, అఖిల భారత సర్వీసు అధి కారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు, శాఖమూరు గ్రామం లో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రి త్వశాఖ ఆధ్వర్యంలో భవనాల >>2

# రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్లు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు ఉపాధి కల్పనలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు (ఏపీకేవీఐబీ) కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్వయం ఉపాధి యూనిట్ల మం జూరులో స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపీకేవీఐబీ అధికారులు సమన్వయంతో పనిచేసి, అర్హులైన నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా చూడా లన్నారు. రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో ఏపీకేవీఐబీ సీఈవో కె.సింహాచలం, ఇతర అధికారులతో మంత్రి సవిత సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడాదిలో ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ఏర్పాటైన యూనిట్ల వివరాలను మంత్రి సవితకు ఏపీకేవీఐబీ సీఈవో సింహాచలం వివరించారు. 202526లో కేంద్ర ప్రభుత్వం 1,060 యూనిట్ల ఏర్పాటుకు టార్గెట్ పెట్టగా, లక్ష్యానికి మించి 3,595 యూ నిట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ యూనిట్ల ఏర్పాటుకు 39.20 కోట్లను మార్జిన్ మనీగా అందించామన్నారు. 3,595 యూనిట్లతో 39,545 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రస్తుతం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్, కొవ్వొత్తుల తయారీ, ఆకులతో కప్పులు, ప్లేట్ల తయారీపై శిక్షణ అందజేస్తున్నామన్నారు. లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఏపీకేవీఐబీ సిబ్బందిని మంత్రి సవిత అభినం

### లక్ష్యానికి మించి పిఎంఇజిపి యూనిట్లు

### ఉపాధి కల్పనలో కెవిఐబి సేవలు భేష్

### స్వయం ఉపాధి రుణాలపై అవగాహన సదస్సులు: మంత్రి సవిత

దించారు. స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎం ఈజీపీ) ద్వారా యూనిట్ల ఏర్పాటుపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేలతో ఏపీకేవీఐబీ సిబ్బంది సమన్వయం చేసుకోవాలని, ఆయా యూనిట్ల ఏర్పాటుపై మీడియా సమావేశాలు, అవగాహన సదస్సులు



నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన విధివిధా నాలపై ఆయా సమావేశాల్లో, సదస్సుల్లో వివరిం చాలన్నారు. సోషల్ మీడియాలోనూ స్వయం ఉపాధి పథకాల యూనిట్ల ఏర్పాటుపై ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రా మికవేత్తను తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉందన్నారు. ఇంతవరకూ యూనిట్ల లబ్ధిదా రులతో త్వరలో భారీ సమావేశం నిర్వహిద్దా మన్నారు. లబ్ధిదారులు ఏ మేరకు లబ్ధిపొందారో ఆ సమావేశంలో చెప్పడం ద్వారా మరింత మంది యువత పీఎంఈజీపీ యూనిట్ల ఏర్పాటుకు ముం దుకొచ్చే అవకాశముందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వీలైనంత ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి**

రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని ఏపీకేవీఐబీ సీఈవో సింహా చలాన్ని మంత్రి సవిత ఆదేశించారు. అవసర మైతే, తాను కూడా ఢిల్లీ వచ్చి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి, రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర >>2



## క్వాంటం వ్యాలీలో 2 భవనాలకు రూ.103.96కోట్లు

### మంత్రి నారాయణ

**సచివాలయం,డిసెంబరు 22,ప్రభాతవార్త :** రాజధాని అమరావతి ప్రాంతంలో క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.103. 96కోట్లు కేటాయింపుకు ఆమోదం తెలిపిం దని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణా భివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలి పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 56వ సిఆర్డీఏ అథార్టి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఏపి సచి వాలయంలోని ప్రచార విభాగంలో సోమ వారం ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో వెల్లడించారు. ఈ సంద >>2



## నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఆ నోటీసులలో వారిని కోరింది. ఈ కేసుకు సంబంధించి గతంలో మనీలాండరింగ్ ఆరోపణలతో ఇడి ట్రయల్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఆ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవ డానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. దాంతో ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని ఇడి >>2

## సైబర్ ఉచ్చులో మాజీ ఐజీ

### రూ. 8.10 కోట్లు పోగొట్టుకొని ఆత్మహత్య

**అమృత్‌సర్, డిసెంబరు 22:** పంజాబ్ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) అమర్ సింగ్ చాహల్ కన్నుమూశారు. భారీ సైబర్ మోసంలో రూ.8.10 కోట్లు నష్టపోయిన ఆయన, తీవ్రమనస్తాపంతో సోమ వారం తన నివాసంలో తుపాకీతో కాల్చుకు న్నారు. సిబ్బంది పోలీసులు ఆయన్ను హుటా హుటిన ఆసుపత్రికి తరలించగా సుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. ఈ ఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. పాటియాలాలోని తన నివాసంలో సెక్యూరిటీ గార్డుకు చెందిన రివాల్వర్‌తో ఆయన కాల్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. >>2

## ఆదాయం కాదు.. ఆరోగ్యం ముఖ్యం

**విజయవాడ. డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడ కుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడా లని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికా రులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధా నాలు ఉండ కూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్ప త్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా లిక్కర్ ఐడెం టిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విష యాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టుషాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరి రక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురా వాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సచివాలయంలో సోమ వారం ప్రోహి బిషన్, ఎక్సైజ్‌శాఖపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, >>2

### మద్యం విక్రయాల్లోనూ సంస్కరణలు తేవాలి

### బెల్ట్‌షాపుల నియంత్రణకు హర్యానా మోడల్ అధ్యయనం

### ఎక్సైజ్ సమీక్షలో సిఎం చంద్రబాబు

## క్రైస్తవుల భద్రతకు భంగం రానివ్వం

### రేపు సాయంత్రంలోగా పాస్టర్లకు రూ.51కోట్ల గౌరవ వేతనం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి మత పెద్దలకు తిని పించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించిన రోజును మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్. మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది. ప్రపంచానికి



సోమవారం విజయవాడలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న సీఎం చంద్రబాబు

ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అం దించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకం. క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలి. పశువుల పాకలో >>2

# టిడిపి, జనసేనకు భారీగా విరాళాలు

### ఈ పార్టీలకు పెద్దమొత్తంలో నిధులు సమకూర్చిన వివిధ కంపెనీలు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మా, సోలార్, రియల్ ఎస్టేట్ రంగాల నుంచి పెద్ద మొత్తంలో విరాళాలు అందాయి.వీటిలో కొన్ని పార్టీలకు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి విరా ళాలు లభించినట్లు సమాచారం.టీడీపీకి ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్‌నుంచి రూ.40 కోట్ల భారీ విరా ళం అందినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో అధి కారంలో ఉన్న తెలుగుదేశంపార్టీ (టీడీపీ), జన సేనపార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారీగా విరాళాలు అందాయి. ఫార్మా, పునరు త్పాదక ఇంధన (సోలార్), రియల్ ఎస్టేట్ రం గాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు పలువురు వ్యక్తులు ఈ పార్టీలకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చారు. 2024 జూన్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పార్టీలు తమ విరాళాల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఈ విరాళాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**టీడీపీకి రూ.83.03 కోట్లు:** ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి 2024 -25లో మొత్తం రూ.83.03 కోట్ల విరాళాలు అందాయి.గతేడాది వచ్చిన రూ.100.18 కోట్లతో పోలిస్తే ఇది రూ.17.15 కోట్లు తక్కువ. ఈ నిధు లలో రూ.38కోట్లను పేదల ఆరోగ్య పథకం వంటి కార్యక్రమాలకు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 'మాకు అందిన ప్రతీ రూపాయికి జవాబుదారీగా ఉంటాం' అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. టీడీపీకి విరాళాలు ఇచ్చిన వారిలో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.40 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా రూ.7 కోట్లు, బెంగళూరుకు చెం దిన వర్సిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ రూ.5 కోట్లు,ఏబీ జనరల్ ట్రస్ట్ రూ.5 కోట్లు, ట్రయంఫ్ ట్రస్ట్ రూ.4కోట్లు అందించాయి. ప్రకాశం జిల్లాకు చెందిన ప్రియా ఆక్వా ఫార్మ్స్, బెంగళూరుకు చెందిన యునైటెడ్ టెలీ లింక్స్ చెరో రూ.2 కోట్లు ఇచ్చాయి. సోలార్ విద్యుత్ రంగానికి చెం దిన పలు కంపెనీలు కూడా టీడీపీకి >>2



## దేశభద్రతలో యువత భాగస్వాములు కావాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందు తుందో, అంతే స్థాయిలో సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందని, దీనిని >>2



సోమవారం హకీంపేట ఎయిర్‌ఫోర్స్‌లో రాష్ట్రపతి ముర్ముకు వీడ్కోలు పలుకుతున్న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ సిఎం రేవంత్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి సీతక్క తదితరులు

# రాష్ట్రపతి ముర్ము శీతాకాల విడిది పూర్తి

## ఢిల్లీకి పయనం, వీడ్కోలు పలికిన సిఎం, గవర్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది.సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి వెళ్లారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రిసీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డిజిపి బి.శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబరు 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబరు 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ విందును ఏర్పాటు చేశారు.

# 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

>> ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తిచట్టం, 2010నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి. కొత్త చట్టం ప్రకారం ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచరు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం , థోరియం వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన, పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలు నిర్వహిస్తాయి. ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేందుకు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా ఆయన అన్నారు.

# క్రైస్తవుల భద్రతకు భంగం రానివ్వం

>> పుట్టి గొర్రెల కాపరిగా పెరిగిన ప్రజా రక్షకుడు ఏసు. నమ్మిన సిద్ధాంతం కోసం బలి దానానికి సైతం వెనుకాడని క్రీస్తు గొప్పదనం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలి. ప్రభువు త్యాగాన్ని స్మరించుకోవాలి. శాంతి మార్గాన్ని అనుసరించాలి. ప్రేమ తత్వాన్ని పెంచాలి. ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండి పాపులను సైతం క్షమించాలని బైబిల్ చెబు తోందని ముఖ్యమంత్రి అన్నారు. గత ఐదేళ్లలో అసమర్థ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. నేను ఎంత లోతుకు పోతే అన్ని ఎక్కువ సమస్యలు కనపడుతున్నాయి. ఇలాంటి విధ్వంసం నా జీవితంలో చూడలేదు. మనో సంకల్పంతో లక్ష్యాన్ని సాధిస్తున్నాము. 18 నెలల్లో రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితికి తీసుకొచ్చాము. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశాం. క్రైస్తవుల్లో పేద కుటుంబాలు ఉన్నాయి. వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాం. ప్రత్యేకంగా క్రైస్తవ సమాజం కోసం రూ. 22 కోట్లు ఖర్చు చేసి,44,812 మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాం. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. మే 2024 నుంచి నవంబర్ 2024 వరకు...మొత్తం రూ.30 కోట్లు విడుదల చేశాం. డిసెంబర్ 2024 నుంచి నవంబర్ 2025 వరకు రూ.51 కోట్ల సాయాన్ని ఈ నెల 24వ తేదీ లోగా వారి ఖాతాల్లో వేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలు:** సమాజ సేవలో క్రైస్తవ సంస్థలు ముందున్నాయి. క్రిస్టియన్ పాఠశాలలు, కాలేజ్ లు, ఆసుపత్రులు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు వెలకట్ట లేనివి. లక్షల మంది జీవితాల్లో మార్పు తెస్తున్నాయి. మిషనరీ పాఠశాలల్లో చదివి ఎంతోమంది ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారు. క్రమశిక్షణ, సేవ, నాలెడ్జ్ కు మిషనరీ విద్యా సంస్థలు కేంద్రంగా ఉన్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, ఆంధ్ర లయోలా కాలేజీ వంటి క్రిస్టియన్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నతికి సేవ చేశాయి. ఎన్టీఆర్ కూడా మిషనరీ కాలేజ్ లోనే చదువుకున్నారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి ఫరూక్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎంఎల్ఏలు గద్దె రామ్మోహనరావు,.బొండా ఉమామహేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైబర్ ఉచ్చులో మాజీ ఐజీ

>> సమాచారం అందిన పది నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కొన ఊపిరితో ఉన్న చాహల్‌ను పార్క్ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స ఫలించక ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి 12 నుంచి 16 పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిజిపి గౌరవ్ యాదవ్‌ను ఉద్దేశించి రాసిన ఈ లేఖలో, తాను మోసపోయిన తీరును, ఆర్థిక ఇబ్బందులను ఆయన వివరించారు. గత అక్టోబర్‌లో ఓ మోసపూరిత కంపెనీలో చాహల్ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. మొదట తన సొంత డబ్బు రూ.1 కోటి పెట్టుబడిగా పెట్టగా, ఆ తర్వాత కంపెనీ డిమాండ్ల మేరకు స్నేహితులు, బంధువుల నుంచి అప్పులు చేసి మిగతా మొత్తాన్ని చెల్లించారు. ఈ మోసంపై ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలకు కూడా ఆయన లేఖలు రాసినట్లు సమాచారం. అమర్ సింగ్ చాహల్ కెరీర్‌లో వివాదాలు కూడా ఉన్నాయి. 2015లో జరిగిన బెహబల్ కలాన్, కోట్‌కపురా కాల్పుల ఘటనల్లో ఆయన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్ బాదల్, ఆయన కుమారుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు పలువురు పోలీసు అధికారులపై సిట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నత హోదాలో పనిచేసిన అధికారి సైతం సైబర్ నేరగాళ్ల బారిన పడి ప్రాణాలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

# నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసులు

>> ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో హైకోర్టు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీతోపాటు ఈ కేసులోని ఇతరులకు నోటీ సులు జారీచేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజెఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజెఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ప్రధాన వాటాదారు లుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజెఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందిందని ఇడి తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నది.

# ఎన్ని ఎత్తులైనా వేస్తా

>> కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారికీ అవకాశాలు ఇచ్చాం. బాలినేని అనేక ఇబ్బందులు పడ్డారు, నిజమైన రాజకీయ నాయకుడు ఆయన. పోలీసులు కొడుతున్నా పార్టీ జెండా వదలని మహిళకు పదవి ఇచ్చాం. సామాజిక మాధ్యమాల్లో స్వచ్ఛందంగా పనిచేసే వారికి అండగా ఉన్నాం. ఎన్నికల్లో ఓడిపోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిలబడ్డారు. ఓడిపోయినా నిలబడినందుకే మీ అందరికీ పద వులు వచ్చాయి. మనం ఏం పని చేసినా రాజ్యాం గానికి లోబడే పని చేయాలి. యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టా. కొత్త పంథాను నమ్ముకుని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారు. సిద్ధాంతాలు వదల్లేక వేలమంది యువత చనిపోయారు. ఐడియాలజీ సరైంది కాకుంటే అనేక ఇబ్బందులు వస్తాయి. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలి. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు.అనేక భాషాప్రయుక్త రాష్ట్రాలకు మూలపురుషుడు పొట్టి శ్రీరాములు. మహనీయుడు అంబేద్కర్‌కు కూడా కులం ఆపాదించడం సరికాదని" పవన్ కల్యాణ్ వెల్లడించారు.తెలుగువారికి ఉనికి ఇచ్చిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ప్రాణత్యాగం చేసిన వ్యక్తి చనిపోయాక తీసుకెళ్లేందుకు ఎవరూ లేరు. నాడు ఘంటసాల ముందుకు వచ్చి పొట్టి శ్రీరాములు మృతదేహాన్ని ఖననం చేశారు. తెలుగుజాతి, ఆత్మగౌరవం అని మాట్లాడేందుకు మూల కారకుడు పొట్టి శ్రీరాములు. నాయకులకు కులాలు అంటగడితే కులాల సమూహంలానే ఉంటాం. కులం చూడకుండా ఆకలితో వచ్చిన వారికి డొక్కా సీతమ్మ అన్నం పెట్టారు. ఉచిత మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషం. పొట్టి శ్రీరాములు గౌరవార్థం అమరజీవి జలధార పేరు పెట్టాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని జలధార పెట్టాం. మళ్లీ అధికారంలోకి వస్తాం, అంతు చూస్తామని బెదిరిస్తున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రతిపక్షాలు బెదిరింపులకు దిగితే సహించం. సోషల్ మీడియా ద్వారా బెదిరిస్తే సహించం, చర్యలు తీసుకుంటాం. నా ఆశయ సాధన కోసం ప్రాణాలు పోయినా బాధపడను. ప్రజల భవిష్యత్తు కోసమే తగ్గి పని చేశా. అమ్ముడు పోయానంటూ అనేక నిందలు వేశారు. ప్రజల కోసం నేను తగ్గి పనిచేయకపోతే అభివృద్ధి సాధ్యమేనా. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. పదవి అనేది చిన్నదా? పెద్దదా? అని కాకుండా వచ్చిన పదవిని ప్రజలకు సేవ చేయడానికి, సమస్యలు పరిష్కరించడానికి లభించే గొప్ప అవకాశంగా భావించాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం తక్కువగా ఉంటుంది. కేవలం ఎలక్షన్ కోణంలోనే ప్రాంతీయ పార్టీల ఆలోచన విధానం ఉంటుంది. దానికి విభిన్నంగా జాతీయ దృక్పథంతో ఉన్న ప్రాంతీయ పార్టీ ఉండాలని జనసేన పార్టీని స్థాపించాను. యువతకు ఈ పార్టీ వేదిక కావాలని అనుకున్నాను.ఈరోజు మనకు 21మంది ఎమ్మెల్యేలు, ఇద్దరుఎమ్మెల్సీలు ఇంతమంది కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఉన్నారంటే దానికి పవన్ కళ్యాణ్ ఒక్కడే కారణంకాదు.మనందరి భావజాలం, పోరాటశక్తి, పోరాట పటిమ. పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు పెడితే బాగుంటుంది. నా మనసులోని కోరికపై కూటమి ప్రభుత్వం చర్చించాలి. మా ఇంట్లో ఎప్పుడూ కులాల ప్రస్తావన రాలేదు. కుల ప్రస్తావన అనేది వాస్తవిక దృక్పథం. నేను కులాలను సమగ్రంగా అధ్యయనం చేశా. రౌడీలకు అండగా ఉన్నవారు రాజకీయ నేతలు ఎలా అవుతారు. నాకు ఎవరూ శత్రువు లేరు, విధివిధానాలపైనే నా యుద్ధం. ఎలాంటి సమస్యలు ఎదురైనా అడుగు ముందుకే వేస్తాం. ఎలాంటి కష్టం వచ్చినా ప్రజాస్వామ్య పరిధిలోనే పోరాటం చేస్తాం. రౌడీలను వెనకేసుకొస్తాం, గంజాయికి అండగా ఉంటామంటే ఊరుకోం. నేరగాళ్లను శిక్షి ంచకూడదంటే శాంతిభద్రతల పరిరక్షణ ఎలా అని ప్రశ్నించారు.ఒకే కుటుంబం కోసం అందరం ఆలోచించామన్నారు. మీరు ఎవరిని ఆరాధిస్తారో వారిలాగే తయారవుతారన్నారు. నేను పొట్టి శ్రీరా ములు, బూర్గుల, చంద్రశేఖర్ ఆజాద్‌ను ఆరాధించా. నేను క్రిమినల్స్, దోపిడీ, దగాకోరులను ఆరా ధించలేదు. నేను హక్కుల కోసం పోరాడేవారిని ఆరాధించాను. రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగాలని నేను తగ్గి ఉన్నాను. నాకు స్వార్థం లేదు అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# రూ.103.96కోట్లు

>> ర్భంగా మంత్రి మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ ఎక్విప్‌మెంట్ అమరావతి చేరుకోనున్న దృష్ట్యా యుద్ధప్రాతిపదికన రెండు భవనాలను 43వేల చదరపు అడుగుల్లో నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.భవనాల నిర్మాణానికి టెండర్ పిలిచి ఎల్1 కూడా చేయడం జరిగిందన్నారు.సీఆర్డీఏ అథార్టీ భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.అలాగే అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల ఇంటీరియర్ పనుల కోసం రూ.109కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు.నాబార్డ్ మంజూరు చేసిన రూ.7500కోట్లలో రూ.1502కోట్లు రిలీజ్ చేయడం జరిగిందన్నారు.వాటిలో రూ.100కోట్లు ఏపిసీఆర్డీఏ,అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు.గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం ప్రకారం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ యూనివర్సిటీ ఏర్పాటుకు 23.127ఎకరాలు శాఖమూరు గ్రామ పరిధిలో కేటాయించడం జరిగిందన్నారు.యూనివర్సిటీకి 60సంవత్సరాలు రూ.1/- లీజ్‌తో ఇవ్వడం జరిగిందన్నారు.వర్సిటీ నిర్మాణానికి ఆయుష్ సంస్థ రూ.750కోట్లకు పైగా వ్యయం చేయనుందన్నారు. జరీబు,నాన్ జరీబు భూములపై రైతుల్లో నెలకొన్న అపోహలను తొలగించడానికి రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.జరీబు భూముల భూములపై గతంలో మండలం,కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీలు 18ఎకరాలు తప్ప మిగిలిన భూములు నాన్ జరీబు అని తేల్చారని వివరించారు.అయితే రైతు సోదరులు విజ్ఞప్తి మేకు వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులతో రాష్ట్రస్థాయి కమిటిని వేయడం జరుగుతుందన్నారు.2014డిసెంబర్ 8న తీసిన శాటిలైట్ చిత్రాలను ఆధారంగా జరీబు భూములను నిర్ణయం ఉంటుందని మంత్రి తెలిపారు.

# ఆదాయం కాదు.. ఆరోగ్యం ముఖ్యం

>> కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహి బిషన్‌ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయాలు:** అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సం వత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికా రులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ. 8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరు గుదల చూపి స్తామని అధికారులు చెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు:** మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40-47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ,గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.

# టిడిపి, జనసేనకు భారీగా విరాళాలు

>> నిధులు అందించాయి. ఇక వ్యక్తుల పరంగా శరత్ బాబు బొల్లినేని, కృష్ణ మోహన్ బొల్లినేని తలా రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. **జనసేనకు రూ.25.33 కోట్లు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి ఇదే ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్ల విరాళాలు అందాయి. పార్టీకి ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి ఎలాంటి నిధులు అందకపోవడం గమనార్హం. జనసేనకు వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు అందాయి. హైదరాబాద్ షాద్‌నగర్‌కు చెందిన రవికుమార్ ఆకుల అత్యధికంగా రూ.5 కోట్లు విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్వీఎం కన్‌స్ట్రక్షన్స్ రూ.3 కోట్లు, డీవీకే కన్‌స్ట్రక్షన్స్ రూ.2 కోట్లు, నాట్కో ఫార్మా రూ.1 కోటి, ఉద్దరాజు శ్రీరామ లక్ష్మీ మ్రపతి భోగరాజు రూ.1 కోటి చొప్పున విరాళాలు అందించారు. "రూ.10, రూ.20 ఇచ్చే చిన్న దాతలు, పెన్షనర్లు, పార్టీ కార్యకర్తల మద్దతు మరువలేనిది" అని జనసేన అధికార ప్రతినిధి అజయ్ కుమార్ వేములపాటి కృతజ్ఞతలు తెలిపారు. **బీజేపీకి రూ.6,088 కోట్లు** ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి ఏకంగా రూ. 6,088 కోట్ల విరాళాలు అందాయి. అంతకుముందు ఏడాదితో (రూ. 3,967 కోట్లు) పోలిస్తే ఇది 53 శాతం అధికం. గత ఆరేళ్లలో బీజేపీకి ఇదే అత్యధిక విరాళాల సేకరణ కావడం గమనార్హం. బీజేపీకి అందిన విరాళాలు, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు వచ్చిన నిధుల (రూ. 522.13 కోట్లు)కంటే దాదాపు 12 రెట్లు ఎక్కువ. డజనుకు పైగా ప్రతిపక్ష పార్టీ లకు అందిన మొత్తం విరాళాలతో పోల్చినా, బీజేపీకి వచ్చిన నిధులు 4.5 రెట్లు అధికంగా ఉన్నాయి. బీజేపీకి అందిన మొత్తం విరాళాల్లో 61 శాతం, అంటే రూ. 3,744 కోట్లు ఈ ట్రస్టుల ద్వారానే వచ్చాయి. దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ సంస్థలైన టాటా గ్రూప్, ఎల్ టీ, మేఘా ఇంజినీరింగ్, ఓపీ జిందాల్ గ్రూప్, మహీంద్రా వంటివి ఈ ట్రస్టులకు భారీగా విరాళాలు అందించాయి. అత్యధికంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చిన సంస్థగా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, వేదాంత లిమిటెడ్ వంటి సంస్థలు కూడా బీజేపీకి భారీగా విరాళాలు ఇచ్చాయి.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

# రేపు 'బ్లూబర్డ్' ఉపగ్రహ ప్రయోగం

## ఇస్రో చరిత్రలోనే భారీ ప్రాజెక్టు: ఛైర్మన్ నారాయణన్



**సూళ్లూరుపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఇస్రో బాహుబలి రాకెట్ ఎల్‌విఎం3-ఎం6 ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహం బ్లూబర్డ్‌ను ప్రయోగించేందుకు మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. కౌంట్‌డౌన్ 24 గంటల పాటు కొనసాగి బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు రాకెట్ ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగం మూడు దశల్లో ఉంటుంది. నింగిలోకి ఎగిసిన అనంతరం 520 కిలోమీటర్లు ప్రయాణించి 15 నిమిషాల 7 సెకన్లలో బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో శాస్త్రవేత్తలు రాకెట్ అనుసంధాన ప్రక్రియ, ఇంధనం నింపు ప్రక్రియను పూర్తి చేశారు. ఎంఆర్ఆర్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. దీంతో రాకెట్ ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లవుతుంది.

**ఇస్రో చరిత్రలో భారీ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగం: ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడి**

భారత భూభాగం నుంచి ఇస్రో చరిత్రలో భారీ ఉపగ్రహ వాణిజ్య ప్రయోగాన్ని ఈ నెల 24న శ్రీహరికోట వేదికగా నిర్వహించనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. సోమవారం శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని దర్శించుకున్న అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమై 24 గంటల పాటు కొనసాగి బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం జరుగుతుందన్నారు. ఈ రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన 6,500 టన్నుల బరువు గల బ్లూబర్డ్ బ్లాక్2 ఉపగ్రహాన్ని రోదశిలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ ఉపగ్రహం టెలి కమ్యూనికేషన్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని, 4జి, 5జి సిగ్నల్స్‌ను నేరుగా నెట్‌వర్క్ లేని చోట కూడా మొబైల్‌కు అందజేసే సామర్థ్యం వస్తుందని అన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో డిఆర్‌డిఒ మరియు ఆర్‌ఆర్‌యూ మధ్య రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో ఎంఒయు కుదిరిన దృశ్యం

# సాంస్కృతిక కేంద్రం

>> నిర్మాణం, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు.8400క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు. ఎల్పీఎస్ జోన్8లో లేఅవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు. 202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలాలు, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు కీలకంగా ఉన్నాయి.

# రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్లు

>> ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడడంలో నిర్లక్ష్యం చూపొద్దన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కేకే చౌదరి, బోర్డు సభ్యులు తిరు పతి కుమార్, సాంబశివరావు, శ్రీనివాసరావు, శిరీష్ దేవి, ఏపీకేవీఐబీ అధికారులు పాల్గొన్నారు.

# దేశభద్రతలో యువత భాగస్వాములు కావాలి

>> సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రజల్లో అవగాహన కూడా చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పౌరులకు కొన్ని బాధ్యతలను అప్పగించిందని,వాటిలో సామాజిక వ్యవస్థను పటిష్టంగా ఉంచడం ఒక అంశమన్నారు.నేరపూరిత సామాజిక శక్తులకు దూరంగా ఉండటం కనీసంగా యువత గుర్తించాలన్నారు. సోమవారం విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, కే.వి. రావు గారి సహ కారంతో నూతనంగా ఏర్పాటు చేసిన "కే.వి. రావు సెంటర్ ఫర్ సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్" విభాగాన్ని స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ దేశం డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న తరుణంలో బ్యాంకింగ్, ఆరోగ్యం, పాలన వంటి ప్రతి రంగం టెక్నాలజీపై ఆధారపడి ఉందన్నారు. నేరం జరిగిన తర్వాత నిజాన్ని వెలికితీయడానికి డిజిటల్ ఫోరెన్సిక్, నేరం జరగకుండా అడ్డుకోవడానికి సైబర్ సెక్యూరిటీ కీలకమని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్, న్యాయ వ్యవస్థ, ఐటీ రంగాల్లో సైబర్ నిపుణులకు భారీ డిమాండ్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు,సిద్ధార్థ అకాడమీ మేనేజ్మెంట్ సభ్యులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

23-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ మ.12.11
శ్రవణ పూర్తి, మూల కార్తె
వర్జ్యం : ఉ.9.48-11.30
దు.ఉ.8.48-9.32, 2) రా.10.09-10.54
శుభసమయం : ఉ.6.30-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** వాహనాలు నడిపేటప్పుడుల అప్రమత్తత కలిగి ఉండండి. వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు.కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం:** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలుగుతాయి.

**మిథునం:** మీ వారెవరో మీకు అపకారం చేసే వారెవరో స్పష్టంగా తెలుస్తుంది. వాహన సౌఖ్యం.ముఖ్య వ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**కర్కాటకం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.వాహన సౌఖ్యం.

**సింహం:** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి.సభలలో పాల్గొంటారు.

**కన్య :** ఆర్థిక ఒడిదుడుకులు కొంత చికాకు గురిచేస్తాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**తుల :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది.నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తులాభం.

**ధనుస్సు:** కోర్టు కేసులు ఓ కొలిక్కి వస్తాయి. బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం:** సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధువుల కలయిక. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కుంభం:** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు.వాహనయోగం.

**మీనం:** కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయటానికి విఫలయత్నం చేస్తారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బైకర్ జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## బైకర్, ఆధ్యాత్మిక ప్రచారకర్త జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను అభినందించిన డిసిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా బైక్ పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఆమె చేస్తున్న సాహస యాత్ర గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. సోమవారం జనసేన క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ యువ ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజా మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించి నప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం శ్రీ పవన్ను కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కళ్యాణ్ పంచుకున్నారు.

## ఐపిఎస్ అధికారి అమ్మిరెడ్డికి శాసనమండలి నోటీసులు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపీఎస్ ఆఫీసర్ అమ్మిరెడ్డికి రాష్ట్ర శాసన మండలి సోమవారం నోటీసులు పంపింది.. ఆయన.. గుంటూరు అర్బన్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ను కించపరిచేలా ట్వీట్ చేశారనే కారణంతో ఈ నోటీసులు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది.

శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ మంగళవారం మధ్యాహ్నం సమావేశం కానుంది. అదే సమావేశంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డి హాజరు కావాలని నోటీసులో ప్రివిలేజెస్ కమిటీపేర్కొంది.

# వైకుంఠద్వార దర్శనాలకు ఏర్పాట్లు పూర్తి

- కేటాయించిన సమయానికే భక్తులు క్యూలైన్ల వద్దకు చేరుకోవాలి - సూచించిన మార్గాల్లోనే భక్తులు ప్రవేశించాలి - వైకుంఠద్వార దర్శనాలకు సకల ఏర్పాట్లు - మంత్రుల సబ్‌కమిటీ విజ్ఞప్తి

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వకస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తొలిమూడురోజులు (డిసెంబర్ 30,31,జనవరి 1)ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న భక్తులు కేటాయించిన సమయానికి తిరుమలకు చేరుకుని క్యూలైన్లలో రావాలని రాష్ట్రమంత్రులు విజ్ఞప్తి చేశారు. సామాన్య భక్తులకు దర్శనాలు చేయించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సూచనలతోనే ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేయడం జరిగిం దన్నారు. భక్తులు ప్రశాంతంగా ,సంయమనంతో కేటాయించిన సమయానికి ప్రవేశమార్గాల వద్దకు చేరుకుని భక్తితో వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవాలని మంత్రులు సూచించారు.గత ఏడాది వైకుంఠద్వార దర్శనాల సందర్భంగా చోటుచేసుకున్న అపశృతిని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ప్రశాంతంగా భక్తులకు వైకుంఠ దర్శనాలు చేయించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, దేవాదాయశాఖ మంత్రి ఆనంరామ నారాయణరెడ్డి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి, రాష్ట్రరెవెన్యూశాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ముగ్గురు కలిసి సోమవారం రాత్రి తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు , సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ టిటిడి విభాగాల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులతో కలసి అన్ని కోణాల్లో సమీక్షించారు. ఈ ఏడాది పదిరోజుల వైకుఃఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. భక్తులు కూడా టోకెన్లు ఉన్నవారే ఆలయంలోనికి చేరుకునేలా భద్రత సిబ్బంది చర్యలు తీసుకుంటారన్నారు. పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. భక్తులను కూడా తిరుమలలో మూడుప్రాంతాల నుండి అనుమతించడం జరుగుతుందని, ఆయా రోజుల్లో సమయం ప్రకారం క్యూలైన్ల వద్దకు రావాల్సి ఉంటుందన్నారు. ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం టోకెన్లు ఉన్న భక్తులు ఎక్కడ నుండి క్యూలో ప్రవేశించాలని రూట్‌మ్యాప్ పోలీసుశాఖ సిద్దంచేసిందన్నారు. ఆ ప్రదేశాల్లోనే మొదటిమూడురోజులు స్లాట్ టోకెన్లు ఉన్న



భకుత్లను ఆలయంలోనికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు కల్పించేందుకు టిటిడి సర్వం సిద్దమైందన్నారు. 30,31,జనవరి 1మూడు రోజులు టోకెన్లు ఉన్నవారికి మాత్రమే దర్శనం ఉంటుందని స్పష్టం చేశారు. ఉదయం స్లాట్ టోకెన్లు భక్తులను తిరుమలలోని కృష్ణతేజ కూడలి నుండి, మధ్యాహ్నం స్లాట్ భక్తులను ఏటిజిహెచ్‌నుండి, సాయంత్రం స్లాట్ టోకెన్ భక్తులను శిలాతోరణం కూడలి నుండి దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. ఎటువంటి టోకెన్ లేని భక్తులను జనవరి 1వరకుఅనుమతించడం జరగదన్నారు. భక్తులు కూడా టిటిడి కేటాయించిన స్లాట్ సమయానికి దర్శనానికి రావాలని కోరారు. పోలీస్,టిటిడి సిబ్బంది ఇచ్చే ఆదేశాలను భక్తులు పాటించాలని మంత్రులు తెలిపారు.

# యువత వాజ్‌పేయి గురించి తెలుసుకోవాలి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**భీమవరం, డిసెంబర్ 22 ప్రభాతవార్త** నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఉండి బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర్ణ చతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ్ళు వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస మాట్లాడుతూ అటల్ జీ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవించే మహోన్నత వ్యక్తి అని నైతిక విలువల కోసం ఒక్క ఓటు తక్కువైనా ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప సంస్కృతి ఆయనది అన్నారు. 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు, ఆ తర్వాత పూర్తి కాలం ప్రధానిగా దేశానికి దిశానిర్దేశం చేశారు అన్నారు. పాకిస్థాన్‌తో శాంతి కోసం లాహోర్ బస్సు యాత్ర చేపట్టిన శాంతి కార్మికుడు అటల్ అన్నారు. అదే సమయంలో దేశ రక్షణ కోసం ప్రపంచ దేశాల హెచ్చరికలను లెక్కచేయకుండా పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్ పేయి అన్నారు. తన లాంటి సామాన్య కార్యకర్తకు సైతం కేంద్ర మంత్రిగా అవకాశం దక్కిందంటే అది బీజేపీ కల్పించిన స్ఫూర్తి అని. 25వ తేదీన అమరావతిలో సీఎం, డిప్యూటీ సీఎంల ఆధ్వర్యంలో అటల్ జీ విగ్రహ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరగబోతోంది అని ఆయన పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ 70 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ కూడా లేని అజాతశత్రువు వాజ్ పేయి అని, పార్లమెంటులో ఆయన గర్జన చూసి నెహ్రూ సైతం భిభవిష్యత్తు ప్రధానిభి అని కొనియాడారు అని చెప్పారు. చైనా దురాక్రమణను ఎదిరించడంలో ఆయన చూపిన ధైర్యం చిరస్మరణీయం అన్నారు. కూటమి ప్రభుత్వం నేడు ఆయన ఆశయాలకు అనుగుణం గానే సుపరిపాలన అందిస్తోంది అని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వాజ్ పేయి కనెక్టివిటీ విప్లవాన్ని తెస్తే, నేడు మోడీ దానిని ఎక్స్‌ప్రెస్ హైవేలుగా మారుస్తున్నారు అని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినా, కూటమి ప్రభుత్వం.

# మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతున్న బిజెపి : వామపక్షాలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలి : వామపక్షాలు

నూతన చట్టంతో గ్రామీణ పేదల ఉపాధి పై దెబ్బ, రాష్ట్రాల పై భారాలు..

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం జి నేరేగా) స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి జి రాం జి 2025 (వికసిత్ భారత్‌గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ..ఆర్ఎస్ఎస్ తో అంటకాగుతున్న మోడీ ప్రభుత్వం మరోసారి మహాత్ముని హత్యగావించిందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య విద్వేషం సృష్టించింది చాలదన్నట్లుగా మరోసారి మతాలను ప్రతిబింబించే విధంగా చట్టాలకు పేర్లు పెడుతూ బీజేపీ ప్రజల్లో మరోసారి మత వైషమ్యాలను సృష్టించాలని చూస్తుందన్నారు. మహాత్మున్ని అవమానిస్తున్న బిజెపిని నిలదీయడంలో కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి వైఫల్యం చెందిందన్నారు.




విజయవాడలో ఆందోళన చేస్తున్న వామపక్షాలు

## ఆ పదిరోజులు నిబంధనలు పాటించండి

### - తిరుమలలోట్యాక్సీలను పార్కింగ్ స్థలాల్లో ఉంచవద్దు

- రవాణా,పోలీసు అధికారులు ఆదేశం

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి,ద్వాదశిరోజులతోబాటు జనవరి 8వతేదీ వరకు పదిరోజులుపాటు తిరుమలలో ట్యాక్సీడ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని తిరుపతి జిల్లా రవాణాధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ఆ పదిరోజులు తిరుమలలోని పార్కింగ్ స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు పార్కుచేయరాదని, ఔటర్‌రింగు రోడ్డులోనే వాహనాలను తిప్పుకోవాలని సూచించారు. తిరుపతినుండి తిరుమలకు వీలైనంతవరకు దర్శన టోకెన్లు, టిక్కెట్ ఉన్న భక్తులను మాత్రమే తిరుమలకు తీసుకు రావాలన్నారు.ఘాట్‌రోడ్లలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈనెల 30, 31తేదీల్లో తిరుమలకు ప్రముఖులు వస్తున్నారని, ఈకారణంగా ట్యాక్సీడ్రైవర్లు, ప్రైవేట్‌వాహనాలను తిరుమలలోని పార్కింగ్ ప్రాంతాలనుండి తీసివేయాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు, ప్రముఖులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహనాలను ఔటర్‌రింగురోడ్డులోనే నడపాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## నేడు చంద్రబాబు క్వాంటం టాక్

### - టెక్ విద్యార్థులతో సిఎం చారిత్రాత్మక లెక్చర్..



**విజయవాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం కంప్యూటర్ కేంద్రం ఏర్పాటుతో సాంకేతికంగా భారీ ముందడుగు వేస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ రంగంలో నైపుణ్యాలు పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టింది. క్వాంటం టాక్ పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు టెక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలు క్యూబిట్, వైసర్ సంస్థలతో సంయుక్తంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా సీఎం ముఖ్యమంత్రి విద్యార్థులతో మాట్లాడనున్నారు. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. దేశంలోనే అతిపెద్ద క్వాంటం విద్యా సదస్సులో డిజిటల్ మాధ్యమం ద్వారా రేపు ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్ మ్యాప్‌ను సీఎం వివరించనున్నారు. భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించనున్న లక్ష్యాల గురించి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యూబిట్ వైసర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిలోనే 50 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యాయి. ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 51 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్ గా తీర్చిదిద్దటంతో పాటు భవిష్యత్ అవసరాలకు

## పవన్ కల్యాణ్, ఎన్టీఆర్ పిటిషన్‌లపై ఢిల్లీ హైకోర్టు విచారణ

- సోషల్ మీడియా సంస్థలు, ఇ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసులు జారీ

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. తన వ్యక్తిగత హక్కులు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మీద ఇవాళ విచారణ జరిగింది. తన అనుమతి లేకుండా తన పేరు, చిత్రం, గొంతు, ఇంకా వ్యక్తిత్వానికి సంబంధించిన అంశాలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా నిరోధించాలని పవన్ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది.దీంతో పాటు ఇదే అంశంపై హీరో నందమూరి తారక రామారావు పిటిషన్‌ను కోర్టు విచారించింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్,ఎన్టీఆర్‌ల తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది జె. సాయి దీపక్ వాదనలు వినిపించారు.సోషల్ మీడియా వేదికలు, ఈ కామర్స్ సైట్లు, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో తన ప్రతిష్టను దిగజార్చేలా లేదా తన అనుమతి లేకుండా తన ఇమేజ్‌ను వాడుకుంటున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక కీలక రాజ్యాంగ పదవిలో ఉన్నందున, తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లడం వల్ల తన ప్రజా జీవితంపై ప్రభావం పడుతుందని పవన్ కళ్యాణ్ తన పిటిషన్ లో కోర్టుకు వివరించారు. 2021 ఐటీ నిబంధనల ప్రకారం, అభ్యంతరకర కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టు సంబంధిత సంస్థలను ఆదేశించింది. పవన్ కళ్యాణ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ, సంబంధిత సోషల్ మీడియా సంస్థలు, ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసులు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ప్రమేయం లేకుండా ఆయన ఇమేజ్‌ను వాడుతున్న లింకులను తొలగించాలని కూడా కోర్టు సూచించినట్లు సమాచారం. ఒక ప్రముఖ వ్యక్తికి సంబంధించి వారి పేరు, గొంతు, సంతకం లేదా ముఖచిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఇతరులు వాణిజ్యపరంగా వాడు కోకుండా ఉండే హక్కునే ఖిపర్సనాలిటీ రైట్స్‌ఖి అంటారు. గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి అగ్ర నటులు కూడా ఇటువంటి హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించి సానుకూల ఉత్తర్వులు పొందారు.

# తిరుమల సమాచారం

## ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం

### - ఏకాంతంగా తోమాల, అర్చన ఆర్జితసేవలు

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత ముఖ్యమైన ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వపత్రాలతో సహస్రనామార్చన చేస్తారు. విల్లిపుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష ప్రసాదాలను నివేదిస్తారు.పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నరగంట ముందుగా నిద్రలేచి బ్రహ్మముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. అందువల్ల ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్య ఉంది. డిసెంబర్ 17వతేదీ నుండి స్వామివారికి సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై పాశుర పారాయణాన్ని నివేదిస్తున్నారు. 12మంది ఆళ్వారులలో ఆండాళ్ గోదాదేవి ఒకరు. ఈమెను నాచియార్ అని పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఈ మాసంలో ఆలయంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది. ధనుర్మాసంలో ఆలయంలోపల స్వామివారికి నిర్వహించే తోమాల,అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా జనవరి 14వరకు ఆర్జితసేవలు కూడా రద్దుచేశారు. అదేగాక ఈనెల 29వతేదీ నుండి జనవరి 1వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దుచేయడం జరిగింది. అదేవిధంగా జనవరి 2వ తేదీ నుండి 8వరకు స్వామివారి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. భక్తులను అనుమతించరు.



## విద్యాధీశతీర్థశ్రీపాదరుస్వామికి చిన్నమర్యాద

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఉడిపి బండారుకేరిమఠం పీఠాధిపతి విద్యాధీశతీర్థశ్రీపాదరు స్వామికి టిటిడి చిన్నమర్యాద చేసింది. సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండికాసులహారం

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధ ఆలయం తిరుచానూరు లోని శ్రీనివాస ఆలయానికి దాత వెండి కాసుల హారం విరాళంగా అందించారు. తిరుచానూరుకు చెందిన దాత డి.సాంబ శివరావు 600 గ్రాముల వెండి కాసుల హారాన్ని సోమవారం విరాళంగా అందించారు. ఈ వెండికాసుల హారాన్ని టిటిడి అర్చకుడు బాబుస్వామి,అధికారులు ముని చంగల్‌రాయలు, ప్రసాద్‌కు దాత అందించారు.



## ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం విజయవంతమవ్వాలి

### - శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** భారత అంతరిక్షపరిశోధనాసంస్థ (ఇస్రో)భారీ ప్రయోగం ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ కోరారు. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుండి రేపు (బుధవారం)ప్రయోగించనున్న బాహుబలి రాకెట్ ప్రయోగం ముందు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. సోమవారం ఉదయం బాహుబలి రాకెట్ నమూనాకు శ్రీవారి పాదాలచెంత ఉంచి పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## టిటిడి ఎస్వీబిసిలో అన్యమతస్థుల సేవలకు స్వస్తి

### - మరింత నాణ్యతగా ప్రసారాలు - టిటిడి ఇఒ సింఘాల్

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ఎస్వీబిసి ఛానల్‌లో పనిచేస్తున్న ఇద్దరు అన్యమతస్థుల ఉద్యోగులసేవలను ఈనెలాఖరుతో ముగుస్తున్నట్లు టిటిడి ఇఒఅనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ఎస్వీబిసిలో టెక్నాషియన్‌గా పనిచేస్తున్న అవాద్‌బిన్‌మొహ్సిన్ సనాజీ, ఆఫీస్ సబార్డినేట్ ఎండి ఖైసర్‌పాషాలు రికార్డుల్లో ముస్లిం వర్గాలుగా నమోదైనందున వారి కాంట్రాక్టు గడువు ఈనెల 31వతేదీతో ముగుస్తుందని, వారిని కొనసాగించరాదని ఇఒ సూచించారు. టిటిడిలో అన్యమతస్థులపై చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ఎస్వీబిసి ఇన్‌ఛార్జి సిఇఒ ఫణికుమార్‌నాయుడుతో కలసి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కార్యక్రమాల నాణ్యతపై సమీక్షించారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు స్వామివారి వైభవాన్ని, కైంకర్యాలను హెచ్‌డి ఛానల్‌నాణ్యతతో ప్రసారాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఎస్వీబిసి కార్యక్రమాలు మరింత నాణ్యంగా అందించేందుకు ఎస్వీబిసి హెచ్‌డి ఛానల్ అప్‌లింకింగ్, డౌన్‌లింకింగ్ కోసం అదనపు ఉపగ్రహ బ్యాండ్‌విడ్జ్ కేటాయింపుకు సంబంధించి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖలకు అవసరమైన దరఖాస్తులు చేయాలని సూచించారు. ఎస్వీబిసిలో ఉద్యోగులకు,వారి కుటుంబసభ్యులకు స్విమ్స్‌లో సాధారణ వైద్యచికిత్సలు,అరవింద్ కంటి ఆస్పత్రిలో కంటి వైద్యచికిత్సల కోసం మరోరెండేళ్ళు క్రెడిట్ వైద్యసౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్వీబిసి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు నిబంధనల ప్రకారం మరోరెండేళ్ళపాటు క్రెడిట్ వైద్యసౌకర్యాలు కల్పించేందుకు అవగాహన ఒప్పందాలు తీసుకోవాలని ఇఒ సింఘాల్ సూచించారు.



## జాతీయ స్థాయి పోలీస్ హాకీ పోటీల్లో తిరుపతి జిల్లా పోలీసుల ప్రతిభ

**తిరుపతి,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా పోలీస్ శాఖ జాతీయ స్థాయి పోలీస్ హాకీ పోటీల్లో ప్రతిభ చూపినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు. 74వ అఖిల భారత పోలీస్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు 2025-26, రాజ్‌కోట్ సిటీ గుజరాత్‌లో జరిగాయి. జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి తిరుపతి జిల్లా పోలీస్ సిబ్బంది టీఎస్ అమృత్ కుమార్ (పిసి-873), ఈస్ట్ పోలీస్ స్టేషన్ ,ఎం. వరముని (పిసి-1037), బిఎన్ కండ్రిగ పోలీస్ స్టేషన్ ప్రతిభ కనబరిచారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం వారిని అభినదించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాష్ట్రానికి ,జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చినందుకు ఇరువురు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి క్రీడా ప్రతిభను ఎస్పీ సుబ్బరాయుడు ప్రశంసించారు.

వార్త

మానవజాతిని మార్చాలని ప్రతివాడూ చూస్తాడు. కాని తనను తాను మార్చుకోవాలని మాత్రం ఎవరూ చూడరు.

-లియో టాల్‌స్టాయ్

# 'అణు శాంతి' మంత్రం!

ఎదుటి వాడి వద్ద చేర్నకోల ఉండి మన వద్ద చిన్న చేతి కర్రయినా లేకుంటే అవతలి వానికి మన మీద స్వారీ చేయాలనిపిస్తున్నది నానుడి. అందుకే శత్రువు దగ్గర ఆయుధాలున్నప్పుడు మనకు ఎంతో కొంత బెరుకు తప్పదు. దాయాది దేశాల పోరు సల్పాల్సి వచ్చినప్పుడు అణుయుద్ధానికి వెనుకాడమంటూ పాక్ వంటి దేశాలు బడాయి హెచ్చరికలు చేస్తూంటే మనమూ జాగ్రత్త పడాలేమోననే భయం ఉండడం సహజం. అన్నింటా సమర్థులమై ఉంటే అవతలి వారి గర్జనలను లెక్కపెట్టబోము. ఆయుధాలు వాళ్ళ ఒక్కరి దగ్గరే ఉంటే మనకెప్పుడూ ప్రాణ భయమేనన్న విషయం గుర్తుంచుకోదగినదే! అగ్రదేశాలన్నీ అణుశక్తిని ఇప్పటికే కూడగట్టుకున్నాయి. భారతదేశం తన ఇంధన అవసరాల కోసం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వయం సమృద్ధి సాధించే దిశగా ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. దేశ భవిష్యత్తును మార్చే ఉద్దేశంతో తీసుకువచ్చిన సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్ఫర్మింగ్ ఇండియా (శాంతి) చట్టం, అణుశక్తిని కేవలం విద్యుత్ ఉత్పత్తికే కాకుండా దేశ సమగ్ర అభివృద్ధికి ఒక సాధనంగా మారుస్తుంది. పర్యావరణానికి హాని చేయని నిరంతరాయంగా లభించే ఈశక్తివనరు ద్వారా మనం ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా ఎదగడానికి అవకాశం ఉంది. ఈచట్టం ముఖ్యంగా దేశంలోని పారిశ్రామిక రంగానికి పెద్ద పీటవేస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అణుశక్తి రంగాన్ని ప్రైవేటు భాగస్వామ్యానికి తెరవడమే కాకుండా, విదేశీ సాంకేతికతను మన అవసరాలకు అనుగుణంగా మార్చుకునే వీలు కల్పిస్తుంది. దీని వల్ల రానున్న కాలంలో విద్యుత్ కొరత పూర్తిగా తొలగిపోతుందన్న అంచనాలున్నాయి. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని, సురక్షితమైన పర్యావరణాన్ని అందించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. అణు విజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాల కోసం వాడుకుంటూనే, దేశ రక్షణ, ఇంధన భద్రతను పటిష్టం చేయడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. కేవలం పట్టణాలకే కాకుండా మారుమూల గ్రామాలలోని చిన్నతరహా పరిశ్రమలకు కూడా చౌకగా విద్యుత్ అందించడం ఈ వ్యూహలక్ష్యం. గ్లోబల్ వార్మింగ్ వంటిసవాళ్లను ఎదుర్కోవడానికి కర్బన ఉద్గారాల నియంత్రణకు అణుశక్తిని మించిన ప్రత్యామ్నాయంగా మరొకటి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో భారతదేశం తన అణుశక్తి సామర్థ్యాన్ని ప్రస్తుతమున్న స్థాయి నుండి రాబోయే రెండు దశాబ్దాలలో పది రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అణుఇంధన రంగంలో ప్రయివేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించేందుకు నిర్దేశించిన 'శాంతి' బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఈ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఇతర ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అణు ఇంధన రంగంలోకి ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించే చర్యలను విపక్షాలు కూడా స్వాగతిస్తున్నాయి. కాగా భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని మాత్రమే గట్టిగా చెబుతున్నాయి. 'శాంతి' బిల్లు ప్రస్తుతం ఉభయ సభల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈబిల్లు 2025పై చర్చనడుస్తోంది. పర్యావరణ పరిరక్షణవిషయమై స్పష్టత కావాలని పలువురు సభ్యులుకోరారు. అణువ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో వాటిని ఏ విధంగా పరిష్కరిస్తామన్న విషయంలో స్పష్టత లేదన్నది వారివాదన. వాటికి ఎవరు ఏ స్థాయిలో బాధ్యత వహించడంలో ప్రత్యేకంగా ప్రస్తావనలేదనే అనుమానాలు లేకపోలేదు. నల్లమలలో తవ్వకాలు పరిశోధనల రీత్యా గిరిజన ప్రాంతాల్లో అణుపరీక్షల కారణంగా గిరిజనులు క్యాన్సర్ వంటి రోగాల భారిన పడుతున్నందున భద్రతా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యసభ్యులు వివిధ అంశాలపై స్పష్టత కావాలని కోరుకున్నారు. తగినభద్రత, రక్షణపర మైన అంశాలను చర్చించకుండా అణుఇంధన వ్యవస్థను ఏర్పాటు చేయడమంటే అంతర్గత భద్రతకు ప్రమాదం ఏర్పడే అంశంపై ఉదాసీన వైఖరి అవలంబించడమేనని విపక్షాలు వాదిస్తున్నాయి. తీవ్రమైన భద్రతా అంశాలపై బిల్లులో ప్రస్తావనలేదని అనుమానాలు లేవనెత్తారు. అణు ఇంధన పరికరాలను సరఫరాదారుని జవాబుదారీతనాన్ని ఈ బిల్లు ద్వారా బలహీనపరచడమేనని వాదిస్తున్నారు. వాతావరణ మార్పులను దృష్టిలోపెట్టుకుని అణు ఇంధన కేంద్రాలు సురక్షితంగా ఉంచే చర్యలు తీసుకోవాల్సి ఉంది. విదేశీ రెగ్యులేటరీ వ్యవస్థల ప్రమేయం నిమిత్తం లేకుండా విదేశీ ప్రైవేట్ అణుఇంధన నమూనాను నేరుగా దిగుమతి చేసుకుంటున్నారని 'ఆప్' ఎంపి ఒకరు వ్యాఖ్యానించడం లో వాస్తవాలు ఉన్నాయి. అదే జరిగితే దేశానికి మంచిది కాదనే వాదనలున్నాయి. దీని కారణంగా స్థానికులకుఉద్యోగ భరోసా ఆయా రాష్ట్రాలకు విద్యుత్ కేటాయింపులో స్పష్టత, ప్రాధాన్యత, సామాజిక అభివృద్ధి వంటి అంశాలకు బిల్లులో చోటులేదని కొన్ని విమర్శలు ప్రస్ఫుటంగానే కన పడుతున్నాయి. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా తీవ్రవ్యతిరేకత వ్యక్తమౌతోంది. ఈనెల 23న ఆలిండియా పవర్ ఇంజి నీర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చాలు కూడా సంఘీభావం ప్రకటిస్తున్నాయి. బిల్లుఎలాగూ ఆమోదం పొందినందునే నిరసనలు మాత్రం కేంద్రానికి హెచ్చరికగా నమోదై ఉంటాయి. అణు విపత్తులు లేకున్నా మనకుంటూ అణ్వాయుధ కేంద్రాలను నిర్మించుకోవడం అవసరం.



సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు, అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.

సిసి కాల్టన్



వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

వివేకానందుడు

# రైతు బతుకులు బాగు పడేదెప్పుడు?

**ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలాచూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి.ప్రతీ రాష్ట్రం లో రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనో పాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.**

డి జె మోహన రావు

వ్యవసాయ విధానాలను రూపొందించడంలో, రైతుల సాధికారతలో కీలక పాత్ర పోషించిన చౌదరి చరణ్ సింగ్ గౌరవార్థం భారత ప్రభుత్వం 2001లో తొలిసారిగా కిసాన్ దివస్‌ను నిర్వహించింది. గ్రామీణ భారతదేశం సవాళ్లపై అవగాహనకు ప్రసిద్ధి చెందిన సింగ్ రైతుల జీవితాలను మెరుగుపరచడానికి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధిని నిర్ధారించడానికి అనేక విధానాలను ప్రవేశపెట్టారు. గ్రామీణ సమాజాల సాధికారత, స్వావలంబన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని విశ్వసించారు. రైతుల జీవితాలను మెరుగుపరచడానికి అలుపెరగని కృషికి పేరుగాంచిన భారతదేశంలో భూసంస్కరణలు, గ్రామీణ రుణ ఉపశమనంలో కీలక పాత్ర పోషించారు. అందుకే ఆయనను 'ఛాంపియన్ ఆఫ్ ఇండియాస్ ఫార్మర్స్' అని పిలుస్తారు. రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు. రైతులు జాతికి ఆత్మ. అందరి కడుపులు నింపేవాడు. వ్యవసాయం తప్ప ఇంకో పని తెలియనివాడు. తన కష్టాన్ని మాత్రమే నమ్ముకున్నోడు. నిత్య కృషీవలుడు. పండించడం మాత్రమే తెలిసినోడు. చలైనా, ఎండైనా, వర్షమైనా రైతుకు ఒక్కటే ! కాలంతో పనిలేకుండా తన పొలంలో విత్తడం, దున్నడం, కోయడం చేసుకుంటాడు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయయోగ్యమైన భూమిని కలిగి ఉన్న మన దేశ ఆర్థికవ్యవస్థలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజల ఆహారవసరాలు తీర్చే వ్యవసాయంగ్రామీణ ప్రజానీకానికి వెన్నెముక. దేశ మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60శాతం భూభాగం వినియోగించబడుతున్నది. ఉపాధి, ఉత్పత్తిపరంగా ఆర్థికవ్యవస్థకు ప్రధానమైనది. యాభై ఎనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. గ్రామాలలో నివసిస్తున్న 72.8 మంది జనాభాలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఏభై శాతానికి పైగా ప్రజలకు జీవనోపాధిని అందిస్తుంది. మొత్తం శ్రామిక శక్తిలో యాభై ఎనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. వ్యవసాయం ఆహారపరిశ్రమల ముడిపదార్థాలకు మూలం. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవారంగాల వృద్ధికి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుంది. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి వ్యవసాయంసహాయపడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయరంగానికి రైతన్నే కీలకం. వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక, సంస్థాగత, సాంకేతికతపరంగా ఎన్నో ఆటుపోట్లకు గురవుతున్నది. రైతులు వ్యవసాయంలో ఉత్పాదకత, లాభదాయక జీవన నాణ్యతకు ఆటంకం కలిగించే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. సాగుభూమి చిన్నాభిన్నంగా చిన్న కమతాలుగా మారడం, నాణ్యమైన విత్తనాల కొరత, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. సరైన పంట ఉత్పత్తి కాక రైతులు ఉసూరుమంటున్నారు. ఎక్కువ శాతం వ్యవసాయం వర్షాధారమే! 14.1కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే 7.3 కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉందని నీతి ఆయోగ్ తెలిపింది. అరవై ఐదు శాతం వ్యవసాయం ఋతుపవన వర్షపాతమే ఆధారం. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చి సరైన సమయంలో వర్షంపడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. ఇకకాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. అతివృష్టి, అనావృష్టి, పంట ఉత్పత్తిపై ప్రభావం చూపి ఫలితంగా



ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతో సహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరితవిప్లవం, అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదేపదే సాగుచేయడం వల్ల నేల పోషకాలను కోల్పోయి నిస్సారంగా మారింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధిక వడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధిక ఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలా మంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరవు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. వీరు పండించే పంటలను విక్రయించడానికి ఇప్పటికీ దళారులపైనే ఆధారపడుతున్నారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు. ఇంకా కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికీ నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చేఆదాయంలో కొంత భాగం మధ్యవర్తుల పాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు. అందరూ స్వంతవ్యవసాయ కమతాలు కలిగిఉండరు. ఇంకొక పెద్ద రైతుదగ్గర వ్యవసాయ క్షేత్రాన్ని కౌలుకుతీసుకుంటారు. పంట సరిగా పండకపోతే వీరు మరింత పేదరికంలోనికి నెట్టబడుతున్నారు. సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయంలో సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. వ్యవసాయ పనితీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈసవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతు అటు ప్రభుత్వాలు వ్యవసాయానికి రెండు చక్రాల్లాంటి వారు. రైతులు నేల క్షీణతను అరికట్టడానికి తగుచర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి. సేంద్రీయ ఎరువులు వాడాలి. ఇక ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలాచూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి. ప్రతీ రాష్ట్రంలో రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లుచేయాలి. రైతులకు ఆర్థికసహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ●

# మానవ హక్కులపై అవగాహన అవసరం

తరిగోపుల నారాయణస్వామి

ప్రతి మనిషి స్వేచ్ఛగా, గౌరవంగా, భయపెట్టబడకుండా, వివక్ష లేకుండా జీవించడానికి ఉన్న అధికారాన్నే మానవ హక్కులు అంటారు, ఈ హక్కులు మనిషి పుట్టుకతోనే వస్తాయి, ఎవరు ఇవ్వాల్సిన అవసరం లేదు, ఎవరు కాజేయకూడదు, మనిషి జీవితం సమానత్వం, న్యాయం, భద్రత, గౌరవం అనే నాలుగు మూలాలపై నిలబడాలి. ఈ నాలుగు విలువలు బలహీనపడితే నాగరికత వెనక్కి తగ్గుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు, దోపిడీలు, అణచివేతలు, దాస్యాలు, కులవివక్షలు జరిగిన తర్వాతే మానవ హక్కుల అవసరం ప్రపంచానికి అర్థమైంది. ఒక వ్యక్తి హక్కులు ఉల్లంఘించబడితే అది ఒక్కరికి జీవననష్టం కాదు, అది సమాజానికి నైతిక నష్టం, దేశానికిప్రతిష్టనష్టం, మానవతకు గాయం, అందుకే మానవ హక్కులను రక్షించడం ప్రభుత్వాల పనికాదు, ప్రతి మనిషి బాధ్యత. మన దేశంలో రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను కల్పించింది, అదివ్యక్తి స్వేచ్ఛ, వ్యక్తిత్వ వికాసం, విద్య, ఉపాధి, ఆస్తి, సంచారం, మతబంధం, భద్రత, చట్టపరమైన రక్షణ ఇవన్నీ ప్రతి పౌరుడి హక్కులు, కానీ హక్కులు ఉన్నంత మాత్రమే సరిపోదు, అవగాహన కూడా ఉండాలి. ఎందుకంటే అవగాహన లేని హక్కులు చేతిలో ఉన్నాలేనట్లే. హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు చేసింది. మానవ హక్కుల సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి, కానీ సమాజం మార్చుకోవాలనే నైతికత లేకపోతే హక్కులు కేవలం కాగితాలపై మాత్రమే మిగిలిపోతాయి. ప్రత్యేకించి చిన్నారులు, మహిళలు, వృద్ధులు, కార్మికులు, దళితులు, గిరిజనులు, నిరుపేదలు, అణగారిన వర్గాలు, అశక్తులు ఇలా ఎంతోమంది హక్కుల అణచివేతకు గురవుతుంటారు. వీరి హక్కులు రక్షించడంలో సమాజం స్పందించకపోతే అభివృద్ధి అసాధ్యం అవుతుంది. పిల్లలపై హింస, బాల్య వివాహాలు, బాలకార్మికులు, విద్య లేకపోవడం ఇవి మానవ హక్కుల ఉల్లంఘనలు, మహిళలపై వేధింపులు, అసమాన వేతనాలు, అవకాశాల లోపం హక్కుల ఉల్లంఘనలు, వృద్ధుల నిర్లక్ష్యం, కార్మికుల దోపిడీ, కులమత రాజకీయాలు, ఆలోచన స్వేచ్ఛ అణచివేత, ఇవన్నీ మానవ హక్కులకు ఎదురయ్యే ప్రమాదాలు. ఎవరిమీదైనా వివక్ష చేయకుండా జీవించడం మానవత, వారి స్వేచ్ఛ, భావాలు, గౌరవం, కలలు, భావోద్వేగాలు కూడా మనలాంటివేననే భావన పెరగాలి. హక్కులను కేవలం మనకోసమే వినియోగించడం కాదు, ఇతరుల హక్కులను గౌరవించడం నేర్చుకున్నప్పుడే నిజమైన మనిషితనం పుడుతుంది. నా హక్కులు ఎంత ముఖ్యమో, మీ హక్కులు కూడా అంతే ముఖ్యమని మనసులో నిలిపినప్పుడే సమానత్వం సాధ్యమవుతుంది. మానవ హక్కులు సాకారం అయ్యే సమాజంలో ద్వేషం ఉండదు, హింస ఉండదు, దోపిడీ ఉండదు, ఇతరుల బాధను చూసి నిర్లక్ష్యం ఉండదు. పేద, ధనిక మధ్య గోడలుండవు, విద్య, వైద్యం, ఉపాధి, భద్రత అందరికీ చేరుతాయి. మనిషి మనిషిని గౌరవించే సంస్కృతి బలపడుతుంది. దేశం అభివృద్ధి చెందుతుంది, శాంతి పెరుగుతుంది, మానవత్వం వెలుగుతుంది. హక్కులను అర్థం చేసుకోవడం ప్రతి ఒక్కరి అవగాహనగా మారాలి, హక్కులను రక్షించడం మన కర్తవ్యంగా మారాలి, ఇతరుల హక్కులను కాపాడడం మన మానవత్వపు పరీక్షగా మారాలి, మానవ హక్కుల గురించి ప్రతి మనసులో అవగాహన కలిగితేనే సమాజం దయతో, న్యాయంతో, ప్రేమతో, శాంతితో, సమానత్వంతో నిండిన ఆధ్యాత్మిక శక్తిగా నిలుస్తుంది. ●

# విశ్వసనీయత కల్పించే బాధ్యత ఎవరిది?

బైరబోయిన వెంకటేశ్వర్లు

ఏ తల్లి అయిన తన కడుపున పుట్టిన పిల్లలందరినీ సమానంగా చూస్తుంది. కానీ భారతదేశం కడుపున పుట్టిన బిడ్డలకు సమాననైపుణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందుతుందా అంటే అది లేదనే చెప్పాలి. ఎందుకంటే ఉన్నవాళ్ల కడుపున పుడితే కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్థాయిలో మధ్యతరగతి, పేదల కడుపున పుడితే సాధారణ ప్రవేట్, ప్రభుత్వ బడులలో విద్య, ఆసుపత్రులలోవైద్యం అందుతున్నాయి. ఆర్థిక అంతరాలను బట్టి అందే విద్య, వైద్యం తీరు మారుతుంది. కానీ ఫిన్లాండ్, డెన్మార్క్, స్వీడన్, కెనడా, నార్వే వంటి అత్యుత్తమ విద్య విధానం కలిగిన దేశాలు అందరికీ సమాన నాణ్యమైన విద్యఅందిస్తున్నాయి. ఈదేశాలలో అందిస్తున్న విద్యలో 98 శాతం బడులు ప్రభుత్వ అధీనంలో నడుస్తే మిగిలిన రెండుశాతం ప్రైవేట్ బడులు ప్రభుత్వ నిధుల ద్వారానే నడుస్తున్నాయి. అక్కడ పిల్లలందరికీ పట్టణ, గ్రామీణ, పేద, ధనిక అనే తేడాలేకుండా ఒకే రకమైన పాఠ్యాంశాలు, మౌలిక వసతులు కల్పిస్తూ పిల్లలందరికీ సమాన నైపుణ్యమైన విద్యను అందిస్తూ సమాన అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రజలకు కావలసిన సంక్షేమంలో కనీస అవసరాలు విద్య, వైద్యం కానీ మన దేశంలో అందే విద్య అంతరాన్ని బట్టి, సామాజిక ఆర్థిక పరిస్థితులను బట్టి మారుతుంది. ఏది నిర్మించాలన్నా దానికి పునాది బలంగా ఉండాలి. వ్యక్తిగత వికాసానికి, మనిషి ఎదుగుదలకుపునాది ప్రాథమిక విద్య. మన దేశంలో కార్పొరేట్, ప్రైవేట్‌తో పోలిస్తే ప్రభుత్వ బడులలో ప్రాథమిక విద్య బలహీనమవుతుంది అనడంలో సందేహం లేదు. ప్రభుత్వం అంటేనే ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు పాలించే నాయకులు, ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపడితే ప్రభుత్వ ఉద్యోగులు వాటిని సక్రమంగా ప్రజలకు అందేలా చూస్తారు. దేశంలో అధికారంలో ఉన్న నాలుగు వేలకుపైగా శాసన సభ్యులు, 750కి పైగా లోక్ సభ రాజ్యసభ సభ్యులు, వేలకు పైగా నామినేటెడ్ పదవుల్లోని సభ్యులు, ఇలా పాలక పక్షం ప్రతి పక్షం కలుపుకొని గల్లీ నుండి ఢిల్లీ వరకు లక్షలకు పైగా రాజకీయ నాయకుల ఆకాంక్ష ప్రజాసేవ ప్రజా సంక్షేమం. అలాగే కేంద్ర ప్రభుత్వంలో 50 లక్షలకు పైగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పది లక్షలకు పైగా, ఇలా దేశ వ్యాప్తంగా కోటి మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం ప్రజలకు సేవలు అందించడంలో విధులు నిర్వహిస్తుంటారు. వీరిలో ఎంతమంది తమ పిల్లలని ప్రభుత్వ బడులలో చదివిస్తున్నారు? ఎంతమంది ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను ఉప్పయోగిస్తున్నారో ఆలోచిస్తే సమాధానాలు ఆశ్చర్యంకలిగిస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధిస్తున్న చాలామంది ఉపాధ్యాయుల పిల్లలు కార్పొరేట్ స్కూల్లో చదువుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 21లక్షల విద్యార్థుల ఆర్థిక స్థితిగతులు పరిశీలిస్తే అర్థం అవుతుంది ఏ వర్గం వారికి ప్రభుత్వ పాఠశాలలు వేదికలవుతున్నాయో. ఏ రంగంలోనైన సాధించిన అంతిమ లక్ష్యాలానే ప్రామాణికంగా తీసుకుంటారు. దేశంలో ఉన్నతస్థాయి ఉద్యోగాలైనఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి ఉద్యోగాలకు ఎంపిక అవుతున్న



వారిలో అలాగే ఇటీవలే తెలంగాణలో ఎంపికైన గ్రూప్ 1,2,3,4 ఉద్యోగులలో, ప్రతి సంవత్సరం ప్రభుత్వరంగ సంస్థల్లో, క్యాంపస్ రిక్రూట్మెంట్లో ఎంపికవుతున్నఇంజినీర్లు, డాక్టర్ సీట్లు సాధిస్తున్న వారిలో ఎంత మంది ప్రాథమిక విద్య ప్రభుత్వ బడులలో చదివి ఎంపికయ్యారో తెలిస్తే విద్యపై ప్రభుత్వ లక్ష్యాలు ఎంతవరకు గమ్యం చేరుతున్నాయో తెలుస్తుంది. బడి చదువులు బ్రతుకుదెరువు నేర్పాలి. బ్రతుకు తెరువు నేర్పని చదువులపై ప్రజల్లో నమ్మకం ఉండదు అనేది నిజం. ఒక గ్రామంలో విద్య, విద్యుత్, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, ఆరోగ్య, ఇలా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. ప్రజలకు అందేసేవలలో ఎవరి విధులు వారివే. ఇలా గ్రామంలో చిన్నపాటి మండల స్థాయిలో గ్రూప్ 1 2 3, జిల్లా స్థాయిలో ఐఎఎస్ ఐపీఎస్ వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగులుంటారు. సమజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న వీరు ప్రభుత్వ విద్య వైద్యాన్ని ప్రోత్సహిస్తే ప్రజల్లో బలమైన నమ్మకం కలుగుతుంది. రాష్ట్ర ఆదాయంలో మూడోవంతు ఆదాయాన్ని జీతాల రూపంలోతీసుకుంటున్న ఉద్యోగులు ప్రభుత్వ విద్య వైద్యంపై ప్రజల్లో విశ్వసనీయత కల్పించే బాధ్యత ఉందన్నది ఆలోచించాలి. ప్రజల్లో విశ్వసనీయత పెంచకుండా ప్రభుత్వాలు విద్య వైద్యంపై ఎన్ని నిధులు ఖర్చుపెట్టినా ప్రయోజనం లేదన్నదినిజం. 2025-26 సంవత్సరానికి గాను మన దేశం ప్రాథమిక విద్యకు 78,572 కోట్లు, ఉన్నత విద్యకు 50,078 కోట్లు బడ్జెట్లో కేటాయించింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం 24 వేలా కోట్లు (రాష్ట్ర బడ్జెట్లో 8 శాతం) విద్యకు కేటాయించింది. మౌలిక వసతుల కల్పన, మధ్యాహ్న భోజనానికి, పుస్తకాలు, యూని ఫార్మ్‌కు నిధులను ఖర్చు చేస్తున్నాయి. మనం విద్యపై ఎన్ని నిధులు ఖర్చు పెట్టారన్నది ముఖ్యం కాదు నిధులతో పాటు మనం ప్రభుత్వ విద్యపై ప్రజల్లో ఎంత విశ్వాసం కల్పిస్తున్నామన్నది కూడా ముఖ్యం. ఈ విశ్వసనీయత కల్పించే బాధ్యత మొదటగా రాజకీయ నాయకుల, ప్రభుత్వం ఉద్యోగుల అందరి మీద ఉన్నదని గమనించాలి. ఒక జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని విభాగాలకు అధికార అధిపతి. ఇలాంటి స్థాయి అధికారి తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చదివిస్తే తమ దిగువ స్థాయి ఉద్యోగులకు, ప్రజలకు ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగించిన అలాగే సామాజిక ఆర్థిక అంతరాలను తొలగిస్తూ సమానత్వ భావాన్ని కల్పిస్తూ ప్రభుత్వ బడులను ప్రోత్సహించిన వారవుతారు. వైద్యం పరంగా నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులుప్రభుత్వ సేవలు సౌకర్యాలు వాడుకున్నప్పుడే ప్రజలకు వాటిపై నమ్మకం కలుగుతుంది. ఉన్నతస్థాయి ఉద్యోగులు ప్రభుత్వ సౌకర్యాలను వాడుకోవడంవల్ల ప్రజల్లో అసమానతలు తొలగిపోయి ప్రభుత్వఆసుపత్రులపై విశ్వసనీయత పెరుగుతుంది. ఏ పాలకులు ప్రజా సంక్షేమం కోసం సొంత ధనాన్ని ఖర్చు పెట్టారు. ఆదాయం మొత్తం ప్రజలపన్నుల ద్వారా వచ్చేవే. ప్రజాధనంపై అజమాయిషీ వహించిపాలన నిర్వహించే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నడిపేనాయకులు, ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే ధనాన్ని జీతంగా తీసుకునే ప్రభుత్వఉద్యోగులు ప్రభుత్వం సంక్షేమ రూపంలో అందిస్తున్న పథకాలు విద్య, వైద్యంపై ప్రజల్లో విశ్వవసనీయతపెంచడంలో ముందువరసలో ఉండాలని ఆలోచించాలి. అప్పుడే ప్రభుత్వం ఖర్చుపెట్టే నిధులకి సార్థకత దక్కుతుంది. ●

# ప్రజావాక్కు



## దేశ భద్రతకు పెను సవాల్

**బంగ్లాదేశ్‌లో** ప్రస్తుత పరిస్థితులు భారతదేశ భద్రతకు పెను సవాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా జులై ఐక్యమంచో అనే సంప్రదాయవాద తీవ్రవాద సమూహాల కూటమి ఢాకాలోని భారత హైకమిషన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. ప్రస్తుతం భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఈ శక్తులు చెలరేగిపోతున్నాయి. ఈ క్రమంలో వారు భారతదేశాన్ని ఒక శత్రు దేశంగా అభివర్ణించడమే కాకుండా, భారత ఈశాన్య రాష్ట్రాలను ప్రధాన భూభాగం నుండి వేరు చేస్తామంటూ దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా హెచ్చరికలు జారీ చేశారు. నేషనల్ సిటిజన్ పార్టీ నాయకులు కూడా ఈ భారత వ్యతిరేక ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## హెల్మెట్ తప్పనిసరి

**ఇటీవల** సంభవిస్తున్న రోడ్ ప్రమాదాల్లో హెచ్చు శాతం మోటార్ వాహన చోదకులు సరైన హెల్మెట్ ధరించక, లేక ఉన్నప్పటికీ ఎదుటి వాహనాన్ని ఢీకొట్టడంవల్ల తలభాగం మరణానికి కారణంగా ఉన్నది. ఇది ఒక రక్షణకు ముఖ్య వస్తువు. దాన్ని ధరించడం తప్పనిసరిచేయాలి. అందరూ విధిగా చేస్తే ట్రాఫిక్ పోలీసులు లేనివారికి తనిఖీ అవసరమే లేదు. తిరుపతిలో దీన్నిప్రత్యేకంగా ప్రచారం భాగంలో ప్రత్యేకంగా తయారుచేసిన హెల్మెట్ను బంక్ ద్వారా అమ్మకం చేశారు. ఇది రెండులాభాలు ఇస్తుంది. ఇదే మిగిలిన జిల్లాల్లో కూడా చేస్తే దాన్నే కొని ధరిస్తారు.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

## అప్రమత్తతే మన రక్షణ కవచం

ఔషధతయారీ, పంపిణీ వ్యవస్థల్లో పారదర్శకత లేకపోతే ప్రజారోగ్యంఎంత ప్రమాదంలో పడుతుందో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ ఈ ఘటనస్పష్టంగా చూపించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. ఇంట్లో లేదా ఫార్మసీలలో కోల్డ్రిఫ్ సిరప్ నిల్వఉంటే వెంటనే తొలగించాలి. పిల్లలకు వైద్యుల సూచన లేకుండా ఏ సిరప్ ఇవ్వకూడదు. ప్రతి మందువాడే ముందు దానిలేబుల్, తయారీసంస్థ, బ్యాచ్ నంబర్ వంటివివరాలు పరిశీలించడం అలవాటు కావాలి.

- వి. కృష్ణ కుమార్, హైదరాబాద్

## మగ్గం రంగంలో విప్లవాత్మక మార్పు

**నూలుబట్టలు** నెయ్యడం భారతదేశపు సంప్రదాయ వృత్తుల్లో ఒకటి. తరతరాలుగా లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన ఈ రంగం, కాలానుగుణంగా మార్పులను స్వీకరిస్తూ నేటి ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేస్తోంది. నూలు నెయ్యడంలో తాజాగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ మగ్గాలు ఈ రంగ భవిష్యత్తుపై కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. సాంప్రదాయ జక్కట్ మగ్గాలను నడపాలంటే నేయువాడు రెండు కాళ్ళు, రెండు చేతులను ఒకేసారి ఉపయోగించాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ శారీరకంగా ఎంతో కష్టసాధ్యమైనది. దీర్ఘకాలం ఇలా పని చేయడంవల్ల మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పులు, చేతి కీళ్ల సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు నేయువాళ్లను వేధించేవి. ఈ కారణాల వల్లకొందరు నేయువాళ్లు వృత్తినే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈపరిస్థితులకు పరిష్కారంగా రూపొందించిన ఎలక్ట్రానిక్ జక్కట్‌మగ్గం నేయువాళ్లకు వరంగా మారుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఉపాధి రోజులకు పెంచితే లాభం ఏమిటి?

**కొత్తగావచ్చిన** ఉపాధిహామీ బిల్ హక్కులకు శరాఘాతంలా కనిపిస్తుంది. ఒకటి కేంద్రం తమ బాధ్యతలు నుండి తప్పుకోవడం మాత్రమేకాదు ఎటువంటి ఆబ్లీగేషన్స్ లేకుండా కేంద్రం పక్కకు తప్పుకోవడం విచారకరం అయితే 2005లో బిల్ వచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా కళ్యాణ్ సింగ్ నేతృత్వంలో వేసిన సలహా కమిటీ ఈ బిల్‌డ్రాఫ్ట్ తయారుచేసింది. ఈబిల్ చట్టంగా మారడానికి ముందు ఒకసంవత్సరంపాటు చర్చజరిగింది కానీ ఇప్పుడు అంత క్షణాల్లో అయిపోయింది. కేవలం లోక్‌సభలో అధికార పక్షానికి ఉన్న సంఖ్యా ఆధిపత్యం వల్లనే సుమా. తెలంగాణ ఎలా వెనుకబడిన ప్రాంతంగా మారిందో ఉపాధి హామీ చట్టం కూడా నిర్వీర్యం చేయబడిన చట్టంగా తయారు అయింది.

- భారత అవినాష్, జనగామ

## దర్శనానికి నిర్ణీత సమయం కేటాయించాలి

**ప్రముఖఆలయాలున్న** భద్రాచలం, కొండగట్టు, యాదగిరిగుట్ట, అన్నవరం, శ్రీశైలం ఆదిగాగల పుణ్యక్షేత్రాలలో పండుగులనాడే గాక మామూలు రోజుల్లో కూడా భక్తుల రద్దీ సాధారణం కంటే ఎప్పుడూ ఎక్కువగా ఉంటోంది. ఈ కారణంగా అరవైఏళ్ళు పై బడిన వృద్ధులు క్యూలలోగంటల తరబడి నిలబడి దైవ దర్శనం చేసుకోవడం కష్టతరంగా ఉంది. తిరుపతిలో మాదిరిగా వృద్ధులదర్శనానికి ప్రతీరోజూఒకనిర్ణీత సమయాన్ని కేటాయించాలి.


- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)





# శబరిమల ఆలయం చోరీ కేసు

## మరో ఇద్దరి అరెస్టు - రిమాండ్ రిపోర్ట్‌లో కీలక విషయాలు

**కొచ్చిన్, డిసెంబరు 22:** శబరిమల ఆలయం బంగారం చోరీ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టిని అరెస్టు చేసిన సిట్ పోలీసులు, తాజాగా చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సిఇఓ పంకజ్ భండారి, బళ్లారికి చెందిన ఆభరణాల వ్యాపారి గోవర్ధన్‌లను అరెస్ట్ చేసింది. కోలాం విజిలెన్స్ కోర్టులో నిందితులను హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించారు. సిట్ పోలీసుల రిమాండ్ రిపోర్టులో శబరిమల ఆలయానికి చెందిన బంగారు దొంగతనం కేసులో నిందితుల ప్రమేయం, వారి ముఠా నెట్‌వర్క్‌కు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదిక ప్రకారం చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ సిఇఓ పంకజ్ భండారి, బళ్లారికి చెందిన ఆభరణాల వ్యాపారి గోవర్ధన్ ఈ దొంగతనంలో కీలక పాత్ర పోషించినట్లు తేలింది. కోలాం విజిలెన్స్ కోర్టులో సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో ఈ ఇద్దరూ ప్రధాన నిందితులకు సహకరించి నేరాన్ని దాచిపెట్టేందుకు తప్పుడు సాక్ష్యాలు ఇచ్చినట్లు పేర్కొంది. విచారణలో సేకరించిన ఆధారాల ఆధారంగా వీరిద్దరినీ అరెస్టు చేసినట్లు సిట్ వెల్లడించింది. ఈ కేసుకు అంతర్‌రాష్ట్ర సంబంధాలు ఉన్నాయని కూడా దర్యాప్తులో తేలింది. శబరిమల ఆలయ ద్వారపు ఫ్రేమ్, ద్వార పాలకుల విగ్రహాలపై ఉన్న బంగారు పూత పలకలను మరమ్మతుల పేరిట చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్‌కు తరలించినట్లు సిట్ గుర్తించింది. అక్కడి నుంచి బంగారాన్ని వేరు చేసి, దాని ఒక భాగాన్ని బళ్లారి ఆభరణాల వ్యాపారికి విక్రయించినట్లు ఆధారాలు లభించాయి. ఇప్పటికే సిట్ బళ్లారి ఆభరణాల దుకాణం నుంచి సుమారు 400 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. ఇది దొంగతనంలో భాగమేనని అధికారులు చెబుతున్నారు. మిగిలిన బంగారాన్ని దాని ఆధ్యాత్మిక విలువ కారణంగా అధిక ధరకు విక్రయించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. దర్యాప్తు సమయంలో గోవర్ధన్, ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, పంకజ్ భండారి మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సిట్ గుర్తించింది. ఆలయానికి చెందిన బంగారు పూత పలకల నుంచి సేకరించిన బంగారంలో సుమారు 100 గ్రాములను మరమ్మతుల పారితోషికం పేరిట స్మార్ట్ క్రియేషన్స్‌కు ఇచ్చినట్లు సమాచారం. ఆ బంగారం శబరిమలదేనని భండారికి తెలుసుననిసిట్ తేల్చింది.

## దేశం వీడింది భయపడి కాదు..

# మారణహోమం ఆపడానికే

## : బంగ్లా మాజీ పిఎం హసీనా



ఢాకా, డిసెంబరు 22: బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న ఉద్రిక్తతలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా స్పందించారు. గత యేడాది దేశంలో జరిగిన మారణహోమాన్ని ఆపడానికే తాను దేశం వీడి భారత్‌కు వచ్చానని.. భయపడి కాదన్నారు. అయినప్పటికీ ఆ దేశంలో ఉద్రిక్తతలు చల్లారట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యూనస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో హింస పెరిగిపోయిందని.. ప్రభుత్వం బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. అక్కడ చట్టాలు ఏమీ అమల్లో లేవని.. దేశంలో పాలన సరిగ్గా లేకపోతే అంతర్జాతీయంగా బంగ్లాదేశ్ పేరు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లర్లలో 25 యేళ్ల దీపూచంద్రదాస్ అనే మైనారిటీ యువకుడిని ఆందోళనకారులు దారుణంగా కొట్టి చంపి, నిప్పంటించడంపై హసీనా ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మైనారిటీల భద్రతను కాపాడడంలో తాత్కాలిక ప్రభుత్వం విఫలమైందని ఈ ఘటనతో స్పష్టమైందని అన్నారు. యూనస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని.. కానీ పైకి మాత్రం భారత్‌తో స్నేహం కోరుకుంటున్నట్లు బూటకపు మాటలు చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఎన్ని తాత్కాలిక ప్రభుత్వాలు వచ్చినా భారత్-బంగ్లా మధ్య ఉన్న బంధాన్ని బలహీనపరచలేవన్నారు. యూనస్‌కు అండగా ఉన్న తీవ్రవాదులు దేశ ప్రజల మధ్య వైరాన్ని సృష్టిస్తున్నారని.. వారే తన కుటుంబాన్ని, తనను ప్రాణాల కోసం పారిపోయేలా చేశారని హసీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వం దౌత్య కార్యకలాపాలను రక్షిస్తుందని.. వాటిని దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకుంటుందన్నారు. కానీ అందుకు భిన్నంగా యూనస్ ప్రభుత్వం గూండాలకు మద్దతిస్తూ.. వారిని దేశ భక్తులుగా అభివర్ణిస్తోందని మండిపడ్డారు. తమ ప్రభుత్వ పాలనలో తీవ్రవాదులుగా గుర్తించి జైలులో పెట్టిన వారిని యూనస్ ప్రభుత్వం విడుదల చేసి, ప్రజా జీవితంలోకి అనుమతించిందని.. అందువల్లే బంగ్లాలో అల్లర్లు తీవ్రమవుతున్నాయన్నారు

# 27న సిడబ్ల్యూసి భేటీ

### - ఉపాధి హామీ, పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులే ప్రధాన అజెండా



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక విభాగం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యూసి) సమావేశం ఈ నెల 27న ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో నిర్వహించనుంది. ఈ మేరకు సిడబ్ల్యూసి సభ్యులకు ఎఐసిసి సమాచారం అందించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) రద్దు చేసి, ఆ స్థానంలో విబి జి రామ్‌జి పథకాన్ని తీసుకువస్తున్న ప్రభుత్వ నిర్ణయంపై, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించడమే అజెండాగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీహార్ ఎన్నికల్లో ఓటమి తర్వాత జరుగుతున్న మొదటి సిడబ్ల్యూసి సమావేశం కావడం వల్ల దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. అంతేకాదు, 2026లో జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అనుసరించే వ్యూహంపై సిడబ్ల్యూసి సమావేశంలో చర్చించే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సిడబ్ల్యూసి సమావేశంలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ రద్దు అంశంతో పాటు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమాలోచనలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి మోడీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అంశాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ పరిశీలిస్తోందని సీనియర్ నాయకుడొకరు తెలిపారు.

# బిజెపికే అత్యధిక విరాళాలు

## 2024-25లో రూ.6654కోట్ల డొనేషన్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** భారతీయ జనతా పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో భారీ మొత్తంలో విరాళాలు సమకూరాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6,654 కోట్లు ఆ పార్టీకి విరాళంగా అందినట్లు తెలుస్తోంది. సభ్యత్వం రికార్డుల ఆధారంగా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ నిలిచింది. లోక్‌సభ ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఆ పార్టీకి గత ఏడాదితో పోలిస్తే 68 శాతం విరాళాలు పెరిగినట్లు ఎన్నికల సంఘం రిపోర్టులో తెలిసింది. ఈనెల 8వ తేదీన ఆ నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఈసీ వెబ్‌సైట్‌లో ఆ రిపోర్టు ఉన్నది. 20 వేల కన్నా ఎక్కువ విరాళం అందుకున్న పార్టీ వివరాలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో వెల్లడించారు. ఆ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 30, 2025 వరకు విరాళాలు ముట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఏపీ, ఒడిశా, జమ్మూకశ్మీర్, హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి 3,967 కోట్లు విరాళంగా అందాయి. అయితే ఈసారి మాత్రం ఆ విరాళాలు 68 శాతం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. బీజేపీకి వచ్చిన డోనేషన్లలో సుమారు 40 శాతం విరాళాలు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి వచ్చినట్లు తేల్చారు. ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.2180 కోట్ల విరాళం అందజేయగా, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.757 కోట్లు, న్యూ డెమోక్రాటిక్ ఎలక్టోరల్ ట్రస్టు 150 కోట్లు డోనేట్ చేశాయి. ఇక ఇతర ట్రస్టుల నుంచి సుమారు రూ.3112.5 కోట్లు బీజేపీకి విరాళంగా వచ్చినట్లు తెలిసింది. సీరం ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియా సుమారు వంద కోట్లు విరాళం ఇచ్చింది. రుంగ్తా సన్స్ ప్రైవేటు సంస్థ 95 కోట్లు, వేదాంత 67 కోట్లు, మాక్రోటెక్ డెవలపర్స్ 65 కోట్ల, బజాజ్ గ్రూపు కంపెనీలు 65 కోట్ల, డిరైవ్ ఇన్వెస్టిమెంట్స్ సుమారు 50 కోట్లు విరాళం ఇచ్చాయి. మలాబార్ గోల్డ్ 10 కోట్లు, కళ్యాణ్ జ్యువలర్స్ 15 కోట్లు, హీరో గ్రూపు 23 కోట్లు, దిలీప్ బిల్డ్‌ఐకాన్ గ్రూపు 29 కోట్లు, ఐటీసీ లిమిటెడ్ 35 కోట్లు, వేవ్ ఇండస్ట్రీస్ 6 కోట్లు, జిరోదా ఇన్వెస్టిమెంట్ కంపెనీ 1.5 కోట్లు విరాళం అందజేశాయి. బీజేపీ నేతలు కూడా ఆ పార్టీకి భారీగా విరాళాలు అందజేశారు.

అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ 3 లక్షలు, మంత్రి పీయూష్ హజారికా 2.75 లక్షలు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ లక్ష, ఒడిశా సీఎం మోహన్ చరన్ మాజీ 5 లక్షలు, ఇండోర్ మేయర్ భార్గవ లక్ష, ఆకాశ్ విజయవర్గియా లక్ష రూపాయాలు విరాళం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి మాత్రం భారీగా విరాళాలు తగ్గాయి. ఆ పార్టీకి 522.13 కోట్లు మాత్రమే విరాళాల రూపంలో వచ్చాయి. 2023-24 సీజన్‌లో 1129 కోట్లు అందుకున్న కాంగ్రెస్ పార్టీకి గత ఏడాది 43 శాతం తక్కువగా విరాళాలు అందాయి.

## భారత్ ముమ్మాటికీ హిందూ దేశమే..

## రాజ్యాంగ సవరణ అవసరంలేదు..

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**కోల్‌కత్తా, డిసెంబరు 22:** సూర్యుడు తూర్పున ఉదయిస్తాడనేదానికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమాఅలాగే భారత్ హిందూ రాష్ట్రం అన్నది కూడా అంతే సత్యమని ఆరెస్సెస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. కోల్‌కతాలో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ హిందూ రాష్ట్రం అనే భావనపై తన అభిప్రాయాలను ఆయన స్పష్టంగా వివరించారు. భారత్‌ను హిందూ రాష్ట్రంగా ప్రకటించేందుకు పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేదని భగవత్ పేర్కొన్నారు. ఎవరు ఈ దేశాన్ని మాతృభూమిగా భావిస్తారో, ఎవరు ఇక్కడి సంస్కృతిని గౌరవిస్తారో అప్పటి వరకు భారత్ హిందూ రాష్ట్రమే. రాజ్యాంగంలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అది ముఖ్యం కాదు. ఎందుకంటే ఇది ఒక సత్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే, పుట్టుకతో వచ్చే కుల వ్యవస్థ హిందుత్వ లక్షణం కాదని ఆయన గుర్తుచేశారు. సంఘ్ ముస్లిం వ్యతిరేక సంస్థ అనే ప్రచారాన్ని భగవత్ కొట్టిపారేశారు. ఆర్‌ఎస్‌ఎస్ పారదర్శకమైన సంస్థ. మాపై మీకు అనుమానం ఉంటే ఎప్పుడైనా వచ్చి చూడవచ్చు. మేము కేవలం హిందువులను సంఘటితం చేస్తాం, అంతమాత్రాన మేము ముస్లింలకు వ్యతిరేకం కాదని వివరించారు. హిందుత్వం అనేది ఒక సంకుచిత మతపరమైన గుర్తింపు కాదని, అది ఒక జీవన విధానమని ఆయన పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందువులకు ఉన్న ఏకైక దేశం భారత్ మాత్రమే. బంగ్లాదేశ్‌లోని హిందువులు తమ రక్షణ కోసం ఐక్యంగా ఉండాలి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సహజీవన వ్యవస్థపై స్పందిస్తూ అది బాధ్యత నుంచి తప్పించుకోవడమేనని విమర్శించారు. వివాహ వ్యవస్థ అనేది కేవలం శారీరక తృప్తి కోసం మాత్రమే కాదని, అది సమాజానికి మూలమని చెప్పారు. దేశ జనాభాను సరిగ్గా నిర్వహించలేకపోయామని, 50 ఏళ్ల ప్రొజెక్షన్‌తో ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకురావాలని సూచించారు. డాక్టర్లు, నిపుణుల సలహా మేరకు ముగ్గురు పిల్లలు ఉంటే కుటుంబంలో అహం తగ్గుతుందని, ఆరోగ్యం బాగుంటుందని తనకు తెలిసిందని భగవత్ పేర్కొన్నారు.

## శబరిమల ఎయిర్‌పోర్టు నిర్మాణానికి బ్రేక్

### - భూసేకరణ నోటిఫికేషన్ రద్దు - కేరళ ప్రభుత్వంపై హైకోర్టు ఫైర్

**తిరువనంతపురం, డిసెంబరు 22:** శబరిమల గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. భూసేకరణ కోసం కేరళ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రద్దు చేసింది. అలాగే, సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఎస్ఐఎ), నిపుణుల కమిటీ నివేదికల్లోనూ స్పష్టత లేదని పేర్కొంది. చట్టంలోని నిబంధనలను అతిక్రమించి అవసరానికి మించి భూసేకరణ చేస్తున్నట్లు గుర్తించిన హైకోర్టు, ఆ ప్రక్రియను రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ జయచంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలిచ్చింది. తిరువల్లకు చెందిన అయానా చారిటబుల్ సొసైటీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అంత భూమి ఎందుకని.. విచారణ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది.

భూసేకరణ చట్టం 2013 ప్రకారం ప్రాజెక్టుకు అవసరమైన కనిష్ట భూమిని మాత్రమే సేకరించాలని కోర్టు తెలిపింది. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం కేరళ ప్రభుత్వం.. 2,570 ఎకరాలు సేకరించాలని భావించగా.. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం భారీ విమానాలైన బోయింగ్ 777 వంటి వాటి కోసం 1,200 ఎకరాలు సరిపోతాయని పేర్కొంది. ప్రస్తుత నోటిఫికేషన్ రద్దు కావడంతో.. కేరళ ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాల్సిన పరిస్థితి నెలకొంది. విమానాశ్రయ ప్రాజెక్టు మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

### హెచ్1బి వీసాదారులకు మరిన్ని చిక్కులు

## అపాయింట్‌మెంట్లు రీషెడ్యూల్

### వెట్టింగ్ పాలసీ, క్రిస్మస్ సెలవులతోనే వాయిదా

### అమెరికా కాన్సులేట్ అధికార ప్రతినిధి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** హెచ్1బి వీసాదారులకు మరిన్ని చిక్కులు వచ్చాయి. సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ, క్రిస్మస్ సెలవుల కారణంగా డిసెంబర్ 15 నుంచి 26 మధ్య అపాయింట్‌మెంట్లను వాయిదా పడ్డాయి. ఈ మేరకు అమెరికా కాన్సులర్ రీషెడ్యూల్ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో అమెరికా వర్క్ పర్మిట్ల రెన్యువల్ కోసం ఇండియాకు వచ్చిన హెచ్1బీ వీసాదారులకు ఊహించని షాక్ తగిలింది. అపాయింట్‌మెంట్ తేదీ ముందే ఖరారు కావడంతో భారత్‌కు వచ్చిన రెండు మూడు రోజుల్లోనే పనైపోతే వెళ్లి పోదామని అనుకున్నారు. కానీ, వారి అపాయింట్‌మెంట్లు మార్చికి వాయిదా పడ్డాయి. వందలాది మంది భారత్‌లో చిక్కుకుపోవడంతో ఇమ్మిగ్రేషన్ లాయర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపాయింట్‌మెంట్స్ రీషెడ్యూల్‌పై అమెరికా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి స్పందిస్తూ.. ఇప్పటికే స్టూడెంట్, ఎక్స్ఛేంజ్ వీసాదారులకు సంబంధించి ఎఫ్,ఎం, జే వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా అకౌంట్లను విదేశాంగశాఖ పరిశీలిస్తోందని చెప్పారు. తాజాగా, హెచ్1బి, హెచ్4 దరఖాస్తుదారులను కూడా ఇందులో చేర్చారని ఆయన పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో మనకు దైవిక సాయమే అందింది!

### పాక్ సిడిఎస్ ఆసిమ్ మునీర్



**ఇస్లామాబాద్, డిసెంబరు 22:** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణ గురించి పాకిస్థాన్ త్రివిధ దళాల అధిపతి, ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ మాట్లాడుతూ భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణలో తమకు దేవుడు నుంచి మంచి సహాయం అందిందని వ్యాఖ్యానించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్ , పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి అనంతరం ఇరు దేశాల మధ్య ఘర్షణ జరిగింది. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఉద్రిక్తతలు చివరకు కాల్పుల విరమణ ఒప్పందంతో తగ్గుముఖం పట్టిన సంగతి తెలిసిందే. ఇస్లామాబాద్‌లో నాలుగు రోజుల పాటు జరిగే నేషనల్ ఉలేమా కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ అసీమ్ మునీర్ అఫ్గనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించికూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. పాకిస్థాన్ లేదా తెహ్రీక్‌ఇతాలిబన్ పాకిస్థాన్‌లలో ఎవరినో ఒకరిని ఎంచుకోవాలని తాలిబన్లను హెచ్చరించారు. దేశంలోకి చొరబడుతోన్న ఉగ్రవాదులలో ఎక్కువ మంది అఫ్గన్ జాతీయులేనని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో మునీర్ ఖురాన్‌లోని కొన్ని వాక్యాలను పఠిస్తూ భారత్‌తో జరిగిన సైనిక సంఘర్షణ గురించి ప్రస్తావించారు. పాకిస్థాన్ సైన్యం భారత్‌తో పోరాడుతున్నప్పుడు దేవుడి సాయం పొందిందని పాక్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ మునీర్ అన్నారు. మేము దానిని అనుభవించాం అని మునీర్ అన్నారు.

పాకిస్థాన్ ఏర్పాటును 1,400 సంవత్సరాల కిందట అరబ్ ప్రాంతంలో (నేటి సౌదీ అరేబియా) ప్రవక్త స్థాపించిన రాజ్యంతో మునీర్ పోల్చారు. ప్రపంచంలో 57 ఇస్లామిక్ దేశాలు ఉన్నాయని, వాటిలో హరమైన్ షరీఫైన్(మక్కా, మదీనా) సంరక్షకులుగా ఉండటం దేవుడు మాకు ఇచ్చిన గౌరవమని పాక్ త్రివిధ దళాధిపతి పేర్కొన్నారు. టీటీపీ లోకి వస్తున్న వారిలో 70 శాతం మంది అఫ్గన్ జాతీయులేనని ఆయన ఆరోపించారు.

అఫ్గనిస్థాన్ మన పాకిస్థానీ పిల్లల రక్తాన్ని చిందించడం లేదా అని అతడు ప్రశ్నించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ లేదా టీటీపీలో ఎవరో ఒకరిని తాలిబన్లు ఎంచుకోవాలని ఆయన పునరుద్ఘాటించారు.

## సంక్షిప్తంగా..

### బంగ్లాదేశ్‌లో మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం



**ఢాకా, డిసెంబర్ 22:** భారత వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం జరగడం కలకలం రేపుతోంది. బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ సీనియర్ నేత మోతాలెబ్ సికదార్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. సోమవారం ఉదయం ఖులానా పట్టణంలోని సికదార్ నివాసం వద్దే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సికదార్ తల్లోకి తూటా దూసుకెళ్లడంతో ఎడమవైపు తీవ్ర గాయమైంది. అతడి మద్దతుదారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

### కారుబాంబు దాడిలో రష్యా సైనిక జనరల్ మృతి

**మాస్కో, డిసెంబరు 22:** మాస్కోలో జరిగిన కారు బాంబు దాడిలో కీలక రష్యా సైనిక జనరల్ ఒకరు మృతి చెందారు. ఈ విషయాన్ని రష్యా దర్యాప్తు సంస్థ వెల్లడించింది. రష్యా సాయుధ దళాల జనరల్ స్టాఫ్‌కు చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్, బాంబు దాడి ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో మరణించినట్లు ఆ సంస్థ తెలిపింది. ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్టుమెంట్ దగ్గర కారు పార్కింగ్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు రష్యా అధికారులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గత మూడేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉద్రిక్తతలు మాత్రం తగ్గడం లేదు.

### సాంకేతిక లోపం: తిరిగి వచ్చిన ఎయిరిండియా విమానం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** గగనతలంలో ఎయిరిండియా విమానానికి అత్యవసర పరిస్థితి ఎదురైంది. సాంకేతికలోపం కారణంగా ఇంజిన్ ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోయింది. ఢిల్లీ నుంచి ముంబయికి బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన వెంటనే పైల్ ఈ లోపాన్ని గుర్తించారు. ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సోమవారం ఉదయం 3.20 గంటల సమయంలో ఎయిరిండియా బోయింగ్ విమానం టేకాఫ్ అయింది. ఆ వెంటనే కుడివైపే ఇంజిన్ ఆయిల్ ప్రెజర్ అసాధారణంగా తగ్గిపోవడాన్ని పైలట్ గుర్తించారు. తర్వాత అది జీరోకు పడిపోయింది. దాంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని వెనక్కి మళ్లించారు. టేకాఫ్ అయినచోటే సురక్షితంగా ల్యాండ్ చేశారు.

### విజయోత్సవ ర్యాలీలో మంటలు - పలువురికి తీవ్ర గాయాలు



**పూణె, డిసెంబరు 22:** మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల విజయోత్సవ ఊరేగింపులో మంటలు చెలరేగాయి. దీంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. గెలిచిన అభ్యర్థులతో సహా పలువురికి కాలిన గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జెజురి మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిచిన ఎన్సీపీ కౌన్సిలర్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి ఆశీర్వాదం కోసం ఖండోబా ఆలయానికి వెళ్లారు. కాగా, ఆలయం ఉన్న కోట ముందు కొందరు మహిళలు సాంప్రదాయ జ్యోతులు వెలిగించారు. కోటపై ఉన్న కొందరు యువకులు స్ప్రేలతో రంగులు చల్లారు. అయితే వెలుగుతున్న జ్యోతులపై ఆ రంగులు పడటంతో మంటలు చెలరేగాయి.

### మహారాష్ట్ర మాజీ మంత్రి మాణిక్‌రావ్‌కు శిక్ష నిలిపివేత

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్‌సిపి ఎమ్మెల్యే మాణిక్‌రావ్ కోకటేకు సుప్రీంకోర్టులో పాక్షిక ఊరట లభించింది. మోసం, అవినీతి కేసులో కోకటేకు విధించిన శిక్షను నిలిపివేసింది. తర్వాత ఆయన మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా అనర్హత వేటు నుంచి కూడా ఊరట లభించినట్టయింది. ఈ యేడాది ఫిబ్రవరిలో ట్రయల్ కోర్టు తనను దోషిగా నిర్ధారిస్తూ ఇచ్చిన తీర్పును కోకటే సుప్రీకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ మాజీ మంత్రి మాణిక్‌రావ్ కోకటే శిక్షను నిలిపివేస్తూ పాక్షిక ఊరట కల్పించింది.

# స్టార్‌లింక్‌కు 'మిల్లీమీటర్' గండం - రష్యా అన్నంత పని చేస్తుందా?

**మాస్కో, డిసెంబరు 22:** అంతరిక్ష రంగంలో పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని అడ్డుకోవాలని చూస్తోన్న రష్యా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' ఉపగ్రహాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. కక్ష్యలోనే ఈ ఉపగ్రహాలను పేల్చే విధంగా సరికొత్త యాంటీ-శాటిలైట్ ఆయుధాన్ని అభివృద్ధి చేస్తోందని పశ్చిమ దేశాల నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ సందేహాలు నిజమైతే మాత్రం అంతరిక్ష రంగానికి పెను ముప్పు పొంచి ఉందని హెచ్చరిస్తున్నాయి. ఈ వ్యవహారంపై నాటో, పశ్చిమ దేశాల ఇంటెలిజెన్స్ వర్గాల అధ్యయనాలను ఆధారంగా చేసుకుని అసోసియేటెడ్ ప్రెస్ కథనం రాసింది. దీంతో రష్యా యాంటీ-శాటిలైట్ ఆయుధాన్ని సంబంధించి కీలక విషయాలు బయటికొచ్చాయి. రష్యా అభివృద్ధి చేస్తోన్న ఈ ఆయుధాన్ని 'జోన్-ఎఫెక్ట్'గా పేర్కొంటున్నారు. అంటే ఒక ఉపగ్రహాన్ని మాత్రమే కాకుండా.. కక్ష్యలో ఎక్కువ భాగాన్ని లక్ష్యంగా చేసుకోవడమే దీని ఉద్దేశం. ఒకేసారి వేల సంఖ్యలో పెల్లెట్లను కక్ష్యలోకి పంపించి అనేక స్టార్‌లింక్ ఉపగ్రహాలను కూల్చేసే విధంగా దీన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.




**'మిల్లీమీటర్'తో భారీ ముప్పు:** ఈ పెల్లెట్లు చాలా చిన్నగా, మిల్లీమీటర్ పరిమాణంలో మాత్రమే ఉంటాయని నిఘా వర్గాలు తమ అధ్యయనంలో పేర్కొన్నాయి. వీటిని భూమ్మీద గానీ.. అంతరిక్షంలో గానీ గుర్తించడం కష్టతరమని తెలిపాయి. వీటిని ట్రాక్ చేసే అవకాశం లేకపోవడంతో ముప్పును ముందే పసిగట్టలేమని అంచనా వేశాయి. అయితే, వీటితో ప్రమాదం మాత్రం తీవ్రంగానే ఉంటుందని హెచ్చరించాయి. ఇలాంటి చిన్న పరిమాణంలో ఉండే శకలం కారణంగా ఇటీవల చైనా చెందిన ఓ వ్యోమనౌక దెబ్బతింది. దీంతో భూమ్మీదకు రావాల్సిన ముగ్గురు వ్యోమగాములు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు. అంతేకాదు.. ఒకవేళ రష్యా ఈ దాడికి పాల్పడితే కక్ష్యలోని ఇతర వ్యవస్థలకూ ప్రమాదం వాటల్లే అవకాశం ఉంది. దాడి తర్వాత పెల్లెట్లు, ఉపగ్రహ శకలాలు భూమి దిశగా కిందకు జారుతాయి. ప్రస్తుతం ఈ స్టార్‌లింక్ ఉపగ్రహాలు భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలో ప్రయాణిస్తున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, చైనా అంతరిక్ష కేంద్రం దీని కంటే తక్కువ ఎత్తులో ఉండే కక్ష్యలో తిరుగుతున్నాయి. ఒకవేళ శకలాలు కిందకు పడే సమయంలో వీటిని ఢీకొనే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. **స్టార్‌లింకే ఎందుకు..? :** స్టార్‌లింక్ ఉపగ్రహాలను రష్యా తమ దేశానికి తీవ్ర ముప్పుగా పరిగణిస్తోంది. యుద్ధంలో ఉక్రెయిన్ నిలదొక్కుకునేందుకు అవి సహకరిస్తున్నట్లు అనుమానిస్తోంది.


కుప్పంలో పరిశ్రమల ఏర్పాటు స్థలాలు పరిశీలిస్తున్న ఎపిఐఐసి ఎండి

# కుప్పంలో పరిశ్రమల నిర్మాణాలు వేగవంతం చేయాలి


**- ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్**

**- క్షేత్రస్థాయిలో పర్యటన.. ఎంఎస్ఎంఇ పార్కు పరిశీలన**

కుప్పం, డిసెంబరు 22 ప్రభాతవార్త: కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న పరిశ్రమల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్ సూచించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఆయన కుప్పంలో పర్యటించారు. ఈసందర్భంగా పోగురుపల్లి వద్దసుమారు 35 ఎకరాల్లో ఏర్పాటైన ఎంఎస్ఎంఇ పార్కును ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులురాజుతో కలసి పరిశీలించారు. ఎంఎస్ఎంఇ పార్కులో ఏర్పాటవుతున్న పరిశ్రమల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాంతిపురం మండలంలో శ్రీజ డెయిరీ, మదర్‌డెయిరీల ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించారు. కుప్పం ఎయిర్‌పోర్ట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇ-రాయిస్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబునాయుడు రూ.2203 కోట్లతో శంకుస్థాపన చేసిన ఏడు పరిశ్రమలు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కుప్పంలో ఎంఎస్ఎంఇ పార్కును మరింత విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎపిఐఐసి అధికారులను ఆదేశించారు. అంతకుముందు కడ కార్యాలయంలో పరిశ్రమలకు సంబంధించి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఐఐసి చీఫ్ ఇంజనీర్, జోనల్ మేనేజర్, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఫైళ్లూ కదలవు... పనులూ జరగవు

**● నిస్తేజంలో కూటమి పార్టీల కార్యకర్తలు ● హామీలతో సరిపెడుతున్న నాయకులు**



ధర్మవరం, డిసెంబరు 22 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, సంతోషం పొంగుకొచ్చింది. నూతన ప్రభుత్వ ఏర్పాటుతో వారి కష్టాలు తొలగిపోతాయి అనుకున్న తరుణంలో ముఖ్యంగా కూటమిలోని మూడు పార్టీల నాయకులు తమ కార్యకర్తలకు ఇచ్చే గుర్తింపు గాని, వారు అడిగిన పనులు ఇటు రెవెన్యూ శాఖలోను, అటు మున్సిపాలిటీల్లోనూ పనులు చేసిపెట్టడంలో చొరవ, చలనం గాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కూటమి కార్యకర్తలు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో కూటమి ఏర్పాటులో భాగంగా బిజెపి అభ్యర్థులు పోటీ చేసి గెలిచిన నియోజకవర్గాల్లో కూటమి కార్యకర్తల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని చెప్పవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆది నుండి టిడిపికి మంచిపట్టున్న నియోజకవర్గాలలో ధర్మవరం ఒకటి. కూటమి పొత్తులో భాగంగా ఈ ధర్మవరం నియోజకవర్గం బిజెపికి కేటాయించగా అత్యధిక మెజార్టీతో బిజెపి పార్టీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ గెలుపొంది మంత్రి పదవి సైతం చేపట్టాడు. దీంతో ఈ మూడు పార్టీల కూటమి కార్యకర్తలు ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు, మంత్రి దృష్టికి తమ సమస్యలు చెప్పుకోవాలా... లేక నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తమ సమస్యలు పరిష్కారం చూపుతారా అన్నది అర్థం కాక పరిటాల శ్రీరామ్ వద్దకు ఒకసారి, బిజెపి నాయకుల వద్దకు ఒకసారి వెళ్లి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. అయితే ఎవరికి చెప్పుకున్నా తమ సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయని పరిస్థితి అర్థం కాక నిస్తేజంలో నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయోమయంతో ఆవేదన చెందుతున్నారు. కూటమి గెలుపు కోసం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసినా గెలుపు తరువాత తమ సమస్యలు గానీ పనులు గాని పరిష్కరించుకునేందుకు ఎవరి వద్దకు వెలితే సక్రమంగా పనులు జరుగుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో మూడు పార్టీల నాయకులకు సమన్వయం మెండుగా ఉన్నప్పటికీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల సమస్యల వద్దకు వచ్చేటప్పటికి క్షేత్రస్థాయిలో సమన్వయంగా పనులు జరగడం లేదని అర్థమవుతోంది. పై స్థాయిలో నాయకులు వారి పనులు చక్కబెట్టుకుంటుండగా క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల కార్యకర్తలకు ఎటువంటి పనులు జరగడం లేదని అధికారుల వద్దకు ప్రదక్షిణలు చేయాల్సిందే తప్ప పనులు మాత్రం జరగడంలేదని తమ నాయకుల పై నిష్టూరం వెళ్లగక్కుతున్నారు. తమ పనులు చేసుకోవాలంటే ఎట్లాగైనా బిజెపి నాయకుల వద్దకి వెళ్లాల్సిందే కాబట్టి పార్టీని మారితే సరిపోతుందని పార్టీ కండువాని సైతం మార్చి బిజెపిలోకి చేరిపోయారు కొంతమంది టీడీపీ కార్యకర్తలు. ఇక ప్రతిపక్ష పార్టీలో ఉన్న వైసిపి నాయకులు మరి కొంతమంది ఉన్న ఆస్తులు కాపాడుకునేందు కోసమో, లేక పనులు చేసుకోవచ్చన్న ఆశతోనో వైసిపి పార్టీని వీడి బిజెపి తీర్థం పుచ్చుకొని హడావిడిగా నాయకుల వద్దకు, వారు చేసే పార్టీ కార్యక్రమాలకు పరుగులు పెడుతున్నారు. అయితే అధికారం కూటమిలో ఓ పార్టీ నాయకుడిది కావడం, మరో పార్టీ నాయకుడికి తమ పార్టీ అధికారం ఉన్నప్పటికీ తన చేతిలో అధికారం లేక కార్యకర్తలు, నాయకులు అడిగిన పనులు చేసి పెట్టలేక తమ అనుకున్న వారి పనులు మాత్రమే జరుపుకుంటూ ధర్మవరం నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు కూటమి పార్టీ నాయకులు. కూటమి ఏర్పాటుతో తమ సమస్యలు తీరుతాయని ఎదురుచూసిన కూటమి కార్యకర్తలకు ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయి నిచ్చేస్టులై నిస్తేజంలో మునిగిపోయారని చెప్పవచ్చు. రెవెన్యూ పనులు కోసం అధికారులకు కూటమి కార్యకర్తలు ఇచ్చిన దస్త్రాలను టేబుల్ పై ఉంచుకుంటున్నారే గాని పనులు మాత్రం చేయడం లేదని, కాల్లరిగేలా కార్యాలయం చుట్టూ తిరగడమే తప్ప రెవెన్యూ పనులు జరగక ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఏ నాయకుడు ఎప్పుడు అందుబాటులోకి వస్తాడో అర్థం గాక అయోమయంలో మునిగిపోతున్నారు కూటమి కార్యకర్తలు. ఇక ధర్మవరం మున్సిపాలిటీలో అధికారుల పరిస్థితి చూస్తే కూటమి పార్టీ నాయకుల కంటే వీరి రాజకీయ క్రీడలే అధికంగా ఉన్నాయని అనిపిస్తోంది. కూటమిలో ఓ పార్టీ నాయకులు పనుల నిమిత్తం మున్సిపల్ అధికారుల వద్దకు వెళితే మిగిలిన రెండు పార్టీల నాయకులపై చెప్పి ఆ పనులను చేయకుండా కుంటి సాకులు చెప్పి తప్పించుకు తిరుగుతున్నారని కూటమి నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీలోని మూడు పార్టీల పెద్ద నాయకులకు నిజంగానే సమన్వయం ఉందా లేక తమ పనులు చక్క పెట్టాల్సి వస్తుందని కార్యకర్తలకు సాకులు చెబుతున్నారా అని కూటమి కార్యకర్తలు అర్థం కాక జుట్టు పీక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీ నాయకుల మధ్య సమన్వయం ఉంటే మున్సిపల్ సిబ్బందితో వీధుల్లో చెత్తకుప్పలు ఎత్తించడానికి, మురుగు కాలువలు శుభ్రం చేయించడానికి వెళ్లి నియోజకవర్గ స్థాయి నాయకులు ఫోటోలకు ఫోజులు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని కూటమి కార్యకర్తలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి పార్టీ నాయకులలో మార్పు వచ్చి కూటమి కార్యకర్తలకు పనులు చేసి పెట్టి న్యాయం జరిగేలా చూడాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.



# మరిది చేతిలో వదిన హత్య

ఆస్పరి, డిసెంబరు 22 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా అస్పరి మండలం తొగలగల్లు గ్రామంలో గొల్ల గంగావతి (26) అను మహిళను రోకలి కట్టెతో కొట్టి హత్య చేసిన ఘటన సోమవారం సంచలనం రేపింది. వివరాల మేరకు కల్లపర్రి గ్రామానికి చెందిన గొల్ల చిన్న ఉరుకుంద వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతు. ఆయన కూతురు గంగావతిని ఎనిమిదేళ్ళ క్రితం తొగలగల్లు గ్రామానికి చెందిన గొల్ల అహోబిలంకు ఇచ్చి వివాహం చేశారు. వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కాగా సెప్టెంబరు 4న భర్త హత్య కేసులో గంగావతి జైలుకు వెళ్ళి బెయిల్‌పై అక్టోబరు 28న విడుదలైంది. అన్నను చంపిన వదిన కళ్ళ ఎదుటే ఉంటే మాకు పరువు పోయిందని గొల్ల పెద్దయ్య గొడవ పడుతుండేవాడని, అదే క్రమంలో అన్నను చంపిన వదినపై ప్రతీకారం తీర్చుకోవాలని ఆదివారం రాత్రి రేకుల కొట్టంలో నిద్రిస్తున్న ఆమెను గొల్ల పెద్దయ్య రోకలికట్టెతో కొట్టి ప్రాణాలు తీశాడు. ఘటన అనంతరం నిందితుడు మోటారు సైకిల్‌పై పరారు అయినట్లు సమాచారం. భాధితురాలి తండ్రి గొల్ల చిన్న ఉరుకుంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


నిందితుడు కత్తి దాడిలో గాయపడ్డ సిఐ శ్రీకాంత్


సిఐ కాల్పులలో గాయపడ్డ అజయ్

# అనంతలో కాల్పుల కలకలం

అనంతపురం రూరల్, డిసెంబరు 22 ప్రభాతవార్త: అనంతనగరంలోని విద్యుత్ సర్కిల్‌లో ఆదివారం రాత్రి మద్యం తాగి దేవరకొండ అజయ్ ఒకరిపై కత్తితో దాడిచేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ కేసు నమోదు చేసి నిందితుడు దేవరకొండ అజయ్ కోసం గాలిస్తుండగా, రూరల్ మండలం ఆకుతోటపల్లి వద్ద ఉన్నారన్న సమాచారంతో అక్కడకు తన సిబ్బందితో వెళ్లిన సిఐ శ్రీకాంత్ యాదవ్‌పై దుండగుడు దేవరకొండ అజయ్ కత్తితో దాడి చేశాడు. సిఐ చేయికి తీవ్ర గాయమైంది. వెంటనే తేరుకుని నిందితుడు దేవరకొండ అజయ్‌పై రెండు రౌండ్ల కాల్పులు జరిపి నిందితుడుని అదుపులోకి తీసుకున్నాడు. అనంతరం నిందితుడితో పాటు సిఐ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకున్నారు.



# అందని ద్రాక్ష పిఎం సూర్యఘర్ యోజన

**గ్రామీణ ప్రజలపై నిబంధనల కొరఢా**

**పిఎం, సిఎం ప్రకటనలు ఉపన్యాసాలకే పరిమితమా?**

చంద్రగిరి, డిసెంబరు 22 ప్రభాతవార్త: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం నిరుపేదలకు అందని ద్రాక్షగా మిగిలిపోతున్నది. దేశ ప్రదాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోలార్ విద్యుత్‌పై అత్యంత చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారు. దేశ వ్యాప్తంగా సామాన్యులకు చెందిన కోటి గృహాలపై రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవడంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా ఈ పథకం వీలుకల్పించింది. అదేరీతిన ముఖ్యమంత్రి తన స్వగ్రామం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లిని యూనిట్‌గా తీసుకుని స్వర్ణ నారావారిపల్లి కార్యక్రమం (ఆరేపల్లి రంగంపేట నుండి భీమ వరం వరకు) ద్వారా ఇంటింటికీ ఉచితంగా సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు చర్యలు చేపట్టారు. ఆ మేరకు జిల్లా అధికారులు సైతం రేయింబవళ్ళు శ్రమించి దాదాపుగా లక్ష్య సాధనకు కృషి చేశారు.

సూర్యఘర్ పథకంపై ప్రభుత్వ ఆలోచనను పరిశీలిస్తే పేదలకు కనీసం నెలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు ఈ పథకం దోహదపడుతుంది. ఈ పథకం ద్వారా విద్యుత్ భారాన్ని గణనీయంగా తగ్గించుకుని సౌరశక్తి వినియోగాన్ని పెంచుకోవచ్చును. ఇటువంటి బృహత్తరమైన పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి కలిగిన నిరు పేదలను నిబంధనల కొరఢా వేధిస్తున్నది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామ కంఠం, డికెటికి చెందిన స్థలాలోనే ఇల్లు కట్టుకుని నివశిస్తుంటారు. ఇటువంటి వారు సోలార్ అమర్చుకోవాలంటే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తప్పనిసరి అంటున్నారు. అదే విధంగా గృహ యజమాని మరణించి నట్లయితే కుటుంబ సభ్యులు విద్యుత్ సర్వీస్‌ను మార్చుకునేందుకు సైతం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తప్పనిసరి అడుగుతున్నారు. వాస్తవానికి గ్రామకంఠం స్థలానికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం వున్నప్పటికీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని లబ్దిదారులు మిన్నకుండిపోతున్నారు. దీంతో ప్రదాన మంత్రి, ముఖ్యమంత్రి సోలార్ అమర్చుకోవడంపై చేస్తున్న ప్రకటనలు క్షేత్ర స్థాయికి చేరక ఉపన్యాసాలకే పరిమితమవుతున్నట్లు నిరుపేదలు వాపోతున్నారు. ఈ విషయమై తిరుపతి జిల్లా, చంద్రగిరి విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఏఏఓ) శివకుమార్‌ను వివరణగా గ్రామాలలో గ్రామకంఠం, డికెటి నివాసాలకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ లేనందున చేయడం లేదని స్పష్టం చేశారు. వాస్తవానికి ఆర్థికంగా స్థితి కలిగిన వారు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూసే పరిస్థితి లేదు. పేదలు మాత్రమే ప్రభుత్వం అందించే సబ్సిడీ కొరకు ఎదురుచూస్తారు. ఆ మేరకు ఎంతో కొంత ఆసక్తితో ముందుకు వస్తున్న నిరుపేదలకు ఎదురవుతున్న ఇటువంటి సాంకేతిక సమస్యలపై ప్రభుత్వమే తగిన నిర్ణయం తీసుకోవాల్సి వున్నది. అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలు నెరవేరగలవు.

# ఏడు సెకండరీ ఆసుపత్రుల్లో టిఫా స్కానింగ్ సౌకర్యం

**- గర్భస్థ శిశువుల్లోని లోపాల గుర్తింపునకు వీలు**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**




విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: గర్భిణిలు, శిశు సంరక్షణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్రంలోని 7 సెకండరీ ఆసుపత్రుల్లో టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటు లోకి తెచ్చింది. నర్సీ పట్నం, తుని, నందిగామ ఏరియా ఆసుపత్రుల్లో, ఒంగోలులోని ఎంసీహెచ్, పార్వతీపురం, తెనాలి, అనకాపల్లి జిల్లా ఆసుపత్రుల్లో టిఫా స్కానింగులను సిద్ధం చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రస్తుతం వాటి పనితీరును పరిశీలిస్తున్నా మని తెలిపారు. జనవరి 1నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులో వస్తాయని చెప్పారు. ఒక్కొక్క టిఫా స్కానింగ్ ఖరీదు రూ.30.48 లక్షల చొప్పున ఏడింటికి కలిపి రూ.2.13 కోట్ల వరకు వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. గర్భిణిల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎంపికచేసిన ఈ 7 ఆసుపత్రుల్లో 3 ఉత్తరాంధ్రలోనే ఉన్నాయి. దీనివల్ల గిరిజనలకు ఆధునిక వైద్య సేవలు మరింత అందుబాటులోనికి వచ్చినట్లయింది.

### గర్భిణిలకు తప్పిన అవస్థలు శిశువులకు పెరిగిన భరోసా

గర్భం దాల్చిన 1822 వారాల మధ్య శిశువు మెదడు, వెన్నెముక, గుండె, కాళ్లు, కడుపు, మావి, బొడ్డుతాడు వంటి వాటిని నిశితంగా పరిశీలించేందుకు, లోపాలు ఉంటే కనుగొనేందుకు ఈ టిఫా స్కానింగ్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఈ 7 టిఫా స్కాన్లవల్ల ప్రతినెలా 1,000 మంది గర్భిణిలు ప్రయోజనం పొందుతారని అంచనా. ప్రస్తుతం ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో మాత్రమే ఈ టిఫా సౌకర్యం ఉంది. దీనివల్ల దూర ప్రాంతాల గర్భిణిలు టిఫా స్కానింగ్ కోసం వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ఈ సేవలను ప్రైవేట్ ఆసుపత్రుల్లో పొందాలంటే సదరు ప్రాంతాల డిమాండ్ అనుసరించి, రూ.3,000 నుంచి రూ.4,000 వరకు వ్యయమవుతుంది. ఈ పరిస్థితుల్లో గర్భిణిల సమస్యలు దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం సెకండరీ ఆసుపత్రుల్లోనే ఈ సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది. తద్వారా ఆయా ప్రాంతాల గర్భిణిలకు వ్యయప్రయాసలు తగ్గుతాయని, ఆర్థిక భారం కూడా తగ్గుతుందని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు తెలిపారు.

### ప్రతి వంద మంది శిశువుల్లో ఒకరికి ఏదో ఒక లోపం

శిశువు గర్భంలో ఏ స్థితిలో ఉంది? ఉమ్మనీరు స్థితి వంటి వాటిని టిఫాతో గుర్తిస్తారు. అంతర్జాతీయ నివేదికలు, వైద్య నిపుణుల గణాంకాల ప్రకారం పుట్టిన శిశువుల్లో 7 శాతం లోపాలు ఉంటున్నాయి. ప్రతి వంద మందిలో ఏడుగురికి ఏదో ఒక లోపం ఉంటుందని అంచనా. లోపాలను టిఫా స్కాన్ల ద్వారా ముందుగానే గుర్తించేందుకు, అవసరమైన ఉన్నత వైద్యాన్ని తక్షణమే పొందేందుకు వెసులుబాటు ఏర్పడుతుందని చక్రధరబాబు వివరించారు.



# నరేగా పథకంలో కేంద్రం వాటా తగ్గింపు సమంజసం కాదు

**సిఎం చంద్రబాబుకు సిపిఐ రామకృష్ణ వినతిపత్రం**

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సమంజసం కాదని, దీనిపై కేంద్రంతో మాట్లాడి మహాత్మాగాంధీ పేరును కొనసాగించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావుతో పాటు రామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటి వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకానికి ఇచ్చే 90 శాతం నిధులను 60శాతానికి కేంద్రం కుదించిందని, 40శాతం నిధులను రాష్ట్రం భరించాలంటే ఎపి సహా పలు రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. అదేవిధంగా 100 నుంచి 125 రోజులకు పని దినాలు పెంచుతామని కేంద్రం చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు కుటుంబానికి సగటున 50 పని దినాలు కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటి వరకూ హక్కుగా ఉన్న ఈ చట్టంలో సవరణల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కష్టంగా మారుతుందని, వెంటనే సవరణలను వెనక్కి తీసుకునేలా కేంద్రంతో మాట్లాడాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# దుబాయ్‌లో క్రిస్మస్ వేడుకలు

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త: దుబాయ్‌లో తెలుగుదేశం పార్టీ అభిమానులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిధులుగా మంత్రి నిమ్మల రామానాయుడు; తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టి.డి. జనార్దన్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తెలుగు కుటుంబాల వారు పాల్గొన్న ఈ వేడుకలో ముందుగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఆ తర్వాత వక్తలు మాట్లాడారు. ప్రపంచ మానవాళికి క్రీస్తు అందించిన గొప్ప వరాలు ప్రేమ, కరుణ, క్షమ, శాంతి, సామరస్యం వంటి మహోన్నతమైన మానవీయ గుణాలని పేర్కొన్నారు.

# సచివాలయంలో పేలిన ఇన్నోవా కారు టైరు

సచివాలయం, డిసెంబరు 22 ప్రభాతవార్త: వెలగపూడి సచివాలయంలో కారు ప్రమాదం ఉద్యోగులు, సందర్శకులను ఉలికిపాటుకు గురిచేసింది. సచివాలయం అవుట్ గేటు నుంచి వేగంగా లోనికి దూసుకు వచ్చిన ఇన్నోవా కారు ప్రమాదానికి గురైంది. సచివాలయం గేటు లోపలికి రాగానే శబ్దంతోపాటు ముందు చక్రం ఒక్కసారిగా పేలింది. దీంతో భద్రతా సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. అదుపు తప్పిన కారు.. వేగంగా ముందుకు కదలి సమీపంలోని కియా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో చార్జింగ్ స్టేషన్ గోడ ధ్వంసమైంది. ఆ సమయంలో కియా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్‌లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. సిఆర్డీఏలో డైరెక్టర్‌గా ఉన్న ఆర్.గోపాలరెడ్డికి చెందని కారుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగినప్పుడు ఆయన కారులోనే ఉన్నారు. అద్దె డ్రైవర్ యార్లగడ్డ కళ్యాణ్ చక్రవర్తి కారును నడుపుతున్నట్లు గుర్తించారు. మార్గంలో సెక్యూరిటీ సిబ్బంది, సందర్శకులు ఎవరూ లేకపోవడం, ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని భద్రతా సిబ్బంది విచారిస్తున్నారు.



జగన్ బర్త్‌డే వేడుకల్లో వివాదాస్పద వ్యాఖ్యలు

# వైసిపి నేతల అరెస్ట్

బ్రహ్మసముద్రం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలలో భాగంగా జగన్‌మోహన్ రెడ్డి ఫ్లెక్సీ ముందు పొట్టేలు కొట్టి జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసి రఫ్ఫా రఫ్ఫా నరుకుతాం ఫోటోలు వీడియోలను సామాజిక మాధ్యమాలలో పంపడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీడియోలో పోస్టులు పంపిన వ్యక్తులను బ్రహ్మసముద్రం ఎస్ఐ నరేంద్ర కుమార్ ఆదివారం అర్ధరాత్రి బొమ్మగానిపల్లి సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి పలువురు కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. అటు పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బలగాలను మోహరించారు. పరిస్థితి చేయిదాటి పోకుండా ఉండేలా అరెస్టు చేసిన నేతలను కళ్యాణదుర్గం డిఎస్పీ ఆఫీస్‌కు తరలించారు. స్టేషన్ బెయిల్ ఇప్పిస్తామని చెప్పిన పోలీసులపై కుటుంబ సభ్యులు కార్యకర్తలు మండిపడ్డారు.



# కేజీ మామిడికి రూ.8 ఇవ్వాల్సిందే

**కలెక్టరేట్ ఎదుట మామిడి రైతుల ధర్నా**

చిత్తూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త: ఈ సీజన్‌లో పల్ప్ ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసిన రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీకి రూ.8 చెల్లించాల్సిందేనని మామిడి రైతులు డిమాండ్ చేశారు. మామిడి రైతులకు ఫ్యాక్టరీల ఈ సీజన్‌లో సరఫరా చేసిన మామిడి కాయలకు రైతులకు కేజీకి ఇవ్వాల్సిన రూ.8 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట మామిడి రైతులు సోమవారం మామిడి రైతుల సంఘం అధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా మామిడి రైతులు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళీలు మాట్లాడుతూ ఫ్యాక్టరీలు మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలకు రైతులు మామిడి సరఫరా చేసి ఏడు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటికీ రైతులకు ఫ్యాక్టరీలు చెల్లింపులు చేయకపోవడం దారుణమన్నారు. మామిడి రైతులు మళ్ళీ సీజన్‌కు పెట్టుబడులు పెట్టాల్సిన సమయంలో వారి వద్ద డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని, సత్వరం రైతులకు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న 40 ఫ్యాక్టరీల వైపా లేక జిల్లాలోని 40 వేల మామిడి రైతుల వైపా! తేల్చుకోవాలని అల్టిమేటంం జారీ చేశారు. కొన్ని ఫ్యాక్టరీలు ఇప్పటి వరకు కేజీపై రూ.2, రూ.3, రూ.4, రూ.5, రూ.6 రైతులకు చెల్లించాయని, మిగిలిన మొత్తంను సైతం సత్వరం చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న సంవత్సరంలో మే నెలలోనే పల్ప్ ఫ్యాక్టరీలు ప్రారంభించాలని, టేబుల్ రకాల కాయలు రైతులు నేరుగా విక్రయించుకోవడానికి ప్రభుత్వం పట్టణాల్లో ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గుజ్జు పరిశ్రమల వద్ద నిల్వ వున్న మామిడి పల్ప్‌ను టిటిడి దేవస్థానం, పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తే పల్ప్ ఫ్యాక్టరీ యాజమాన్యాల వద్ద వున్న పల్ప్ అమ్ముడు పోతుందని దీనికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో పలుమార్లు మామిడి రైతుల సమస్యలపై కలెక్టర్‌తో చర్చలు జరిపినా సమస్యలు పరిష్కరించుకోకపోవడం దారుణహన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామానాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఓబుల్ రాజు, జానపద వృత్తి కళాకారుల సంఘ అధ్యక్షులు కెఎస్ రామచంద్రన్, సంజీవరెడ్డి, ఉమాపతినాయుడు, మోహన్‌రెడ్డి, త్యాగరాజులు, పెద్ద ఎత్తున మామిడి రైతులు పాల్గొన్నారు. అనంతరం మామిడి రైతు సంఘ నాయకులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

### మామిడి రైతులకు రూ.146.84 కోట్ల సబ్సిడీ జమ: కలెక్టర్ సుమిత్‌కుమార్

మామిడి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 31,929 మంది మామిడి రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.146.84 కోట్ల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీని జమ చేసిందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం మామిడి రైతులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి తమకు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీపై చెల్లించాల్సిన రూ.8 చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, జిల్లాలో మామిడి బోర్డు ఏర్పాటుకు సిఎం నారా చంద్రబాబునాయుడు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. జిల్లాలో తోతాపురి మామిడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన రైతు నాయకుల్లో మురళీ, విశ్వేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు వున్నారు.



## కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు ఘనస్వాగతం

భీమవరం, డిసెంబరు 22 ప్రభాతవార్త: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం భీమవరంలో అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో పాల్గొని, ఉండి బైపాస్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. హెలిపాడ్‌కు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజుతో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా పద్మ శ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయ్యీమ్ అస్మి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతా రామలక్ష్మి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, టిడిపి నాయకుడు మెంటే పార్థసారథి, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## లక్ష్యాలను సాధించుకునే శక్తి యువతలోనే

### - రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం, డిసెంబరు 22 ప్రభాతవార్త: అత్యున్నత శిఖరాలను అధిరోహించగల శక్తి మీలోనూ ఉందని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన "జాతీయ గణిత దినోత్సవం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... శారీరక శ్రమ కంటే మేధస్సుకు చాలా విలువ ఉందని పేర్కొన్నారు. ప్రపంచం ఖగోళ శాస్త్రాన్ని తెలుసుకోక ముందే ఆర్యభట్టు చూడగలిగారన్నారు. చిన్నచిన్న పనులు చేస్తూ జీవనం సాగించిన పలువురు వారికున్న తెలివితేటలను అందులోనే కేంద్రీకరించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డవారు ఉన్నారు. కేవలం ఐదు, పది సంవత్సరాలలోనే వేలకోట్ల ధనాన్ని ఆర్జించిన వ్యక్తులు మన ముందు ఉన్నారున్నారు. అలాంటి వారి జీవన విధానాన్ని, గమనాన్ని, పడ్డ కష్టాన్ని అధ్యయనం చేయడం వల్ల అనేక విషయాలు తెలుసు కోవచ్చున్నారు. నేడు ఇంటర్నెట్ సేవలు అనేకచోట్ల అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా వారి గురించి తెలుసుకోవడానికి, అధ్యయనం చేయడానికి వీలవుతుందన్నారు. వారు అంత గొప్పగా ఎలా ఎదగగలిగారన్నది వారి జీవిత చరిత్రను చదవగలిగితే స్ఫూర్తి పొందటానికి వీలవుతుందన్నారు. మన వేదాల్లో సాధారణ భాష లేకపోవడం వల్ల అందులోని చాలా విషయాలను అవగాహన చేసుకోలేకపోతున్నామన్నారు. కానీ వారు సాధించిన విజయాలన్నీ అక్షరబద్ధమై ఉన్నాయన్నారు. ఎందులో రాణించగలమో ప్రతి ఒక్కరూ నిర్ధారించుకొని ఆ విషయంపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చునీ విశదీకరించారు. అందులోనే మరింత లోతైన అధ్యయనం చేయడం వల్ల మరిన్ని అద్భుతాలు సాధించవచ్చని కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## విజయవాడలో జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ప్రారంభమైంది. సోమవారం చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 78వ జాతీయ అంతర్ రాష్ట్ర, 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విజయవాడలో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లు జరగడం గర్వకారణమన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం జాతీయ-అంతర్జాతీయ పోటీలకు అనుకూలంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ఆధునీకరణ చేశామన్నారు. యోనెక్స్ సన్రైజ్ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లు యువ క్రీడాకారులకు మంచి వేదిక అని చెప్పుకొచ్చారు. పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ వంటి స్టార్ షట్లర్ల పాల్గొనడం యువతకు ప్రేరణ అని తెలిపారు. రాష్ట్రంలోని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శాప్ చైర్మన్ రవి నాయుడు, స్వచ్ఛంద్రా కార్పొరేషన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.సింధు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ ఉత్సవాలు

● తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహణ: మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



సచివాలయం, డిసెంబరు 22 ప్రభాతవార్త: తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా కూటమి ప్రభుత్వం విజయవాడ వేదికగా జనవరి 8నుంచి 10వ తేది వరకు ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం పేరిట వినూత్న సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసిందని పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయం 4వ బ్లాక్‌లోని పబ్లిసిటీ సెల్ విభాగంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, ఏపిటివి సీఈవో, ఏపిటిడిసి ఎండి అమ్రపాలి కాట, టీమ్‌వర్క్ ఆర్ట్స్ కంపెనీ ప్రొడ్యూసర్ శ్యామ్‌తో కలసి ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం పై పలు అంశాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు టీమ్ వర్క్ ఆర్ట్స్ సంయుక్తాధ్వర్యంలో 2026 జనవరి 8నుంచి 10వరకు మూడురోజుల పాటు విజయవాడలోని కృష్ణానది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్, భవాని ఐలాండ్‌లలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. రాష్ట్రంలోని సుసంపన్నమైన కథా సాంప్రదాయాలు, సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలను ఘనంగా చాటాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల దార్శనికతలో భాగంగా ఈ ఉత్సవం రూపుదిద్దుకుందన్నారు. సినిమా, సాహిత్యం, సంగీతం, నాటకరంగం, సాంస్కృతిక చర్చలను ఒకే బహిరంగ వేదికపైకి తెచ్చి ఆంధ్రప్రదేశ్‌ను సాంస్కృతిక మార్పిడికి, కళాత్మక భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా అమరావతి ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఆవకాయ మంచి వేదిక

విజయవాడ ఒక గొప్ప సాంస్కృతిక గమ్యస్థానంగా ఎదగడానికి, అలాగే రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఈ ఉత్సవం ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి పాత్రికేయులను ఆహ్వానించారు. పాత్రికేయులు తమ పాత్రికేక వృత్తి పరిణామ క్రమాన్ని కార్యక్రమంలో తెలియజేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో కళలను నిర్లక్ష్యం చేశారని, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కళా, సాంస్కృతిక రంగాలకు పునరుజ్జీవం కల్పించిందని అన్నారు.

### దీర్ఘకాలిక పర్యాటక లక్ష్యాలకు దోహదం

బహుళ కళారూపాలను బహిరంగ ప్రదేశాలతో మరియు ప్రజా భాగస్వామ్యంతో అనుసంధానించే సమగ్ర సాంస్కృతిక చౌరవగా "ఆవకాయ"ను తీర్చిదిద్దామని పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. నదీ తీర ప్రాంతాల్లో విస్తరించి ఉన్న ఈ కార్యక్రమం చర్చలు, ప్రదర్శనలు, అభ్యాసాలను అందరికీ అందుబాటులో ఉండేలా చేస్తుందన్నారు. సమకాలీన సృజనాత్మకతను పెంపొందించడానికి, దీర్ఘకాలిక పర్యాటక లక్ష్యాలకు అనుగుణంగా స్థిరమైన సాంస్కృతిక వ్యవస్థను నిర్మించడానికి ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. జనవరిలో గండికోట, అరకు, విశాఖ, ఫ్లెమింగో ఉత్సవ్‌లను నిర్వహిస్తామన్నారు.

### పర్యాటక రంగాన్ని బలోపేతంకు ఆవకాయ్ దోహదం

సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలతో కూడిన బహుముఖ కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్ యొక్క సాంస్కృతిక, సృజనాత్మక బలాన్ని ప్రదర్శించడానికి "ఆవకాయ" రూపొందించబడిందని ఏపిటిడిసి ఎండి అమ్రపాలి అన్నారు. ఈ సాంస్కృతిక అనుభవాలు పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా నేటి తరం ప్రేక్షకులకు కూడా ఎంతో ఆసక్తిని కలిగిస్తాయన్నారు.

### ఏపి సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించేలా...నిర్వహణ

ఆవకాయ ఉత్సవం ఈ ప్రాంతపు ఆలోచనలు, కథలు మరియు ప్రదర్శనలను ఒకచోట చేర్చే ఒక బహిరంగ సాంస్కృతిక వేదిక అని టీమ్ వర్క్స్ ఆర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కె.రాయ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించే వాతావరణంలో సినిమా,సాహిత్యం మరియు కళలను జరుపుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అన్నారు. ఆవకాయ ఉత్సవాన్ని సాకారం చేయడంలో ఏపి ప్రభుత్వం మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి

లేని సమస్యను ప్రభుత్వం సృష్టిస్తోంది

వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి



కలువాయి (నెల్లూరు), డిసెంబరు 22 ప్రభాత వార్త: రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఉన్న సమస్యను పరిష్కరించడం మాని లేని సమస్యలను సృష్టించి ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితులను తీసుకొని వస్తుందని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం కలువాయిలో చేపట్టిన సేవ్ కలువాయి, తిరుపతి జిల్లా వద్దు, నెల్లూరు జిల్లా ముద్దు అనే నినాదంతో పెద్దఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలువాయి జడ్‌పిటిసి బుల గాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, పార్టీశ్రేణులు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకాణి గోవర్ధన్‌రెడ్డితోపాటు జడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతు తరతరాలుగా నెల్లూరు జిల్లాతో అనుబంధ సంబందాలుగా ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో మారుస్తు వచ్చిన గెజిట్ ప్రజలకు తీవ్ర అభ్యంతరంగా ఉందన్నారు. కలువాయి మండలం తిరుపతి జిల్లాలో కలిస్తే స్థానిక ప్రజలు పడే ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. ఈ విషయంపై ప్రజలకు అన్యాయం జరుగుతున్నా కూటమి పార్టీ నేతలు మౌనం వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు వ్యతిరేఖిస్తున్న పట్టించుకోకుండా చంద్రబాబు సొంత పార్టీ నేతలకు నోరు మెదపకూడదని ఆదేశాలు ఇచ్చారని మొండిగా వ్యవహరించి కలువాయిని తిరుపతి జిల్లాలో కలిపితే పోలీసు తూటాలకు సైతం ఎదురు వెళ్ళి కలువాయి మండల ప్రజల ఆకాంక్షలకు అణుగుణంగా పోరాటం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతామని చంద్రబాబు ఎన్నికలలో ప్రజలకు పదేపదే హామిఇచ్చారు. అది ఏమైందని నిలదీశారు. ఎన్నికల తరువాత నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతిలో కలిపేందుకు మండలంలోని ప్రజల ఎటువంటి అభిప్రాయం లేకుండా నిర్ణయం తీసుకోవడం ఏమిటని అన్నారు. చంద్రబాబు ప్రజాసమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని తీవ్ర విమర్శలు చేశారు. రాంకుమార్ రెడ్డి మాట్లా డుతూ జిల్లాల పునర్విభజన చేసే సమయంలో నియోజకర్గ పరిధిలోని సైదాపురం, రాపూరు మండలాలను గూడూరు డివిజన్‌లో ఉంచాలని కోరారు. కలువాయి మండలాన్ని ప్రజా సేకరణ మేరకు నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పంగా పెంచల నరసారెడ్డి, పలు గ్రామల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల అర్జీలు వేగంగా పరిష్కరించాలి

### - ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 22 ప్రభాతవార్త: ప్రజావేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఇళ్ళస్థలాలు, ఇళ్ళు మంజూరు చేయాలని, పెన్షన్‌లు, రెవెన్యూ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అర్జీలు అందచేసారు. మొత్తం 229 అర్జీలు రాగా వాటిని సంబందిత అధికారులకు పంపించి వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టి సత్వరమే పరష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి. ఎస్.ఇలక్కియ, డిఆర్వో నరసింహం, జడ్‌పి సిఇఓ కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్‌సెల్‌ను కలెక్టర సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళ లకు అందుబాటులో ఉన్న వివిధ వనరులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రచార సామాగ్రిని లక్ష్మీశా పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యుల పరిశ్రమల్లో ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్ళను తిలకించారు. డిఆర్‌డిఏ పిడి నాంచారరావు, స్వయం సహాయకసంఘాల మహిళలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పెండింగ్ అప్లికేషన్‌లు పరిష్కరించిన రాష్ట్ర బార్ కౌన్సిల్

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త: న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ కమిటీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న న్యాయవాదులకు సంబంధించిన డెత్ బెనిఫిట్‌ల కోసం నామినీలు ధరఖాస్తు చేసిన దరఖాస్తులతో పాటు, మెడికల్ గ్రౌండ్స్ క్రింద ఆర్థిక సహాయం కోసం న్యాయవాదులు దాఖలు చేసుకున్న అప్లికేషన్లతో పాటు, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ల కోసం న్యాయవాదులు దాఖలు చేసుకున్న ధరఖాస్తులను కూడ కమిటీ పరిష్కరించింది. ఈ సమావేశంలో వెల్ఫేర్ ఫండ్ కమిటీకి సంబంధించి బార్ కౌన్సిల్ మెంబర్లైన ముప్పాళ్ళ సుబ్బారావు, పి,నర్సింగరావులతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తరపున, లా డిపార్ట్‌మెంటు తరపున ప్రతినిధులు పాల్గొన్నారు. కమిటీ ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను పరిష్కరించింది. మృతిచెందిన న్యాయవాదుల కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం కింద 54 మందికి 3కోట్ల51 లక్షలు, మెడికల్ గ్రౌండ్స్ కింద ఆర్థిక సహాయం కోరుతూ దాఖలైన 137 మంది న్యాయవాదులకు రూ.కోటి 90 లక్షల 60 వేలు, ఏడుగురు న్యాయవాదులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద రూ.19లక్షల20వేలను మంజూరు చేస్తూ కమిటీ నిర్ణయం తీసుకుంది.

## గో మాంసం అక్రమ రవాణా కేసు ముగ్గురి అరెస్ట్

### - మిగతా నిందితుల కోసం గాలింపు

### - పట్టుబడిన మాంసం పూడ్చివేత



ఆనందపురం, డిసెంబరు 22 ప్రభాతవార్త: గోవులను వధించి వాటి మాంసాన్ని అక్రమంగా ఇతర దేశాలకు తరలిస్తున్నారనే సమాచారంపై విచారణ జరిపిన ఆనందపురం పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచిన గో మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిసిపీ1(శాంతి భద్రతలు) విఎన్ మణికంఠ చందోలు కేసుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. గోవులను అక్రమంగా వధించి వాటి యొక్క మాంసాన్ని అక్రమంగా ఇతర దేశాలకు తరలిస్తున్నారు అనే సమాచారంపై దేశవ్యాప్తంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ అధికారులు ఇటీవల దేశంలోని కలకత్తా, గుజరాత్, విశాఖపట్నం తదితర పోర్టులలో తనిఖీ చేసి గోవు మాంసాన్ని సీజ్ చేశారని వివరించారు. అదే సమయంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులకు పలు ఫిర్యాదులు రావటంతో తమ పోలీసులు, రాష్ట్రవిజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్ కు వెళ్లి అక్కడ ఉన్న మాంసాన్ని తనిఖీ చేశారని చెప్పారు. అక్కడ ఉన్నది గేదె మాంసం అని మిస్టర్ ఓవర్ సీస్ కంపెనీ వారు విదేశాలకు ఎగుమతి చేయడానికి తమ కంపెనీలో నిల్వ చేసారని అక్కడ సిబ్బంది చెప్పినప్పటికీ అనుమానం వచ్చి 6 శాంపిల్స్‌ను హైదరాబాద్‌కు పంపగా అందులో 3 సాంపిల్స్‌లో 87,945 కిలోల ఆవు మాంసం గాను, 2 సాంపిల్స్‌లో 37,656 కిలోల ఎద్దు మాంసం గాను, 1 శాంపిల్ 18,720 కిలోల గేదె మాంసం గాను బయట పడిందన్నారు. ప్రాథమికంగా పరీక్షకు పంపిన మాంసంలో ఎక్కువ భాగం ఆవు మాంసం ఉన్నట్టు తేలడంతో ఆవులను చంపడం చట్టరీత్యానేరం కావడంతో ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా అక్రమంగా నిల్వ చేసిన 1,89,737 కిలోల మాంసం సీజ్ చేసామని వివరించారు. విచారణలో భాగంగా మిస్టర్ ఓవర్ సీస్ కంపెనీ ఎండి ఫరాన్‌ను అరెస్టు చేసి విచారించగా ఆవు మాంసం ఇతర దేశాలకు ఎగుమతిచేయడంలో పెద్ద రాకెట్ ఉన్నట్టు గుర్తించామన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించగా దర్యాప్తు అధికారి అయిన ఆనందపురం సిఐ వాసునాయుడు ప్రధాన నిందితులలో ఒకరు అయిన మన్సూర్ అలీ (గోవు మాంసం సరఫరాదారు)ని లోనివాలాలో అరెస్టు చేయగా తదుపరి దర్యాప్తు కోసం కోర్టు ఉత్తర్వులతో పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. రషీద్ ఖురేషి అనే మరో నిందితుడిని ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌లో అరెస్ట్ చేసామని తెలిపారు. ఆవు మాంసాన్ని గేదె మాంసంగా చూపి దానిని అమ్ముకునేందుకు తప్పుడు ఇన్వాయిస్లు ఈవే బిల్లులు, హెల్త్ సర్టిఫికెట్‌లను అక్రమంగా తయారుచేసినట్టు గుర్తించామని చెప్పారు. 189 టన్నుల అక్రమ మాంసాన్ని ధ్వంసం చేయడానికి కోర్టులో పిటిషన్ వేయగా అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ ఎస్. అప్పలరాజు, ఎస్ఐ హారీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోటెత్తుతున్న అయ్యప్ప భక్తులు

### శబరిమలలో మండల పూజలు.. యాత్రికులకు మార్గదర్శకాలు జారీ



విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: మండల పూజలు సమీపిస్తున్న నేపథ్యం లో శబరిమలకు వచ్చే భక్తుల రాక అనూహ్యంగా పెరుగు తోంది. నీలక్కల్, పులిమేడు మార్గాల ద్వారా ఇప్పటికే 27 లక్షల కుపైగా భక్తులు అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకు న్నారు. రానున్న రోజుల్లో ఈ రద్దీ మరింత పెరిగే అవకాశ ముండటంతో, భక్తుల భద్రత, రద్దీ నియంత్రణ కొరకు పథనంతిట్ట జిల్లా పోలీస్ కార్యాలయం పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

### పులిమేడు అటవీ మార్గం

పులిమేడు అటవీ మార్గం సుమారు 16 కిలోమీటర్లు పొడవు కలిగి... కఠినమైన అటవీ ప్రాంతం గుండా సాగుతుంది. ఈ మార్గంలో తక్షణ వైద్య సదుపాయాలు లేవు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు, చిన్న పిల్లలతో వచ్చే భక్తులు ఈ మార్గం ద్వారా అయ్యప్ప సన్నిధానానికి వెళ్ళేందుకు ప్రయత్నించవద్దు. సంపూర్ణ శారీరక దృఢత్వం ఉన్న యాత్రికులే ఈ మార్గాన్ని ఎంచుకోవాలి. వంది పెరియార్ సత్రం ద్వారా పులి మేడు అటవీ మార్గంలోకి రోజుకు 1,000 మంది భక్తులకే అనుమతి ఉంటుంది. వర్చువల్ క్యూ బుకింగ్ లేకుండా సంప్రదాయ అటవీ మార్గాల ద్వారా అయ్యప్పస్వామి దర్శనా నికి వెళ్లేందుకు ప్రయత్నించ వద్దు. అనధికార, అనుమతిలేని ప్రవేశాలు యాత్రికులకు ప్రమాదకరమని పోలీసుశాఖ సూచనలు జారీ చేసింది.

### ఎరుమేలి మార్గంపై వదంతులు

ఎరుమేలి సంప్రదాయ అటవీ మార్గం ద్వారా వచ్చే వారికి ప్రత్యేక దర్శన పాస్‌లు ఇస్తున్నారన్న ప్రచారం అవాస్తవం. ప్రస్తుతం ఈ మార్గంలో ఎలాంటి ప్రత్యేక పాస్‌లు జారీ చేయడం లేదని పోలీసు శాఖ స్పష్టం చేసింది.

### బుకింగ్ లేని భక్తులకు సూచన

ముందస్తు వర్చువల్ క్యూ బుకింగ్ లేని భక్తులు ముందుగా నీలక్కల్‌కు చేరుకోవాలి. అక్కడి అధికారిక హెల్ప్‌డెస్క్‌లలో వర్చువల్ క్యూ/స్పాట్ బుకింగ్ పొందిన అనంతరమే పంబకు వెళ్లాలి. చెల్లుబాటు అయ్యే బుకింగ్ లేకుండా ముందుకు సాగితే రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తుతాయని పోలీ టసు శాఖ విజ్ఞప్తి చేసింది.. యాత్రీకులు పోలీస్ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించి, శబరిమల యాత్రను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సహ కరించాలని పోలీస్ విజ్ఞప్తి చేసింది.

## జనవరి 2 నుండి ఆరుద్ర నక్షత్ర ఉత్సవాలు



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 22 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో జనవరి 2 నుండి ఆరుద్ర నక్షత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇఓ వికె శీనానాయక్ తెలిపారు. 2వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వార్లకు మంగళస్నానాలు, వధూవరులుగా అలంకరణ, సాయంత్రం 4 గంటకు అంకురార్పణ, మంటపారాధన, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం, 3వ తేదీ ఉదయం 8 గంటలకు మూలమంత్ర హవనములు, బలిహరణ, ఔపోసన, మంటపపూజలు, సాయంత్రం 4.30 గంటలకు మూలమంత్ర హవనాలు, బలిహరణ, ఔపోసన, మంటపపూజలు, రాత్రి 6 గంటలకు శ్రీ శివకామసుందరీ సమేత నటజార స్వామివారి దివ్య లీలా కళ్యాణోత్సవ క్రతువు, రాత్రి 10 గంటలకు శ్రీ నటరాజస్వామి వారికి ఆర్ద్రోత్సవము (అభిషేకం, అన్నాభిషేకం), 4వ తేదీ ఉదయం 4 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, అనంతరం మూలమంత్ర హవనం, మంటప పూజలు, బలిహరణ, 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిసామన్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొనే వారు ఉభయరుసుము రు.1000లతో (ఇరువురికి) ప్రవేశం వుంటుందని, శేషవస్త్రం, రవికముక్క, శ్రీ చక్రలడ్డూ అందిస్తామని ఇఓ తెలిపారు.

### దుర్గమ్మవారి ఆలయంలో సేవకులకు ఆహ్వానం

దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ అమ్మవారి సేవచేయాలనుకునే సేవకులకు సదవకాశం కల్పిస్తామని దెవస్థానం వెబ్సైట్లో (హెచ్‌టిటిపిఎస్.// దుర్గమల్లేశ్వరస్వామి.కాం) సేవకులు నమోదు చేసుకోవాలని ఇఓ వికె శీనానాయక్ తెలిపారు. సేవకులు అన్నప్రసాద వడ్డన, మంచినీరు పంపిణీ, ఆన్లైన్ సేవలపై భక్తులకు అవగాహన కల్పించడం, ప్రధాన ఆలయం, ఉపాలయాల్లో క్యూలైన్లు క్రమబద్ధీకరించడం తదితర సేవల్లో పాల్గొనవచ్చన్నారు.

### భక్తులు విరాళాలు:

శ్రీ అమ్మవారి ఆలయంలో జరిగ్నే ఉచిత అన్నప్రసాద వితరణ నిమిత్తం రు.1లక్షను విరాళంగా విజయవాడకు చెందిన ఎం రవీంధ్రనాథ్ తమ కుటుంబసభ్యులతో కలిసి విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొం టోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### దుర్గమ్మవారి సేవలో పివి సింధు

శ్రీ దుర్గమ్మవారిని సోమవారం బాడ్మింటన్ స్టార్ పివి సింధు దర్శించుకున్నారు. పంచహారతులలో సింధు పాల్గొన్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఓ వికె శీనానాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



# టీమిండియా 'వైస్'కు బ్రేక్



## గిల్ కెరీర్‌కు పెద్ద సవాల్

### పేలవ ఫామ్, స్ట్రైక్ రేట్ సమస్య

**న్యూఢిల్లీ:** టి20 వరల్డ్ కప్ 2026 కోసం ప్రకటించిన భారత జట్టులో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేరు లేకపోవడం సంచలన మైంది. భవిష్యత్తు సూపర్ స్టార్‌గా, టీమిండియా కాబోయే కెప్టెన్‌గా భావించిన గిల్‌ను కనీసం రిజర్వ్ ఆటగాడిగా కూడా పరిగణించక పోవడం వెనుక ఉన్న పరిణామాలను విశ్లేషిస్తే పలు ఆసక్తికర విషయాలు కనిపిస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ జోడీ టీమ్ కాంబినేషన్ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పక్కా వ్యూహంతోనే గిల్‌ను పక్కన పెట్టారనేది స్పష్టమవుతోంది. గిల్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించి, ఆ బాధ్యతలను అక్షర్ పటేల్‌కు అప్పగించడం ద్వారా బిసిసిఐ ఒక స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చింది. జట్టులో ఆల్ రౌండ్ సామర్థంఉన్న ఆటగాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ నిర్ణయం చెబుతోంది. అక్షర్ బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్‌లోనూ అదనపు బలాన్ని ఇస్తాడు. ఒక స్పెషలిస్ట్ బ్యాటర్ కంటే మ్యాచ్ విన్నర్‌గానిలిచే ఆల్‌రౌండర్లే టి20 ఫార్మాట్‌కు అవసరమని సెలెక్టర్లు గట్టిగా నమ్మడమే గిల్ పక్కన పెట్టబడటానికి అసలు కారణం. గత 15 అంతర్జాతీయ టీ20ల్లో గిల్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. కేవలం 291 పరుగులు మాత్రమే చేయడం, అందులోనూ ఒక్క ఫిఫ్టీ కూడా లేకపోవడం సెలెక్టర్ల నమ్మకాన్ని దెబ్బతీసింది. ముఖ్యంగా సౌతాఫ్రికా వంటి కీలక సిరీస్‌లో విఫలం కావడం అతని అవకాశాలను దెబ్బతీసింది. ఆధునిక టి20 క్రికెట్‌లో ఓపెనర్లు పవర్‌ప్లేను గరిష్టంగా ఉపయోగించుకోవాల్సి ఉండగా, గిల్ ఇన్నింగ్స్ ఆరంభంలో నెమ్మదిగా ఆడుతున్నాడనే విమర్శలు ఉన్నాయి. ఇక టీమిండియాకు అటాకింగ్ బ్యాటర్ల అవసరం అనేది వెల్లడైంది. 2026 ప్రపంచకప్ వేదికలైన భారత్, శ్రీలంకలోని పిచ్‌లు టోర్నమెంట్ సాగుతున్న కొద్దీ నెమ్మదించే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇన్నింగ్స్ ఆరంభం నుంచే బౌలర్లపై విరుచుకుపడే బ్యాటర్లు కావాలని భావిస్తోంది. గిల్ క్లాసిక్ ఆటతీరుకంటే, అభిషేక్ శర్మ వంటి విధ్వంసక ఓపెనర్లు లేదా స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే సంజూ శామ్సన్ వంటి ఆటగాళ్లు జట్టుకు ఎక్కువ ప్రయోజనకరమని సెలెక్షన్ కమిటీ భావించింది. టాప్ ఆర్డర్‌లోనే వికెట్ కీపింగ్ చేయగలిగే సంజూ, ఇషాన్ కిషన్‌ఉంటే, లోయర్ ఆర్డర్‌లో రింకూసింగ్ వంటి స్పెషలిస్ట్ ఫినిషర్‌కు చోటు కల్పించడం ఈజీ అవుతుంది. రింకూ సింగ్ రాకతో బ్యాటింగ్ డెప్త్ పెరగడం కోసం ఒక టాప్ ఆర్డర్ బ్యాటర్‌ను తగ్గించాల్సి రావడం గిల్‌కు ప్రతికూలంగా మారింది. ఈ నిర్ణయం శుభ్‌మన్ గిల్ కెరీర్‌కు ఒక పెద్ద సవాల్ వంటిది. మళ్లీ తన ఫామ్‌ను నిరూపించు కుని జట్టులోకి రావాలంటే దేశీవాళీ, ఐపిఎల్ ప్రదర్శనలపై ఆధారపడాల్సి ఉంటుంది.

ఆట



## ఆసియా టూర్ ఫైనల్‌లో..

# గోల్ఫ్ రన్నరప్‌గా శౌర్య

**న్యూఢిల్లీ:** ఆసియా టూర్ క్వాలిఫైయింగ్ ఫైనల్ స్టేజ్‌లో భారత్‌కు చెందిన 22 ఏళ్ల రైజింగ్ స్టార్ శౌర్య భట్టాచార్య రన్నరప్‌గా నిలిచి 2026 ఆసియా టూర్ సీజన్‌కు ఆడే హక్కులను పొందాడు. చివరి రౌండ్‌ను ఒక షాట్ ఆధిక్యంతో ప్రారంభించిన శౌర్య ఆఖరి 7 హోల్స్‌లో మూడింటిలో బోగీలను పడగొట్టే ముందు అగ్రస్థానం కోసం గట్టి పోటీ పడ్డాడు. గోల్ఫ్ క్లబ్‌లో సోమవారం జరిగిన ఐదు రౌండ్ల మొత్తం 16-అండర్-పార్‌తో విజయాన్ని సాధించిన చైనాకు చెందిన లిన్ యుక్సిన్ కంటే ముగింపు రౌండ్ 72 అతనికి ఒక స్ట్రోక్ దూరంలో ఉంది. రెండుసార్లు ఆసియాపసిఫిక్ అమెచ్యూర్ ఛాంపియన్ అయిన లిన్, 67తో భట్టాచార్యను ఓడించి, 15-అండర్ వద్ద ముగించాడు. అగ్రస్థానంలో టై కావడానికి పార్‌ఫోర్ 18వ స్థానంలో పార్ అవసరం కావడంతో శౌర్య హోల్‌ను బోగ్ చేసి రెండవ స్థానానికి సరిపెట్టుకున్నాడు. మరో ముగ్గురు భారత్ ఆటగాళ్లు టాప్ 35లో నిలిచి ఆసియా టూర్ కార్డులను కైవసం చేసుకున్నారు. రషీద్ ఖాన్ 68 స్కోరుతో 7అండర్‌లో టై 15వ స్థానంలో నిలవగా, అజీతేష్ సంధు చివరి రౌండ్ 67తో దూసుకెళ్లి 6అండర్‌లో టై 19వ స్థానంలో ముగించాడు. 5అండర్‌లో టై అయిన 12 మంది ఆటగాళ్లతో జరిగిన ఐదుహోల్ ప్లేఆఫ్ తర్వాత శుభం జగ్లాన్ తుది కార్డును పొందాడు. ఖలీన్ జోషి తృటిలో ఈ రేసును కోల్పోయారు. ఫైనల్ హోల్‌ను బోగీ చేసిన తర్వాత 4అండర్ వద్ద ముగించారు. కార్తీక్ సింగ్ (74), హనీ బైసోయా (78) టై57వ, ఎస్ చిక్కరంగప్ప (73) టై64వ స్థానంలో నిలిచారు, ముగ్గురూ పరిమిత హోదాను పొందారు.


## విజయ్ హజారే ట్రోఫీ జట్టులో..

# గిల్, అర్ష్‌దీప్, అభిషేక్‌కు చోటు



**న్యూఢిల్లీ:** భారత ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ మరియు అభిషేక్ శర్మ, పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు, పంజాబ్ 18 మందితో కూడిన విజయ్ హజారే ట్రోఫీ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ ముగ్గురితో పాటు, జట్టులో ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నమన్ ధీర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, సన్వీర్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, గుర్నూర్ బ్రార్ మరియు క్రిష్ భగత్ కూడా ఉన్నారు. గత సీజన్‌లో క్వార్టర్ ఫైనలిస్టులుగా నిలిచిన పంజాబ్, ఎలైట్ గ్రూప్ సిలో ఉంది. ఈ నెల 24న మహారాష్ట్రతో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. జైపూర్‌లో ఏడు లీగ్ మ్యాచ్‌లను ఆడుతుంది. లీగ్‌దశ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తాయి. అయితే, గిల్, అభిషేక్ మరియు అర్ష్‌దీప్‌ల లభ్యత అస్పష్టంగానే ఉంది, ఎందుకంటే జనవరి 11 నుండి న్యూజిలాండ్‌తో భారత్ మూడు వన్డేలు, ఆ తర్వాత జనవరి 21 నుండి ఐదు టీ20లు ఆడనుంది. టీ20 ప్రపంచ కప్, న్యూజిలాండ్ టీ20 ల కోసం జట్టు నుండి తొలగించబడిన శుభమాన్ గిల్ ఒడిఐ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు, అభిషేక్ మరియు అర్ష్‌దీప్ టీ20 జట్టులో భాగంగా ఉంటారు. కాగా అంతకుముందు, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ ఇప్పటికే ఢిల్లీ జట్టు ప్రాబబుల్స్ జాబితాలో ఉన్నారు. ఈ జంట జనవరి 11 నుండి 17, 2026 వరకు న్యూజిలాండ్‌తో జరిగే భారత వన్డే సిరీస్ వరకు ఢిల్లీకి అందుబాటులో ఉంటారు. ఇంతలో, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా విజయ్ హజారే ట్రోఫీ మొదటి రెండు ఆటలకు ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు.

## గ్లోబల్ చెస్ లీగ్ మూడో ఫైనల్‌కు త్రివేణి కింగ్స్



### భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఓటమి

**న్యూఢిల్లీ:** గ్లోబల్ చెస్ లీగ్ 2025లో హౌ యిఫాన్ పునరాగమనంతో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ వరుసగా మూడో ఫైనల్‌కు చేరుకుంది. ఈ గ్లోబల్ చెస్ లీగ్‌లో హౌ యిఫాన్ తన పాత ప్రత్యర్థి కోనేరు హంపీని ఓడించింది. ఈ లీగ్ మొదటి అర్ధభాగంలో హౌ యిఫాన్ అద్భుతంగా రాణించింది. ఆమె ఆరు ఆటల్లో ఒకదాన్ని మాత్రమే గెలుచుకోగా, మరో రెండింటిని డ్రా చేసుకుని ఇంకో మూడింటిని కోల్పోయింది. అయితే, తరువాత యిఫాన్ వరుసగా మూడు ఆటలను గెలుచుకుంది. రెండు ఆటల్లోనూ నల్లటి పావులతో ఆమె అద్భుతమైన ప్రదర్శన చేసింది. అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హౌ తన పాత ప్రత్యర్థి కోనేరు హంపీతో తలపడింది. మాజీ ప్రపంచ రాపిడ్ మరియు బ్లిట్జ్ ఛాంపియన్ అయిన హంపి ఒక్క గేమ్ కూడా ఓడిపోలేదు. కానీ హౌ ఎండ్ గేమ్ ఆమెను ఓడించింది. ఈ రెండు మ్యాచ్‌ల విజయాలతో ఎస్‌జి పైపర్స్ పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం ఆ జట్టు 15 మ్యాచ్ పాయింట్లు, 78 గేమ్ పాయింట్లతో ఉంది. కానీ త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ కంటే చాలా వెనుకబడి ఉంది. వాస్తవానికి, డిఫెండింగ్ ఛాంపియన్, గంగాస్ గ్రాండ్‌మాస్టర్స్‌పై 14-5 తేడాతో విజయం సాధించిన తర్వాత, ఇంకా ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే మళ్లీ ఫైనల్‌కు చేరుకుంది.

## 3వ టెస్ట్‌లో.. న్యూజిలాండ్ ఘన విజయం



### వెస్టిండీస్‌ను ఓడించి సిరీస్ కైవసం

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఘన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడో టెస్టులో కివీస్ 323 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించి, 2-0 సిరీస్ విజయాన్ని సాధించింది. 462 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. 43/0 ఓవర్ నైట్ స్కోర్‌తో ఐదో రోజు మోంట్ మోంగనుయ్‌లో సోమవారం ఆటను ప్రారంభించిన కరేబియన్ జట్టు 95 పరుగుల వ్యవధిలోనే మొత్తం 10 వికెట్లు కోల్పోయింది. కివీస్ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ బ్రాండెన్ కింగ్ (67) మినహా మిగిలిన ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ మరోసారి 5 వికెట్లతో సత్తా చాటగా, అజాజ్ పటేల్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లు నష్టానికి 575 పరుగులు చేసింది. ఓపెనర్ డెవాన్ కాన్వే (227) డబుల్ సెంచరీతో చెలరేగగా టామ్ లాథమ్ (137) కదం తొక్కాడు. అనంతరం విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (63), జాన్ కాంప్‌బెల్ (45) మంచి ఆరంభం ఇవ్వగా, కవేమ్ హాడ్జ్ (123) అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ కివీస్ ఓపెనర్లు దంచికొట్టారు. కాన్వే (101), లాథమ్స్ (101) సెంచరీలతో మెరిశారు. దీంతో కివీస్ రెండో ఇన్నింగ్స్‌ను 306/2 వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి విండీస్ ముందు 452 లక్ష్యాన్ని బ్లాక్ క్యాప్స్ ఉంచింది. ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించలేక కరేబియన్ జట్టు చతికిలపడింది.

# ఐటి, మెటల్ రంగాల్లో భారీ కొనుగోళ్లు

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

వాణిజ్యం



**ముంబయి, డిసెంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలో భారీ లాభాలతో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, గత సెషన్‌లో కనిపించిన సానుకూలతను కొనసాగించాయి. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), మెటల్ రంగాల షేర్లలో పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరగడం సూచీల పెరుగుదలకు దోహదపడింది. భారత్‌న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న సానుకూల అంచనాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 638.12 పాయింట్లు లాభపడి 85,567.48 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 195.20 పాయింట్లు పెరిగి 26,161.60 వద్ద ముగిసింది. మార్కెట్లలోని ఈ ర్యాలీలో బ్రాడర్ మార్కెట్లు కూడా పాలుపంచుకున్నాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.17 శాతం, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.84 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.06 శాతం వృద్ధితో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ కూడా 1.41 శాతం లాభపడింది. అయితే, నిఫ్టీ వినియోగరం ఉత్పత్తుల సెక్టార్ మాత్రం 0.16 శాతం స్వల్ప నష్టంతో ముగిసింది. బీఎస్ఈలో ట్రెంట్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలవగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంక్, లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్అండ్‌టీ) నష్టాలు చవి చూశాయి. ఎన్ఎస్ఈలో ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, విప్రో అత్యధికంగా లాభపడగా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ఎస్‌బీఐ షేర్లు నష్టపోయాయి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ 26,050-26,100స్థాయిని దాటి బ్రేక్ అవుట్‌ను ధ్రువీకరించింది. సూచీ 25,950- 26,000 మద్దతు స్థాయి పైన ఉన్నంతవరకు మార్కెట్ బుల్లిష్‌గానే ఉంటుంది. 26,200 పైన స్థిరంగా ముగిస్తే 26,300-26,500 స్థాయి లకు చేరే అవకాశం ఉందని విశ్లేషించారు. అయితే, అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ముడి చమురుధరల అస్థిరత వంటి అంశాల పట్ల ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. బీఎస్ ఇలో మొత్తం 2794 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిస్తే 1515 షేర్లు క్షీణించాయి. 204కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 89.67ఉంచి మరికొంతక్షీణించి 89.75 చేరింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదోతేదీ సెటిల్మెంట్లు 1.39 శాతం పెరిగి 1,36,059 రూపాయలుగా నిలిచింది. కమోడిటీపరంగా బ్రెంట్‌ముడిచమురు ఫిబ్రవరి సెటిల్మెంట్ 68సెంట్లు బలపడి 61.15డాలర్లకు చేరింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచీ 0.86శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.12 శాతం చొప్పున పెరిగాయి.

# భారత్-న్యూజిలాండ్‌ల స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం ఖరారు..

## ఆరేడునెలల్లో భారత్ ఉత్పత్తులకు ఇక కివీస్‌లో సుంకాలు నిల్..



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** భారత్ న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారుకావడంతో ఇపుడు ఎగుమతులపరంగా భారత్ అన్ని రంగాల ఉత్పత్తులకు న్యూజిలాండ్ మార్కెట్‌లో ఎలాంటి సుంకాలు లేకుండా వ్యాపారంచేసుకునే వీలు కలుగుతోంది. న్యూజిలాండ్ భారత్ ద్వైపాక్షిక వాణిజ్యంలో 95శాతం ఉత్పత్తులపై సుంకాలను 70శాతం నుంచి మరింత సులభతరం చేసింది. అలాగే ఒప్పందం ప్రకారం న్యూజిలాండ్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత్ 15 ఏళ్లపాటు 20 బిలియన్ డాలర్లవరకూ ఇన్వెస్ట్‌చేయాలి. న్యూజిలాండ్ సమిష్టి ఎఫ్‌డిఐ భారత్‌లోకి 9 మిలియన్ డాలర్లు మాత్రమే ఉంది. ప్రధాని నరేంద్రమోడీ న్యూజిలాండ్‌ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్‌తో మాట్లాడిన తర్వాత డీల్ ఖరారయింది. ఇదొక చరిత్రాత్మక ఒప్పందం అని ఇరువురునేతలు పేర్కొన్నారు. మరో రెండు మూడునెలల్లో ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి. న్యూజిలాండ్‌కు పార్లమెంటరీ ఆమోదం కావాల్సి ఉంటుంది. వచ్చే ఆరేడునెలల్లో ఎఫ్‌టిఎ అమలులోకి వస్తుందన్న అంచనాలున్నాయి. దీనితో భారత్‌నుంచి వెళ్లే అన్ని రకాల ఎగుమతులు అంటే టెక్స్‌టైల్స్, దుస్తులు, తోళ్లు, పాదరక్షలు,మెరైన్ ఉత్పత్తులు అన్నింటిపైనా జీరో సుంకాలే ఉంటాయి. న్యూజిలాండ్‌లో మూడేళ్లపాటు నివసించేందుకు వీలుగా ఐదువేలవరకూ తాత్కాలిక వీసాలను కూడా వృత్తినిపుణులకు మంజూరుచేస్తుంది. డెయిరీ ఇతర వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులను మాత్రం ఈ డీల్‌నుంచి మినహాయించారు. ఇక వైన్, వులెన్ వంటి ఉత్పత్తులపరంగా ఆస్ట్రేలియాతోజరిగిన ఒప్పందం తరహాలోనే ముందుకువెళ్లాలనినిర్ణయించారు. తేనె, కివి, యాపిల్స్, అల్బుమిన్స్, పాల ఉత్పత్తులు అన్నీ కూడా ఈ ఒప్పందంపరిధిలోకి వస్తాయి. రెండుదేశాలమధ్య వాణిజ్యం 2025లో 1.3 బిలియన్ డాలర్లకు చేరింది. వస్తుసేవలపరంగా గత ఏడాది 2.4 బిలియన్ డాలర్లవరకూ ఉంటే సేవలరంగంలో 1.24 బిలియన్ డాలర్లుగా ఉంది. న్యూజిలాండ్‌లో ఇపుడు సిబ్బందికొరత అధికంగా ఉంది. 2045నాటికి ఆ దేశంలో 2.50 లక్షలమంది ఉద్యోగుల కొరత ఉంటుందని అంచనా. వృత్తినిపుణులు అవసరం మరింతగా ఉంటున్నందున భారత్‌ఋంచి వీరికి డిమాండ్ మరింతపెరుగుతుంది.


## ఫాక్స్‌కాన్‌లో 30 వేలమంది నియామకాలు

### 80 శాతం మంది మహిళలే కావడం విశేషం




**బెంగళూరు, డిసెంబరు 22:** ఐఫోన్ తయారీదారు ఫాక్స్‌కాన్ తన బెంగళూరు యూనిట్‌లో అత్యధికంగా 30వేలమంది కార్మికులను నియమించుకుంది. అందులోనూ బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి యూనిట్‌లో ఐఫోన్ తయారీ యూనిట్‌లో పనిచేస్తున్న మొత్తం సిబ్బందిలో 80శాతం మంది మహిళలే వీరంతా కూడా 19 నుంచి 24 ఏళ్లలోపువారే ఉన్నారు. అందరికీ ఇదే మొదటిసారి ఉద్యోగం సాధించినవారే కావడం గమనార్హం. 300 ఎకరాల్లో అతిపెద్దయూనిట్‌గా ఉన్న ఈ ఫాక్స్‌కాన్ యూనిట్ దేశంలోనే అత్యధిక సంఖ్యలో మహిళలను నియమించుకున్న సంస్థగా రికార్డు సాధించింది. కర్ణాటకకు ఇరుగుపొరుగుననే ఉన్న రాష్ట్రాలనుంచే ఎక్కువమంది ఉద్యోగులు ఈ యూనిట్‌లో నియామకాలు సాధించారు. ఈ ఏడాది ఏప్రిల్ మేనుంచే ఉత్పత్తిని ప్రారంభించింది. ఐఫోన్ 16ను తయారుచేస్తోంది. ఐఫోన్ 17 ప్రొమ్యాక్స్‌ను కూడా చేపడుతోంది. విదేశాలకు ఎగుమతులు జరిపిన ఐఫోన్లలో సింహభాగం ఇక్కడ తయారుచేసినవే కావడం గమనార్హం. ఫాక్స్‌కాన్ ఫ్యాక్టరీలో సుమారు 50వేలమందికిపైగా పనిచేస్తున్నారు. వచ్చే ఏడాదికి పూర్తి స్థాయి ఉత్పత్తిసామర్థ్యం సాధిస్తుంది. అనేక డార్మిటరీలు కూడా ఇప్పటికే మహిళా వర్కర్లకోసం ఏర్పాటుచేసారు. అదనపు వసతికోసం మరిన్ని బ్లాక్‌లనుకూడా ఈ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేస్తున్నారు. దేశంలో యాపిల్‌ఫోన్ల తయారీ కోసం మాతృసంస్థతో ఒప్పందంచేసుకున్న ఫాక్స్‌కాన్ సంస్థ చెన్నై బెంగళూరు వంటిప్రధాన నగరాల్లో యూనిట్లు ఏర్పాటుచేసి ఐఫోన్లను తయారుచేస్తున్న సంగతి తెలిసిందే.

## దక్షిణాఫ్రికా ట్విజ్జాను కొనుగోలుచేసిన వరుణ్ బేవరేజెస్



**ముంబయి, డిసెంబరు 22:** పెప్సికో హోల్ బాటిలింగ్ ఇండియా కంపెనీ దక్షిణాఫ్రికా ఉత్పత్తిదారు శీతలపానీయాల ఉత్పత్తిసంస్థ ట్విజ్జా ప్రొప్రైటరీని కొనుగోలుచేసింది. 1118.7కోట్లకు ఈ మొత్తం ఆస్తులు కొనుగోలు చేసినట్లుప్రకటించింది. విబిఎల్ దక్షిణాఫ్రికా అనుబంధ సంస్థ బెవ్‌కో ద్వారా ఈకొనుగోలు జరిపింది. ఆఫ్రికా ప్రాంతంలో తమ శీతల పానీయాల మార్కెట్‌ను మరింత విస్తరించేందుకువీలుగా ఈకొనుగోలు చేసినట్లు కంపెనీ చెపుతోంది. అలాగే వరుణ్ బేవరేజెస్ మరో మూడు ఉత్పత్తి సంస్థలను కూడా రాబట్టింది. ఒకటి కేప్‌టౌన్, క్వీన్స్‌టౌన్; మిడిల్‌బర్గ్‌లల్లో ఉన్న యూనిట్లనున కొనుగోలుచేసింది. ట్విజ్జా ఈఏడాది జూన్‌నాటికి రూ.901.9 కోట్ల రూపాయలు టర్నోవర్‌నుప్రకటించింది. 71 మిలియన్ల 80జడ్ కేసులు విక్రయించింది. వచ్చే ఏడాది జూన్ 30 నాటికి ఈ లావాదేవీ మొత్తంపూర్తవుతుంది. అప్పటినుంచి ట్విజ్జా వరుణబేవరేజెస్‌కు అనుబంధంగా పనిచేస్తుంది. వరుణ్‌బేవరేజెస్ శీతలపానీయాల్లో భారీస్థాయిలో విస్తరణ చేపట్టింది. 2025లో మొదటి తొమ్మిదినెలల్లో కొంత అమ్మకాలు మందగమనంగానే ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలకారణంగా మందగించాయి. తర్వాత అంతర్జాతీయంగా 9శాతం పెరిగాయి. ఆఫ్రికా మార్కెట్లలోనే ఎక్కువ పెరిగినట్లు కంపెనీ చెపుతోంది. మొత్తం 11 ఆఫ్రికా దేశాల్లో తమ ఉత్పత్తులను కంపెనీ విక్రయిస్తోంది. కెన్యాలో ఉన్న ఒక సంస్థనను ఉత్పత్తి, పంపిణీకోసం కూడా కొనుగోలుచేసేందుకు నిర్ణయించింది.

# పసిడి ధరలకు మళ్లీ రెక్కలు..



**ముంబయి, డిసెంబరు 22:** బంగారం ధరలు మరోసారి ఆకాశాన్నంటాయి. సోమవారం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు సరికొత్త జీవనకాల గరిష్ఠాలను తాకాయి. సురక్షితమైన పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరలు పరుగులు పెట్టాయి. ఎంసీఎక్స్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ఫ్యూచర్స్ ధర 1.21 శాతం పెరిగి రూ.1,35,824 వద్ద ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,383.73 డాలర్లకు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు, డాలర్ బలహీనపడటం, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, వాణిజ్య ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణుల అంచనా. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధర ఏకంగా 67 శాతం పెరిగింది. 1979 తర్వాత ఒకే సంవత్సరంలో పసిడి ధర ఈ స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి. ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతోంది. బంగారం బాటలోనే వెండి కూడా పరుగులు పెడుతోంది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,13,999కి చేరి రికార్డు సృష్టించింది. అయితే, ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో మాత్రం లాభాల స్వీకరణ కారణంగా వెండి ధర స్వల్పంగా తగ్గింది. నిపుణుల అంచనాల ప్రకారం, స్వల్పకాలంలో బంగారం ధరల్లో ఒడుదొడుకులు కొనసాగవచ్చు.

**ఔన్స్ బంగారం 4383.73 డాలర్లు**

అయితే, 2026 ప్రారంభం నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,000 నుంచి రూ.1,45,000 స్థాయికి చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ. 1,34,270గా ఉంది.

## ఆధార్‌లింక్ డిబిటిలో రూ.47లక్షల కోట్ల బదలీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశంలో ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానం సంక్షేమ పథకాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విధానం వల్ల నిధుల దుర్వినియోగం 12.7 శాతం మేర తగ్గింది. ప్రత్యక్ష నగదు బదిలీ డీబీటీ వ్యవస్థను ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలనుఅందించగలుగుతోంది. ఇప్పటివరకు డీబీటీ ద్వారా రూ.47లక్షల కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ ప్రక్రియ వల్ల నకిలీ, అనర్హుల ఏరివేత సులభమైంది. ముఖ్యంగా, ప్రజా పంపిణీ వ్యవస్థ పీడీఎస్ కింద వివిధ రాష్ట్రాలు సుమారు 2.12 కోట్ల బోగస్ రేషన్ కార్డు లబ్ధిదారులను తొలగించాయి. దీంతో పాటు, భారత విశిష్ట ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) కూడా నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కీలక చర్యలుచేపట్టింది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి సమాచారం సేకరించి, మరణించిన వారి 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను శాశ్వతంగా డీయాక్టివేట్ చేసింది. ఒకసారి రద్దు చేసిన ఆధార్ నంబర్‌ను మరెవరికీ కేటాయించబోమని యూఐడీఏఐ స్పష్టం చేసింది. అయితే, డీబీటీ విధానంలో కొన్ని లోపాలు ఉన్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో వెల్లడించింది. డేటా అనుసంధానంలో బలహీనతల కారణంగా సరైన తనిఖీలులేకుండానే కోట్లాది రూపాయలు పంపిణీ అయ్యాయని తెలిపింది. మరోవైపు, ఆధార్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. 2025నవంబర్ నెలలో 231 కోట్ల ఆధార్ ఆధారిత లావాదేవీలు జరిగాయి. ఇది గతేడాదితో పోలిస్తే 8.47 శాతం ఎక్కువ. ఫేస్ అథెంటికేషన్, ఈకేవైసీ వంటి సేవలు ఈ వృద్ధికి దోహదపడుతున్నాయి.

Print and Published by Gireesh Sangh, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone: 24 2460408. RNI No.64863/96, Editor: Damerla Sai Baba, Responsible for selection of News-under the PRB Act. Regd: No.H/SD/337/09-11 . Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం మంగళవారం 23 డిసెంబర్ 2025 I

# కాకినాడలో ఆర్.ఎస్.బ్రదర్స్ వారి నూతన షోరూమ్ ప్రారంభోత్సవం

## సందడి చేసిన నటి నిధి అగర్వాల్



**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో డిసెంబర్ 22( ప్రభాతవార్త )** కాకినాడ లో సరికొత్త షోరూమ్‌కు సోమవారం శుభారంభం చేయడం ద్వారా ఆర్.ఎస్. బ్రదర్స్ మరో మైలురాయిని చేరుకొంది, దక్షిణ భారతదేశంలోని షాపింగ్‌ప్రియుల వినూత్న స్వప్నాన్ని ఇది సాకారం చేస్తోందని దార్శనికులైన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగత సత్యనారాయణ చేత నెలకొల్పబడిన ఈ సంస్థ విజయవంతంగా ముందుకు దూసుకుపోతోందని పలువురు పేర్కొన్నారు. సంప్రదాయాన్ని, ఆధునాతన ఫ్యాషన్లను కలగలిపి అందరి అభిరుచులను ప్రతిబింబిస్తూ, అన్ని తరాలవారి ఆదరాభిమానాలనూ, విశ్వసనీయతనూ చూరగొంటోంది. అందుబాటు ధరలలో అందానికి అందం, నాణ్యతకు నాణ్యత కలిగిన వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని ఆర్.ఎస్.బ్రదర్స్ అందిస్తోందన్నారు. ప్రముఖ నటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ శుభారంభ కార్యక్రమాన్ని కాకినాడలోని వస్త్రప్రియులు అత్యంత ఉత్సాహంగా వీక్షించారు. "ఆర్.ఎస్. బ్రదర్స్ వారి కనువిందైన కాకినాడ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉంది. పెళ్లి, పుట్టినరోజు, పండుగల వంటి అన్ని రకాల వేడుకలకు అవసరంగా సరికొత్త వస్త్ర విశేషాలు కాకినాడ వాసుల కోసం ఇక్కడ అందుబాటులో ఉన్నాయని నిధి అగర్వాల్ తెలిపారు. ఈ షోరూమ్‌లో అడుగుపెట్టి పండగ వాతావరణాన్ని కలకాలం మీతో కొనసాగేలా చేసుకోండి" అంటూ కాకినాడ వాసులకు స్వాగతం పలికారు. కాకినాడ ఆర్.ఎస్. బ్రదర్స్‌లో ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ ఇలా ఏది తీసుకున్నా అన్నింటా ప్రత్యేకత కనిపిస్తుందన్నారు. అందాలు చిందే కంచి పట్టుచీరెలు మొదలుకుని, ఇతర శారీలు, లెహంగాలు, కుర్తాలు, పైజమాల వరకు, పండగ దుస్తుల నుంచి విలాసవంతమైన వెస్ట్రన్ డ్రెస్ వరకు మీరు కోరినవన్నీ ఒకేచోట లభించే ఏకైక షోరూమ్ కాకినాడ ఆర్.ఎస్. బ్రదర్స్ షోరూమ్ అని సంస్థ నిర్వాహకులు తెలియజేశారు.

### వాడపల్లి వెంకన్నకు భక్తులు

# అష్టోత్తరపూజలు..

## వేలాదిగా తరలివచ్చిన భక్తజనం.

### శ్రీ స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.4,40/-లక్షలు...



**ఆత్రేయపురం, డిసెంబర్, 22,(ప్రభాత వార్త)** ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధిచెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారికి అష్టోత్తరపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం ధనుర్మాసం సందర్భంగా వేకువజామున ఆలయ అర్చకులు మేల్కొలుపు, అర్చన, కార్యక్రమాలు గౌతమి గోదావరి నది జలాలు సేకరణ పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శోభిల్లింది. గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. ఏడు వారాల నోము పూర్తయిన భక్తులు అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం గోపూజ పూజ తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకొని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా,సబ్బవరం మండలం,ఆరిపాక చెందిన రావడ రవికుమార్ అనురాధ దంపతులు వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. 53,786/- వేలు విరాళంగా అందించారు వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు,శ్రీ స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ స్వామివారికి వివిధ సేవలద్వారా ఒక్కరోజు రూ.4,40, 529/- లక్షలు.ఆదాయం సమకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఆత్రేయపురం ఇంచార్జ్ తహశీల్దార్ గా.. ఆర్. డి.రామచంద్రమూర్తి ....



**ఆత్రేయపురం, డిసెంబర్, 22, (ప్రభాత వార్త)** ఆత్రేయపురం తహసీల్దార్ గా టి రాజేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతిపై బదిలీ కావడంతో మండల ఇంచార్జి తహశీల్దార్ గా డిప్యూటీ తహశీల్దార్ ఆర్. డి. రామచంద్రమూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రామచంద్రమూర్తిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఇంచార్జి తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. డి. రామచంద్రమూర్తి కుటమి నాయకులు ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్ కుమార్, సర్పంచులు గెద్దం సుధా రాజు, మెర్ల శ్రీరామచంద్రమూర్తి, జుజ్జువరపు శ్యామల హరిబాబు నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న,కాయల జగన్నాథం, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామభద్రరాజు, నాగిరెడ్డి సత్యనారాయణ, ఆర్. ఐ. భాను, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు, రేషన్ షాపు డీలర్లు, తదితరులు అభినందించారు .

## దళితుల ఐక్యతకు కృషి చేసిన పి.వి.రావు



**మామిడికుదురు.డిసెంబర్ 22(ప్రభాతవార్త)** దళితుల ఐక్యతకోసం ఎంతగానో కృషి చేసిన వ్యక్తి మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.రావు అని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొంతు మణిరాజ్ కొనియాడారు.పి.వి.రావు 20వ.వర్ధంతిని పురస్కరించుకొని మామిడికుదురు బస్ స్టాండ్ వద్ద పివి రావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో భూపతి వెంకటపతి,కలిగితి పల్లంరాజు,జాలెం ఈశ్వరరావు,రొక్కం వెంకటేశ్వరరావు,యన్నా బత్తుల చిన్న,నీతిపూడి మహేష్,యల్లమిల్లి బాబూరావు,బత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి శ్రీ జగన్మోహనిడికి ధనుర్మాసం పూజలు.... అశేష సంఖ్యలో భక్తులు.



**ఆత్రేయపురం, డిసెంబర్, 22,(ప్రభాత వార్త )** అతి పురాతన పుణ్యక్షేత్రం గా విరాజిలుతున్న ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి ఆలయానికి సోమవారం అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ధనుర్మాసం సందర్భంగా వేకువజామున వశిష్ట గోదావరి నది జలాలు సేకరణ వివిధ సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకాలు పూజలు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ స్వామి వారిని భక్తులు దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. హైదరాబాద్ చెందిన గొడుగు సురేందర్, అనూష, దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.5,116/- వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

## ప్రగతిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**గండేపల్లి డిసెంబర్ 22(ప్రభాతవార్త):** సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో మ్యాథ్మేటిక్స్ క్లబ్ గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా తమ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు నిర్వహించి వారిలో ప్రతిభకనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎమ్.వి. హరనాథ్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్,డాక్టర్ కె. సత్యనారాయణ,ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

### సామాజిక బాధ్యతతో విద్యార్థుల సంక్షేమానికి

# తోడ్పాటు మన బాధ్యత : హౌసింగ్ పీడీ నాతి బుజ్జి



**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబరు 22, (ప్రభాతవార్త) :** సామాజిక బాధ్యతలో భాగంగా గిరిజన విద్యార్థుల సంక్షేమానికి సహకరించడం ప్రతి ప్రభుత్వ అధికారి కర్తవ్యమని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి, రూ.12,000 విలువ చేసే గ్రైండర్ మరియు మిక్సీని సోమవారం ఆమె విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించిన హౌసింగ్ పిడి నాతి బుజ్జి ముస్తాబు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. పరిశుభ్రత ఉంటే ఆరోగ్యం ఉంటుందని, ఆరోగ్యం ఉంటే ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని అధిగమించాల్సిన అవసరాన్ని వివరించారు. సమయాన్ని వృథా చేయకుండా, ప్రతిరోజూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు పునశ్చరణ చేసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రైండర్ మరియు మిక్సీ వితరణ చేసినందుకు గాను విద్యార్థినులు, పాఠశాల యాజమాన్యం, జిల్లా అధికారి జ్యోతి తదితరులు హౌసింగ్ పీడీ శ్రీమతి నాతి బుజ్జిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ విద్యాధికారి కె.ఎన్. జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను దత్తత తీసుకున్న మంత్రి



**రామచంద్రపురం,డిసెంబర్22(ప్రభాతవార్త):** ఉట్రుమిల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన పితాని ధనుశ్రీ,భార్గవి సుధల కుటుంబానికి మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచారు.ఇటీవల పితాని రాధాకృష్ణ అకస్మాత్తుగా మరణించాడు.తండ్రిని కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.తండ్రి మరణంతో ఇద్దరు అమ్మాయిల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది.ఈ విషయాన్ని స్థానికులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురాగా దత్తత తీసుకుని,పిల్లల పూర్తి బాధ్యత తనదని గ్రామస్తులకు మంత్రి సుభాష్ మాట ఇచ్చారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని గ్రామస్తులకు మంత్రి తెలిపారు.తండ్రి పెద్ద కార్యానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు.మంత్రి సుభాష్ మానవత్వం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...

# ప్రపంచ గణిత మేధావి రామానుజన్



**రామచంద్రపురం,డిసెంబర్22(ప్రభాతవార్త):** స్థానిక మోడరన్ విద్యాసంస్థలో సోమవారం గణిత మేధావి రామానుజన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పుష్పమాల వేసి అంజలి ఘటించారు.రామానుజన్ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణిత మేధావి అని కొనియాడారు. ఈయనకు శుద్ధ గణితంలో శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ,సంఖ్య శాస్త్రం,అనంత శ్రేణులు,అవిరామ భిన్నాలు వంటి గణిత విభాగాల్లో విశేషమైన కృషి చేసారని తెలిపారు.హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ 1729ని రామానుజన్ సంఖ్యగా వ్యవహరిస్తారని, రెండు వేర్వేరు ఘనాల మొత్తంగా రెండు వేర్వేరు మార్గాల్లో వ్యక్తీకరించగల అతి చిన్న సంఖ్య 1729 అని తెలిపారు.జయంతి వేడుకల్లో మోడరన్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు...

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయం ముఖ్యం: ఎంపీపీ కె.వి.కె.దుర్గారావు



**దేవరపల్లి, డిసెంబరు 22 (ప్రభాతవార్త):** గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే సొంత ఆదాయ వనరులను పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కె.వి.కె.దుర్గారావు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్ జి యస్ ఏ) 2025-26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా "గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలు" అనే అంశంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా పంచాయతీ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఎంపీడీవో సిహెచ్ నాగార్జున రావు మాట్లాడుతూ పారదర్శకమైన పద్ధతుల్లో ఆదాయాన్ని పెంచి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా శిక్షణాధికారులు ట్రైనర్లుగా వ్యవహరించిన డిప్యూటీ ఎంపీడీవో వై.రాజారావు చిన్నాయగూడెం పంచాయతీ కార్యదర్శి యమ్.రాణి, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్, ఇంజనీరింగ్, సర్వే అసిస్టెంట్లకు మరియు విఆర్ఓలకు క్షేత్రస్థాయిలో సాంకేతిక వ్యూహాల అమలుపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహారాణి సత్రం సేవలు చిరస్మరణీయం..

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



**ప్రత్తిపాడు,డిసెంబరు22(ప్రభాతవార్త)** పెద్దాపురంలో శ్రీ రాజా వత్సవాయి బుచ్చిసీతయ్యమ్మ జగపతి బహుదూర్ మహారాణి సత్రం సేవలు చిరస్మరణీయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. సోమవారం పెద్దాపురంలో మహారాణి బుచ్చి సీతయ్యమ్మ సత్రం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం కు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రస్ట్ బోర్డు పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ రాజా వత్సవాయి బుచ్చిసీతయ్యమ్మ జగపతి బహుదూర్ మహారాణి చేసిన సేవలు చిరస్మరణీయము అన్నారు. ధర్మం, దానం, సేవా భావంతో సమాజ హితానికి అంకితమైన వారి జీవిత ప్రస్థానం నేటి తరానికి ఆదర్శమము అన్నారు. మహారాణి ఆశయాలను కొనసాగిస్తూ సత్రం అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## టీడీపీ కష్ట కాలంలో ముందుకు నడిపిన జ్యోతుల నవీన్..

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ -జిల్లా అధ్యక్షుడు నవీన్ కు ప్రతిపాడు లో సన్మానం



**ప్రత్తిపాడు,డిసెంబరు22(ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వ హయాంలో కష్టకాలంలో ఉన్న జిల్లా అధ్యక్షుడిగా పార్టీ క్యాడర్ను ముందుకు నడిపించడంలో జ్యోతుల నవీన్ కృషి ఎనలేనిది అన్నారు. సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమింపబడ్డ జ్యోతుల నవీన్ ఎమ్మెల్యే ను ఎమ్మెల్యే సత్య ప్రభ సాదరంగా ఆహ్వానించి నియోజకవర్గ పార్టీ నాయకులు, శ్రేణులు మధ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో పార్టీ అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నప్పటికీ, జిల్లా స్థాయిలో తెలుగుదేశం పార్టీని క్రమశిక్షణతో ముందుకు నడిపిన నాయకుడు జ్యోతుల నవీన్ అన్నారు. పార్టీలో క్యాడర్లో ధైర్యం ఇవ్వడంతో పాటు బలోపేతంకు కృషిచేసిన నవీన్ కు జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం..

### వైసీపీ నేత మురళీ కృష్ణం రాజు - జెరుషలేము ప్రార్థన మందిరం క్రిస్మస్ వేడుకలు



**ప్రత్తిపాడు,డిసెంబరు22(ప్రభాతవార్త)** ఏసుక్రీస్తు బోధనలు, ఆయన చూపిన మార్గం అనుసరణీయమని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జెరూషలేము ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ రాజు మాట్లాడుతూ క్రీస్తుబోధనలు నేటి ప్రపంచానికి అవసరమని,మానవాళికి ప్రేమ, దయ, కరుణ పంచిన మహనీయుడన్నారు. కుల, మత వర్ణ విభేదం లేకుండా సేవా భావంతో మెలగడమే క్రైస్తవమన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.సంఘ సభ్యులు మురళి రాజును సన్మానించారు. క్రిస్మస్ వేడుకలకు ఎం ఎం ఆర్ ట్రస్ట్ నుండి రూ.5 వేలు విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బిషప్.డా.ఇమ్మానుయేల్ మాసా,సంఘ దైవజనులు, జె.ఫిలిప్ కుమార్,సంఘ కార్యవర్గం ప్రెసిడెంట్ నాని బాబు,సెక్రెటరీ ఆరుగుళ్ళ లోవరాజు,ట్రెజరీ పలివెల శ్రీను,సంఘ పెద్దలు కాపరపు బుజ్జిబాబు,దేవదానం,కొల్లి సుబ్బారావు,వార్డు మెంబర్ శ్రీను,బూర తాతాజీ,శ్రీమంతుల జోగిబాబు,బూర రాజా,దూలపల్లి మనీష్ సంఘం పెద్దలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు రామచంద్రాపురం విద్యార్థులు



**సీతానగరం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికయ్యారు. సోమవారం రాజమహేంద్రవరంలోని శ్రీ సత్యసాయి గురుకులంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో సకిలే సిద్ధార్థ, కొండేపూడి వర్షిత్‌కుమార్ ప్రదర్శించిన 'నెట్ ఫిల్టర్స్ ఫర్ డ్రైనేజీ' నమూనా ఉత్తమమైనదిగా నిలిచింది. ప్రతిభ చాటిన విద్యార్థులను, గైడ్ టీచర్ కె.సత్యశ్రీని, ఎంఈఓలు కె.స్వామినాయక్, ఎస్.ఉషారాణి, హెచ్‌ఎం బి.లీనా ప్రణీత కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

## సత్యదేవుని సన్నిధిలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**అన్నవరం,డిసెంబర్ 22, (ప్రభాత వార్త).** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధికి సోమవారం జిల్లా టిడిపి అధ్యక్షులుగా రెండవసారి నియమింపబడిన సందర్భంగా జ్యోతుల నవీన్ నాయకులతో కలసి విచ్చేసారు. సతీసమేతంగా ప్రధానాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆస్థాన వేధ పండితులు మహాదాశీర్వచనం గావించి వేధాశీస్సులు అందజేశారు. ఆలయం వద్ద వీరికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దేవస్థానం పిఆర్వో అనకాపల్లి ప్రసాద్ శ్రీ స్వామివారి శేష వస్త్రం, ఫొటో, ప్రసాదం అందజేశారు.జ్యోతుల నవీన్ వెంట టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రగతిలో "మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా-డ్రైవెన్ అప్లికేషన్స్"పై శిక్షణ



**గండేపల్లి డిసెంబర్ 22(ప్రభాతవార్త):** స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం సొసైటీ ఫర్ డేటా సైన్స్ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థినీ, విద్యార్థులకు సాఫ్టవేర్ సొల్యూషన్స్, హైదరాబాద్ సహకారంతో డిసెంబర్ 22 మరియు 23 వ తేదీలలో "మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా-డ్రైవెన్ అప్లికేషన్స్" అనే అంశం పై రెండు రోజులపాటు ఎక్స్పర్ట్ వర్క్షాప్ నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంట నూతన టెక్నాలజీల గురంచి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా సాగి అశ్వని ప్రియా ఏఐ ఇంజనీర్, మనుకొండ మేఘన జూనియర్ డేటా ఎసలిస్ట్ లు విచ్చేసారని తెలిపారు.

## ఆరుగురు వ్రతపురోహితులపై సస్పెన్సన్ వేటు

**అన్నవరం, డిసెంబర్ 22,(ప్రభాత వార్త).** అన్నవరం, శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వ్రత పురోహితులుగా విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వ్రతపురోహితులను సస్పెండ్ చేస్తూ దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాధరావు ఈమేరకు ఉత్తర్వులు జారీచేసారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన సత్యదేవుని సామూహిక వ్రతాలలో, హాజరైన భక్తులనుండి వివిధ దానాల పేరుతో నేరుగా మైకు ద్వారా డబ్బులు డిమాండ్ చేసినందుకుగాను బాధ్యులుగా పరిగణిస్తూ వ్రత పురోహితులైన మంథా శ్రీరామమూర్తి, ప్రయాగ ఆంజనేయులు, తొయ్యేటి నరసింహ హరినాథ సుబ్రహ్మణ్యం, మల్లాది గురుమూర్తి, మొక్కరాల సతీష్,పాలంకి సోమేశ్వరావు లను తాత్కాలికంగా విధుల నుండి తొలగించారు.సామూహిక వ్రతాల కార్యక్రమానికి పర్యవేక్షణ సిబ్బందిగా వెళ్ళిన బి యస్ ఎన్ రాజుకు షోకాజ్ నోటీసు జారీ చేసారు.

## సత్యదేవ కళాశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుకలు



**అన్నవరం,డిసెంబర్ 22, (ప్రభాత వార్త).** గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదినోత్సవం పురస్కరించుకుని శ్రీ సత్యదేవా జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకట్ ప్రసంగిస్తూ ప్రతీ మనిషి జీవితంలో గణిత శాస్త్రం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. గణితశాస్త్ర పితామహుడైన రామానుజన్, భారత గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు కొండబాబు ప్రసంగిస్తూ రామానుజన్ జీవిత చరిత్రను, ఆయన గణిత శాస్త్రానికి అందించిన సేవలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిక్స్ అధ్యాపకులు సుంకర వరప్రసాద్,బోటనీ అధ్యాపకురాలు మణి, బైపీసీ విద్యార్థిని యశస్విని ప్రసంగించి రామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానంతరం గణిత అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్స్,చాక్లెట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పొన్నాడ సూరిబాబు,బెక్కం శ్రీనివాస్,కృష్ణవేణి, హేమ, తదితర అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

## జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు



**అమలాపురం,డిసెంబర్22, ప్రభాతవార్త** అమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలను ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు ప్రారంభించారు. మండల స్థాయిలో విద్యార్థులు రూపొందించి గెలిచిన ప్రాజెక్ట్ వర్కను జిల్లా స్థాయి ప్రదర్శనలు ఉంచనున్నారు.వీటిలో కొన్ని వాటిని ఎంపిక చేసి బహుమతులు అందజేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థిని విద్యార్థుల మేదశక్తికి ఉపయోగపడతాయని అన్నారు. చదువుతోపాటు క్రీడలు పట్ల విద్యార్థులు శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు,పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## మహిళకు రూ.15 వేలు ఆర్థిక సాయం



**రామచంద్రపురం (కాజులూరు) డిసెంబర్22 (ప్రభాతవార్త):** కాజులూరు మండలం ఐతపూడి గ్రామానికి చెందిన మందపల్లి భవాని బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నారు.భర్త రోజువారి కూలీ,పేద కుటుంబానికి చెందినవారు.భవాని ఆరోగ్య,ఆర్థిక స్థితిని స్థానిక నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఆమె పరిస్థితిని చూసి స్పందించిన మంత్రి రూ.15వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందజేశారు.మెరుగైన వైద్య సహాయం పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.మహిళకు ఆర్థిక సహాయం చేయడం పట్ల పెనుమళ్ళ పిఎసిఎస్ అధ్యక్షులు కుళ్ళ వెంకటేశ్వరరావు,సర్పంచ్ పెద్దిరెడ్డి చంద్రరావు,టిడిపి గ్రామ అధ్యక్షులు చౌదర్ల వీరన్న, మాజీ ఎంపీటీసీలు పెద్దిరెడ్డి శ్రీనివాస్,రాయుడు సూర్యనారాయణ,పాలిక శ్రీనుబాబు,రాయుడు విజయ్ కుమార్,పలువురు కూటమి నాయకులు,స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు...

## విద్యా బాల మందిర్ లో శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు



**కొత్తపేట, డిసెంబర్ 22, (ప్రభాతవార్త)** కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో రామానుజన్ 138 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆమె మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో రామానుజన్ జన్మించారు చిన్న వయస్సులోనే గణితంలో అద్భుతమైన ప్రతిభ చూపారు త్రికోణమితి ఇతర గణిత శాస్త్ర అంశాలను స్వయంగా నేర్చు కున్నారు సొంతంగా సిద్ధాంతాలు రూపొందించారు సంఖ్యాశాస్త్రం విశ్లేషణ అనంత శ్రేణులు వంటి రంగాల్లో అపారమైన సేవలు అందించారు1729 సంఖ్య యొక్క ప్రాముఖ్యతను వివరించి అందరినీ ఆశ్చర్య పరిచారు ప్రపంచ గణిత మేధావి 32 సంవత్సరాల వయస్సు లో మరణించారు ఆయనకు ఎంతో ఇష్టమైన "1729 "ఆకారంలో మా విద్యార్థులు కూర్చోన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం గణిత ఉపాధ్యాయుడు కుసుమ సుధాకర్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు

## నియోజకవర్గంలో యూరియా కొరత లేదు..

**మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిది అసత్య ప్రచారం**



**రావులపాలెం, డిసెంబర్ 22, (ప్రభాతవార్త) :** కొత్తపేట నియోజకవర్గంలో ఆర్.ఎస్.కె సెంటర్లు, సొసైటీలు, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, అమ్మకాలు జరుగుతున్నాయని కొత్తపేట బ్లాక్ ఆత్మకమిటి ఛైర్మన్ జక్కంపూడి బాలాజీ తెలిపారు. అయితే యూరియా పంపిణీని రాజకీయం చేస్తూ యూరియాని బ్లాక్ మార్కెట్ అమ్ముతున్నారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేసారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలంలో 75.5, కొత్తపేట మండలంలో 92, ఆలమూరు మండలంలో 91.475, రావులపాలెం మండలంలో 211 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఆర్.ఎస్.కె సెంటర్లు, సొసైటీలు, వ్యవసాయ మార్కెట్ యార్డులతో పాటు, ప్రైవేటు డీలర్ల వద్ద మొత్తం 469.875 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఏ విధమైన కొరత లేకుండా రైతులు యూరియాని కొనుగోలు చేస్తున్నారని, యూరియా పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. అయితే మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పబ్లిసిటీ కోసం నాలుగైదు బస్తాలు తెచ్చి రైతులకు అందించి అవాస్తవ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అన్నారు. సోమవారం ఉదయం కూడా యూరియా పంపిణీ యధాతథంగా జరిగిందన్నారు.

## పేదలు, నిరాశ్రయులయులకు వేజ్ సంస్థ చేయూత



**రావులపాలెం, డిసెంబర్ 22, (ప్రభాతవార్త) :** వేజ్ స్వచ్ఛంధ సేవా సంస్థ ద్వారా గత 13 ఏళ్ళుగా పేదలు, నిరాశ్రయులయులకు చేయూత అందిస్తున్నామని సంస్థ డైరెక్టర్ పోతుమూడి శేషారత్నం తెలిపారు. ఆదివారం సాయంత్రం రావులపాలెంలోని సంస్థ కార్యాలయం వద్ద ఆమె ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 85 మంది బాల, బాలికలకు దుస్తులు పంపిణీ చేశారు. పారా సంస్థ డైరెక్టర్ ఫాదర్ థామస్, డాక్టర్ నోవా, అన్నా మినిస్ట్రీ డైరెక్టర్ జాషువా, డానియల్ సజీవరావు, వడ్లమూడి రాము, సంస్థ వైస్ ప్రెసిడెంట్ మంగతాయారు తదితరుల చేతుల మీదుగా వార్షికోత్సవ కేకు కట్ చేసి బాలలకు పంచారు. ఈ సందర్భంగా శేషారత్నం మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా సంస్థ ద్వారా చేసిన సామాజిక సేవలను వివరించారు. నిరాశ్రయులైన మానవాళికి సేవ చేయడం తన అదృష్టమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, సతీష్, రవితేజ, కుమారి, రాజేశ్వరి, దుర్గ, సంస్థ ద్వారా సహకారం పొందుతున్న బాలలు, కుట్టు మిషన్ శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.


## పేదవారికి ఆపన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్

**30మందికి రూ.37,73,948 విలువైన చెక్కుల పంపిణీ**



**రావులపాలెం, డిసెంబర్ 22, (ప్రభాతవార్త) :** అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా చేయూతనందిస్తుందని రాష్ట్ర బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, టీడీపీ యువనేత బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం వారు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి రూ.10,4,411, రావులపాలెం మండలానికి చెందిన ఆరుగురికి రూ.12,16,836, కొత్తపేట మండలానికి చెందిన 9 మందికి రూ.8,01,308, ఆలమూరు మండలానికి చెందిన 8 మందికి రూ.4,01,393, 4 ఎల్వోసీలకు రూ.12,50,000 మొత్తం రూ.37,73,948 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి కోసం ఎవరికి ఎటువంటి సహకారం కావల్సి ఉన్నా ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఆన్లైన్ సర్టిఫికేషన్ కోర్స్ ప్రారంభం



**గండేపల్లి డిసెంబర్ 22(ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం లోని ఆదిత్య యూనివర్సిటీ లెర్నింగ్ అకాడమీ ఈ సి ఇ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఫండమెంటల్స్ టూ ఫ్రంట్ ఇయర్స్ : మోడరన్ ఆంటిన్నా టెక్నాలజీ పరిశోధన పై శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. చాన్సలర్ డాక్టర్. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డా. ఏ తాత బాబు ,డా. సంజీవ్ కుమార్,డా. కోటేశ్వర రావు దీవెన ,డా. సి హెచ్ రవిశంకర్ డా. మనుముల శ్రీను బాబు ముఖ్యఅతిథిగా వ్యవహరించారు . అడ్వాన్స్ ఆంటెన్నాస్ ఫర్ మోడ్రన్ ఫైవ్ జి ,సిక్స్ జి , బ్రెస్ట్ క్యాన్సర్ డిటెక్షన్, ఏరోస్పేస్ అప్లికేషన్ లో ఆంటిన్నా డిజైన్ గురించి ప్రస్తుతమున్న శిక్షణ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ శిక్షణ తరగతుల లో ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపకల్పన జరిగింది.ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు పరిశోధన నిపుణులు ఆంటెన్నాస్ టెక్నాలజీ అడ్వాన్స్ లెవెల్ డిజైన్ గురించి ఈ కార్యక్రమం 5 రోజులు ఈ నెల 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు కొనసాగుతుందని డా. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సుభాష్



**కె.గంగవరం, రామచంద్రపురం, డిసెంబర్ 22, (ప్రభాతవార్త):** ప్రాథమిక వైద్య సేవలు ప్రజలందరికీ అందాలనే లక్ష్యంతో, నాణ్యమైన,ఉచిత పరీక్షలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల ద్వారా అందేలా కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ శంకుస్థాపన కార్యక్రమంలో పేర్కొన్నారు. గంగవరం మండలంలోని గంగవరం, ఎర్రపోతవరం, రామచంద్రపురం మండలంలో అన్నయపేట గ్రామంల లో మంత్రి సుభాష్ మూడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లకు భూమి పూజ చేశారు. నూతనంగా నిర్మించబోయే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కూళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవ కేంద్రాన్ని, సిసి రోడ్ ను మంత్రి సుభాష్ ప్రారంభించారు.ఈ ఒక్కరోజే సుమారు ఒక కోటి 54 లక్షల విలువైన పనులు ప్రారంభించినట్లు మంత్రి సుభాష్ తెలపగా, స్థానిక ప్రజలకు, కూటమి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్ ,ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయి, మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీరామ్, ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, వ్యవసాయ శాఖ అధికారులు మణిదీప్,సద్గురు మూర్తి ,కుందూరు పిహెచ్చి వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్, సొసైటీ అధ్యక్షులు నేమాని సత్యనారాయణ ,సొసైటీ అధ్యక్షులు సాపిరెడ్డి దొరబాబు, సొసైటీ అధ్యక్షులు చోడే గోవిందరాజు,సర్పంచ్ లు పెమ్మిరెడ్డి దొరబాబు, పిల్లి రాంబాబు, కోటి లక్ష్మీ నరసమ్మ వెంకట్రావు, వైస్ ఎంపీపీ శాక బాబి, సలాది శ్రీను,చిర్ర రాజకుమార్ , పేరాబత్తుల నాగేశ్వరరావు,నేమాని అబ్బు, రవ్వ భూషణం, బొండా వెంకన్న, శివ, దున్న అన్నవరం ఆయా గ్రామాల కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**సీతానగరం, డిసెంబరు 22, ప్రభాత వార్త :** మండలంలోని వెదుళ్ళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు '1729' ఆకృతిలో కూర్చుని చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు చేసిన గణిత ప్రాజెక్టులు, గణిత అవధానం విశేషంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్.వి.వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలి : తమ్మయ్య నాయుడు



**శంఖవరం ,డిసెంబర్ 22, (ప్రభాతవార్త):** విద్యార్థులు గణితం పై ఆసక్తిని పెంచుకోవడం ద్వారానే భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని మాదిరి విద్యాలయం చైర్మన్ కడారి తమ్మయ్య నాయుడు పేర్కొన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి లో గల మాధురి విద్యాలయంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని మేధస్సును అత్యున్నత స్థాయికి చేర్చే శాస్త్రం గణితం అని విద్యావంతుడైన నిరక్షరాసులైన గణితం ఉపయోగించకుండా జీవితంలో ముందుకు వెళ్లలేరని, గణితం పట్ల ఆసక్తి పెంచుకుంటే స్వచ్ఛత వేగం సృజనాత్మకత లక్షణాలు అలవాటు పడతాయి అన్నారు. గణితం ద్వారా శాస్త్రీయ ఆలోచన ధోరణి ఏర్పడి క్రమబద్ధమైన విధానం అలబడుతుందని తెలియజేశారు. శ్రీనివాస్ రామానుజన్ 125వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం గా గతంలో ప్రభుత్వం ప్రకటించారని తెలియజేశారు విద్యార్థులు రామానుజన్ నెంబర్ 1729 అంకె గా ఏర్పడ్డారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి , పోటీలను ఏర్పాటు చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు .ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సీతాదేవి ప్రిన్సిపాల్ అడపా ఆదినారాయణ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన కోరమండల్ ఎరువుల కర్మాగారం



**కాకినాడ రూరల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** పర్యావరణ పరిరక్షణ కోసం హరితమార్గాభివృద్ధి లో భాగంగా స్థానిక వలసపాకల గ్రామ పంచాయతీ, కోరమాండల్ ఇంటర్నేషనల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగామండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పసుపులేటి పి.సతీష్,డిప్యూటీ ఎమ్.డి.వొ. ఎమ్.రామాంజనేయులు,సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఫెర్టిలైజర్స్ మ్యానుఫ్యాక్చరింగ్,కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎమ్.జ్ఞాన సుందరం, జిఎమ్ హెచ్ ఆర్ పి.పద్మనాభం పాల్గొన్నారు. సోమవారం కోరమాండల్ హరితమార్గం ముఖద్వారం వద్ద మొక్కలునాటే కార్యక్రమం లో కోరమాండల్ ప్రతినిధి జ్ఞాన సుందరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, కోరమాండల్ ఆసుపత్రి విస్తరణను దృష్టిలో ఉంచుకుని పూర్వం డంపింగ్ యార్డ్ గా ఉన్న ప్రదేశాన్ని హరితవనంలా మార్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి తమకు అన్ని విధాలా సహాయసహకారాలందించిన అధికారులకు పంచాయతీల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు. త్వరలోనే ఈ మార్గాన్ని మరింత సుందరీకరించనున్నారని తెలిపారు. కోరమాండల్ యాజమాన్యానికి ఎంపీడీవో సతీష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా తాము చేపట్టబోయే పలు కార్యక్రమాలను ప్రస్తావిస్తూ కోరమాండల్ యాజమాన్యం తమ సి.ఎస్.ఆర్.నిధులనుండి సహకారం అందించాలని కోరారు. వాకలపూడి పంచాయతీ కార్యదర్శి పిడుగు పాండురంగారావు మాట్లాడుతూ కోరమాండల్ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ప్రస్తుతం నిధులకొరతతో అసంపూర్తిగా ఉన్న కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కోరమాండల్ నిధులు కేటాయించి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం తరహాలో ప్రాంత అభివృద్ధి కి తోడ్పడాలని యాజమాన్యం కోరారు. అనంతరం వలస పాకల, వాకలపూడి గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులకు చేతికి గ్లోజులు, షఉలు, రెయిన్ కోట్లు అందజేశారు. కార్యక్రమంలో వలసపాకల పంచాయతీ కార్యదర్శి టీవీవీ సత్యనారాయణ, కోరమండల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్రాక్షారామంలో ఘనంగా ఘంటసాల జయంతి



**రామచంద్రపురం,డిసెంబర్22(ప్రభాతవార్త):** శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘంటసాల ఆరాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకు మాధవరావు ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ,సాంబశివరావు దంపతులు,వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి,రాధాకృష్ణ దంపతులు,భజన గురువు కటారి సత్యనారాయణ, ద్రాక్షారామ నాటక పరిషత్ అధ్యక్షుడు,హసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు.జయంతి సరోజ త్యాగరాజ కీర్తనలు,పురందరదాసు కీర్తనలు,అన్నమయ్య కీర్తనలు,భక్త రామదాసు కీర్తనలు ఆలపించి అలరించారు.చెరుకు మాధవరావు, విశాఖపట్నం కు చెందిన ఫణిభూషణ్,యమునా విహారి,మధురమైన ఘంటసాల గీతాలతో అలరించిన గిరిజా శివరంజని.కార్యక్రమంలో ద్రాక్షారామ భజన బృందం,ఘంటసాల సంగీత అభిమానులు పాల్గొన్నారు...

## ముకర్రం హుస్సేన్ ను పరామర్శించిన నామన



**మామిడికుదురు.డిసెంబర్ 22(ప్రభాతవార్త)** మాతృ వియోగంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ హాజీ ముఖరం హుస్సేన్, వారి కుటుంబ సభ్యులను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ పి.గన్నవరం నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు సోమవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నామన తోపాటు కుంపట్ల బాబ్జి, నామన శ్రీనివాస్,పలువురు పార్టీ నేతలు ముక్రం ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు



**కొత్తపేట, డిసెంబర్ 22, (ప్రభాతవార్త)** కొత్తపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు అయ్యాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు కొత్తపేట మండలం కొత్తపేట బ్రిడ్జి నుంచి వానపల్లి వరకు రహదారి మరమ్మత్తులకు రూ40లక్షలు అలాగే కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి వరకూ ప్రధాన రహదారి మరమ్మతులకు రూ37 లక్షలు ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ23లక్షలు ఆర్ అండ్ బి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామని ఆయన తెలియజేశారు

## నరజడ గ్రామంలో చోరీ : క్లూస్ టీం పరిశీలన



**కె.గంగవరం,డిసెంబర్ 22, (ప్రభాతవార్త):** గంగవరం మండలం నరజాడ గ్రామంలో కోడే హరి రామకృష్ణ ప్రముఖ బ్యాంక్ యొక్క బీసీ పాయింట్ నిర్వహిస్తూన్నారు. తల్లి అనారోగ్య కారణాలవల్ల కాకినాడ ఆసుపత్రి లో నాలుగు రోజులు ఉండటంతో సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో చోరీ జరిగిందని గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ వెంకటరమణ సంఘటన స్థలానికి రాగా ,ఆయన సూచనల మేరకు క్లూస్ టీం పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి సోమేంద్ర తెలిపారు.

## జగ్గంపేట మండలం బావ వరం గ్రామంలో హిందూ సమ్మేళనం:



**జగ్గంపేట డిసెంబర్ 22 (ప్రభాతవార్త)** జగ్గంపేట మండలం భావవరం గ్రామంలో దుర్గమ్మ వారి గుడి వద్ద నరేంద్ర పట్నం ఉపమండలం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి సిద్ధరామయ్య, విశిష్ట అతిథిగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముఖ్య వర్తగా డాక్టర్ తిరుపతిరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా గడప లోపల కులం, గడప దాటితే హిందువులం అనే నినాదంతో ఈ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సనాతన ధర్మం, గోసంరక్షణ, హిందూ సంస్కృతి సంప్రదాయం కాపాడటమే లక్ష్యంగా హిందువులందరూ పనిచేయాలని ప్రతి ఒక్కరూ భగవద్గీత, ఇతిహాసాలను చదవాలని పాలచర్ల నాగేంద్ర చౌదరి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందువులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రజ్ఞ ట్రై ఇట్ పరీక్షలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జ్యోతుల నవీన్, జీను మణిబాబు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం :



**జగ్గంపేట డిసెంబర్ 22 (ప్రభాతవార్త)** జగ్గంపేట గ్రామంలో శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ ఈనెల14వ తేదీ ఆదివారం నిర్వహించిన ట్రై ఇట్ పరీక్షలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు క్యాష్ ప్రైస్, సర్టిఫికెట్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జగ్గంపేట టిడిపి మండల అధ్యక్షులు జీను మణిబాబు సమక్షంలో వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందని. ఈ పరీక్ష బహుమతులు మూడు క్యాటగిరీలగా ఇవ్వడం జరిగిందని మొదటిగా కాండ్రేగుల ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థి ద్వారపూడి సన్యాసిరావు అనే విద్యార్థికి పదివేల రూపాయలు బహుమతి, రెండో బహుమతి రామశెట్టి జాహ్నవి అనే విద్యార్థినికి 5000 రూపాయలు మరియు ఇలా ఆరుగురు విద్యార్థినీ విద్యార్థులకు ప్రైజ్ మనీ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ ఈ గెలుపుకు సంబంధించి కృషి చేసిన ఉపాధ్యాయులకు నాయకులకు మిత్రులకు మీడియా మిత్రులకు సాయపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా రామానుజన్ జయంతి



**దేవరపల్లి, డిసెంబర్ 22 ( ప్రభాతవార్త ):** దేవరపల్లి మండలలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్రంపై తమకున్న ఆసక్తిని ప్రదర్శనల రూపంలో చాటిచెప్పారు.మండలంలోని ఆయా పాఠశాలల్లో గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన మరియు ప్రదర్శనల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించారు. దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్లో విద్యార్థుల దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన గణిత అవగాహన చిత్రాలు ఆకట్టుకున్నాయి.

## తునిలో అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర టూరిస్ట్ ఎగ్జిబిషన్



**తుని, డిసెంబర్ 22, ప్రభాతవార్త** తుని పట్టణంలో డీమార్ట్ పక్కన గల ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వర టూరిస్ట్ ఎగ్జిబిషన్ సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. తుని నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత యనమల రాజేష్ ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు. స్టాల్స్ ను, చిన్నపిల్లల ఆటల పరికరాలను పరిశీలించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు రానున్న నేపథ్యంలో ఇలాంటి ఎగ్జిబిషన్లు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతాయని ఈ సందర్భంగా రాజేష్ అన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులకు కాలిన రాంబాబు , అల్లి మల్లి చిన్న, పెన్నమరెడ్డి బుజ్జి ల కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోతుకూరి వెంకటేష్,కుసుమంచి సత్యనారాయణ,పరవాడ తాతబాబు,మల్ల గణేష్,రాంబాబు రాజు,కుక్కడపు బాలాజీ,చిరంజీవి రాజు,అప్పన రమేష్,దూలం మురళి,కుచ్చర్లపాటి అరవింద్,యలమల లక్ష్మణరావు,పాలచర్ల గోపాలకృష్ణ,నాగం నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయి




**కొత్తపేట, డిసెంబర్ 22,(ప్రభాతవార్త)** వత్తిడిని అధిగమించేందుకు ఆటలు దోహదపడతాయని ఎ పి బీ సీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ రెడ్డి అనంత కుమారి అన్నారు జిల్లా స్థాయి టీచర్స్ గేమ్స్ ను అనంత కుమారి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు కొత్తపేట మండల ప్రజా పరిషత్ అధ్యకులు మార్గాన గంగాధర్ స్పోర్ట్స్ జెండా ను అవిస్కరించారు ఈ కార్యక్రమానికి కొత్తపేట మండల విద్యాశాఖాధికారి ఎమ్ హరి ప్రసాద్ అధ్యక్షత వహించారు డివిజన్ లెవెల్ లో గెలుపొందిన టీమ్స్ జిల్లా స్థాయికి చేరుకొని గేమ్స్ లో పాల్గొన్నారు సోమవారం మొదటి మ్యాచ్ లో కొత్తపేట డివిజన్ నుండి కొత్తపేట టీమ్ రామచంద్రాపురం డివిజన్ నుండి కపిలేశ్వరపురం టీమ్ ల మధ్య జరిగిన మ్యాచ్ లో కపిలేశ్వరపురం టీమ్ గెలుపొందినది తరువాత మ్యాచ్ లో ఉప్పలగుప్తం కొత్తపేట టీమ్ అడగా ఉప్పలగుప్తం టీమ్ గెలుపొందింది మంగళవారం కపిలేశ్వరపురం టీమ్ ఉప్పలగుప్తం టీం ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగనున్నదనీ మహిళ ల త్రో బాల్ గేమ్స్ మంగళవారం ఉదయం బాలికొన్నత పాఠశాలలో జరుగుతుందనీ ఎంఈఓ హరిప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కర రావు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ వీరవల్లి శ్రీనివాస్ మండల విద్యాశాఖాధికారిని కె.లీలావతి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేట ప్రధానోపాధ్యాయురాలు ఏ ఉషారాణి జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తపేట ప్రధానోపాధ్యాయులు ఎన్ సత్యనారాయణ ఎస్ జి ఫ్ సెక్రటరీలు ఈశ్వరరావు ఎ ఎస్ ఎస్ రమాదేవి ఆయా మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు ఇతర మండలాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కడియం లో జగన్ ఫ్లెక్సీ ధ్వంసం పోలీసులకు ఫిర్యాదు :గిరిజాల బాబు.



**కడియం, డిసెంబర్ 22 (ప్రభాత వార్త)** కడియం లో వైసిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం రాత్రి వైయస్ జగన్ ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు సోమవారం ఆ ప్రదేశాన్ని పరిశీలించి ,పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు గిరిజాల బాబు వెంట ఉన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా చిలుకూరి మాస్టారు.



**కడియం, డిసెంబర్ 22 ( ప్రభాతవార్త):** మండలంలోని కడియం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ,సీనియర్ యూనియన్ నాయకులు చిలుకూరి శ్రీనివాసరావు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎంపికయ్యారు. యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా నూతన కౌన్సిల్ ఎంపిక ఆదివారం రాత్రి తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో జరిగింది. జిల్లా నూతన కార్యవర్గంలో భాగంగా శ్రీనివాసరావును మరోసారి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శ్రీనివాసరావు ఐక్య ఉపాధ్యాయ మాసపత్రిక ఉపసంపాదకులుగా కూడా వ్యవహరిస్తున్నారు. శ్రీనివాస్ ఎంపిక పట్ల యుటిఎఫ్ నేతలు సతీష్ రెడ్డి, పితాని సత్యనారాయణ ,గండి స్వామి ప్రసాద్ ,ఆకుల వీర్రాజు అభినందనలు తెలిపారు.


## శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలు



**గోపాలపురం, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** గణితం విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు జీవితంలో ఎదురయ్యే సమస్యలు, చిక్కుముడులను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతుందని గోపాలపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి వెంకట కనక పద్మ అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నిజజీవితంలోని ప్రతి అంశం లెక్కలతో ముడిపడి ఉందని, విద్యార్థులు గణితంపై ప్రత్యేక ఆసక్తి చూపాలని సూచించారు. నేటి విద్యార్థులు గణిత మహానుభావుడు శ్రీనివాస రామానుజాన్ని ఆదర్శంగా తీసుకుని గణిత శాస్త్రం పట్ల మరింత ఆసక్తిని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల గణిత పోటీలు నిర్వహించగా, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు చాపల రామారావు, భరణి, దాసరి రాజు, అబ్దుల్ ఖాదర్, ఇతర ఉపాధ్యాయులు, సీఆర్పీ కొయ్య నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో కృతజ్ఞతా పర్యటన నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్:





**జగ్గంపేట డిసెంబర్ 22 (ప్రభాతవార్త )** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ కాకినాడ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలను కలిసి కృతజ్ఞతలు తెలియజేసేందుకు సోమవారం 80 కార్లతో ర్యాలీగా కృతజ్ఞతా పర్యటన నిర్వహించారు. ముందుగా ఇర్రిపాకలో తన తండ్రి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరంఅన్నవరం వెళ్లి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తేటగుంట క్యాంప్ ఆఫీస్ లో కలిసి ఘనంగా సత్కరించి ఫోటో ఫ్రేమ్ అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబును, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఫోటో ఫ్రేమ్స్ జ్ఞాపికగా అందించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ నేను రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి సహకరించిన కాకినాడ జిల్లా టిడిపి నేతలు అందరిని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఈరోజు కృతజ్ఞతా పర్యటన నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల టిడిపి నాయకులు, జగ్గంపేట నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఈ 28న.హిందూ సమ్మేళనం



**మామిడికుదురు.డిసెంబర్ 22(ప్రభాతవార్త)** ఈ నెల 28వ తేదీ ఆదివారం మామిడికుదురులో హిందూ సమ్మేళనం సభ జరుగుతుందని నిర్వహణ కమిటీ ఉపాధ్యక్షులు కారుపర్తి కోటేశ్వరరావు పేర్కొన్నారు.మామిడికుదురు శివాలయం ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటలకు సభ జరుగుతుందన్నారు.ఈ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం శివాలయం వద్ద ఆవిష్కరించారు. హిందూ ధర్మ పరిరక్షణ, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసే చర్యల్లో భాగంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు.వాసవి మహాపీఠాధీశ్వరులు శ్రీధర్ స్వామీజీ తోపాటు పలువురు ప్రముఖులు సమ్మేళనానికి హాజరు అవుతారన్నారు.ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ హిందువు సభకు హాజరై హిందూ శక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps